
మరవరాని మన చరిత్ర
రూ॥40/-
పేజీలు:40
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

సంపుటి 27, సంచిక: 169 | గురువారం | 05-12-2024 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar పేజీలు: 12 | వెల రూ. 5.00


## నరేందర్‌రెడ్డి బెయిల్ పిటిషన్ డిస్మిస్

లగచర్లలో అధికారులపై రైతుల దాడి సంఘటనకు సంబంధించి బిఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి వేసిన బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. కింది కోర్టు ఇచ్చిన రిమాండ్ ఉత్తర్వులను సవాలు చేసిన పిటిషన్‌ను బుధవారం కొట్టివేసింది. లగచర్లలో అధికారులపై రైతుల దాడి సంఘటనలో పోలీసులు అరెస్ట్ చేయగా రిమాండ్‌కు పంపుతూ కింది కోర్టు జారీ చేసిన డాకెట్ ఆర్డర్ ఇచ్చింది. దీనిని కొట్టేవేయాలని, బెయిల్‌ఇవ్వాలని పట్నం వేసిన వ్యాజ్యాన్ని జస్టిస్ కె.లక్ష్మ ణ్ విచారణ అనంతరం డిస్మిస్ చేస్తూ తీర్పు చెప్పారు.

## తెలుగు రాష్ట్రాలను భయపెట్టిన భూకంపం



మేడారంలో భూకంప కేంద్రం
ఇళ్ళల్లోంచి బయటకు పరుగులు తీసిన జనం
మళ్ళీ వచ్చే అవకాశం : ఎన్‌జిఆర్‌ఐ హెచ్చరిక

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలుగు రాష్ట్రాలను భూకంపం ఆకస్మికంగా కొద్ది క్షణాలు భయపెట్టింది. ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం వాటిల్లనప్పటికీ బుధవారం ఉదయం 7.27 గంటలకు అనేకప్రాంతాలలో ప్రజలు భూ ప్రకంపనలతో ఉలిక్కిపడ్డారు. ఉభయతెలుగు రాష్ట్రాలను కొన్ని క్షణాలు భూకంపం భయపెట్టింది. గోదావరి పరీవాహక ప్రాంతాల్లో ప్రధానంగా ప్రకంపనలు వచ్చాయి. సీలింగ్ ఫ్యానులు ఊగిపోయాయి. అల్మరలలో ఉన్న గ్లాసులు వంటి తేలికపాటి సామానులు కిందపడిపోయాయి. ఏటూరునాగారం మండలం శంకరాజుపల్లెలో ఓ ఇంటి గోడ కూలింది. కొన్నిచోట్ల పాత గోడలు నెర్రెలుబారాయి. ఎన్నడూలేనివిధంగా అసాధారణమైన కుదుపులు తమను భయపెట్టాయని పలుచోట్ల నివాసితులు చెప్పారు. సోషల్ మీడియాలో భూకంపానికి సంబంధించిన పోస్టింగులు హోరెత్తాయి. పలుచోట్ల ఈ దృశ్యాలు సిసి కెమెరాల్లో నమోదయ్యాయి. దాదాపు రెండు దశాబ్దాలతర్వాత మళ్ళీ తెలంగాణ ప్రజలు భూకంపం అనుభవాన్ని చవిచూశారు. తెలంగాణలో హైదరాబాద్‌సహా ఉమ్మడి ఖమ్మం, రంగారెడ్డి, వరంగల్ , కరీంనగర్,జగిత్యాల,పెద్దపల్లి, జనగామ జిల్లాల పరిధిలో ప్రకంపనలు వచ్చాయి. పొరుగురాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, విశాఖపట్నం, జగ్గయ్యపేట, నందిగామ, ఏలూరు సహా పలు ప్రాంతాల్లో భూమి తరువాయి 2లో

## గుజరాత్‌లో ఏ సంవత్సరమైనా 50 వేల ఉద్యోగాలిచ్చారా?



### కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి చర్చకు సిద్ధమా?

- రూ. లక్షకోట్లు పెట్టి కాళేశ్వరం కడితే బీటలు వారింది
- ప్రాజెక్టు నుంచి చుక్కనీరు పారనప్పటికీ చరిత్రలో ఎప్పుడూ లేనంతగా ధాన్యం ఉత్పత్తి
- ఎకరాకు కోటి రూపాయలు సంపాదించే రహస్యాన్ని కెసిఆర్ బయటపెట్టాలి
- అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25.35 లక్షల కుటుంబాలకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం
- రానున్న పదేళ్ళలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- యువవికాసం విజయోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి

రాష్ట్రంలోనే యువ వికాసానికి ఇందిరమ్మ రాజ్యంలో బాటలు వేశామని, ప్రభుత్వ రంగంలోని ఖాళీలు భర్తీ చేయడంతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా మన యువతకు ఉపాధి లభించేలా నైపుణ్య శిక్షణ పై దృష్టి సారించామని, నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా తొలగించే దిశగా కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలలో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా పెద్ద కాల్వలలో నిర్వహించిన యువ వికాసం విజయోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం ప్రజలు ఇచ్చిన విలక్షణమైన తీర్పు కారణంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. కరీంనగర్ గడ్డ నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని ఆనాడు సోనియా గాంధీ ఇచ్చిన మాట మేరకు 2014 లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేశామని తెలిపారు. గతంలో 2 పర్యాయాలు పాలించిన కెసిఆర్ హయాంలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కెసిఆర్ తన పొలంలో ఎకరానికి కోటి రూపాయల ఆదాయం ఎలా పొందారనే రహస్యం మాత్రం రైతులకు చెప్పలేదని, రైతాంగానికి ఎస్సారెస్పీ నీళ్లు ఇవ్వకపోతే పోరాటం చేసిన ప్రస్తుత ఎమ్మెల్యేను గత పాలకులు కరీంనగర్ జైల్లో బంధించారని సిఎం రేవంత్ గుర్తు చేశారు. 10 సంవత్సరాల పాలన, 10 నెలల పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలని ముఖ్యమంత్రి ప్రజలను కోరారు. గత ప్రభుత్వాలు ధాన్యానికి బోనస్ ఎందుకు ఇవ్వలేక పోయాయో ప్రజలు ఆలోచించాలని, అత్యధికంగా 2 లక్షల ఎకరాలలో సన్న రకం వడ్లు పండించిన రైతులు పెద్దపెల్లి జిల్లాలో ఉన్నారన్నారు. 95 శాతం రైతుల ఖాతాలలో డబ్బులు పడ్డాయని అన్నారు. నిరుద్యోగ యువతకు ప్రజా ప్రభుత్వం సంవత్సర పాలనలో 55,143 ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్య మంత్రిగా 14 సంవత్సరాలు, దేశ ప్రధానమంత్రిగా 11 సంవత్సరాలు పని చేశారని, ఏ సంవత్సరమైనా గుజరాత్ లో 50 వేల ఉద్యోగాలు ఇచ్చారా? చర్చకు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సిద్ధమా అని సిఎం ప్రశ్నించారు. గత ప్రభుత్వం తరువాయి 2లో



జడ్జీలలో అణగారిన వర్గాలకు

## సరైన ప్రాతినిధ్యం ఎందుకు లేదు?

ప్రైవేటు రంగంలో రిజర్వేషన్‌ల కోసం పోరాడాలి : డి.రాజా

**న్యూఢిల్లీ:** ప్రైవేటురంగంలో రిజర్వేషన్ కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా పిలుపునిచ్చారు. జడ్జిలలో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి, మహిళలకు సరైన భాగస్వామ్యం ఎందుకు లేదో సుప్రీం కోర్టును ప్రశ్నించాలని అన్నారు. అలాగే రిజర్వేషన్‌లకు 50 శాతం పరిమితి తరువాయి 2లో

## 9న శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం

ప్రజాపక్షం/హైదరాబాద్

శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఈ నెల 9వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. సోమవారం ఉదయం 10:30 గంటలకు ఉభయ సభలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నోటిఫికేషన్ జారీ చేసినట్టు శాసన వ్యవహారాల కార్యదర్శి డాక్టర్ వి. నర్సింహాచార్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.



## ఇందిరమ్మ ఇళ్లకు రేపటి నుంచి లబ్ధిదారుల ఎంపిక

ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌ను ప్రారంభించనున్న సిఎం :
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నిరుపేదల సొంతింటి కల త్వరలోనే సాకారం కానుంది. రాష్ట్రంలో నీడలేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకు సంబంధించి లబ్ధిదారుల ఎంపికకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఈమేరకు బుధవారం ఓ ప్రకటనలో విడుదల చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు గాను ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ప్రారంభించనుండగా, 6వ తేదీ నుంచి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు మంత్రి వెల్లడించారు.

**పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక :**
కొత్తగా రూపొందించిన యాప్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఈ యాప్‌లో లబ్ధిదారుల ఆర్థిక, తరువాయి 2లో

## అంతరిక్షనౌకలో తేడాలతో ప్రోబా– 3 ప్రయోగం నేటికి వాయిదా



**శ్రీహరికోట :** ఇస్రో (భారత అంతరిక్ష పరిశోధనాసంస్థ) తలపెట్టిన ప్రోబా–3 (ప్రాజెక్ట్ ఫర్ ఆన్‌బోర్డ్ అనాటమీ) ప్రయోగం గురువారంనాటికి వాయిదాపడింది. సూర్యగోళం అంచు (రిమ్)ను సన్నిహితంగా అధ్యయనం చేసేందుకు ఈ ప్రయోగాన్ని చేపట్టారు. 'ప్రోబా' అనేది లాటిన్ పదం. 'ప్రోబా' అంటే '' లాటిన్‌భాషలో ''ప్రయత్నిద్దాం'' అని అర్థం. అంతరిక్ష వాహకనౌక బయలుదేరిన తర్వాత 18 నిమిషాలు ప్రయాణించి ప్రోబా–3 ను నిర్దేశిత కక్ష్యలో వదిలిపెడుతుంది. నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశించిన తర్వాత ప్రోబా–3లో ఉన్న రెండు ఉపగ్రహాలు 150 మీటర్లు దూరంగా జరిగి సూర్యగ్రహాన్ని అధ్యయనం చేయడానికి అనుకూలంగా ఉండేస్థానంలో ఒక అత్యంత విస్తారమైన శాటిలైట్ నిర్మాణ ఏరియాగా ఏర్పడి తన స్థిరమైన ప్రాంతాన్ని రూపొందించుకుంటుంది. బెంగళూరులోని ఇస్రో కేంద్ర కార్యాలయం ప్రకటించిన ప్రకారం ప్రోబా–3 అంతరిక్ష నౌక బుధవారం సాయంత్రం 4.08 గంటలకు శ్రీహరికోట నుండి నింగిలోకి దూసుకుపోవాల్సి ఉంది. ప్రోబా–3 లోకి కొన్ని తేడాలను చివరినిమిషంలో గుర్తించారు. అందువల్ల 24 గంటలు ఆలస్యంగా ప్రయోగం జరుగుతుంది. తిరిగి పిఎస్ఎల్‌వి–సి 59 వాహకనౌక ప్రయోగానికి ముహూర్తాన్ని గురువారం సాయంత్రం 4.12 గంటలుగా నిర్దేశించారు. ఇప్పుడు తరువాయి 12లో

## రాహుల్, ప్రియాంకకు నో ఎంట్రీ!

సంభల్ వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు
ఈ చర్య ప్రజాస్వామ్య విరుద్ధమని రాహుల్ మండిపాటు



**ఘజియాబాద్ :** ఉత్తరప్రదేశ్‌లోని సంభల్‌లో ఇటీవల హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనల్లో మృతి చెందిన కుటుంబాలు, గాయపడిన బాధితులను పరామర్శించేందుకు ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ నాయకుల ప్రతినిధి బృందం బుధవారం సంభల్ వెళ్తుండగా ఘజియాబాద్ సరిహద్దులో ఉత్తరప్రదేశ్ పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ప్రస్తుతం అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. దాదాపు రెండు గంటల పాటు సరిహద్దుల్లో వేచి ఉన్న ప్రియాకాంధీ వాద్రా సహ ప్రతిపక్ష పార్టీ నాయకులు తిరిగి ఢిల్లీ వెళ్లిపోయారు. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను సైతం లెక్కచేయకుండా ఉదయం నుంచే కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకోవడంతో ఘజియాపూర్ సరిహద్దులోని ఢిల్లీ–మీరట్ ఎక్స్‌ప్రెస్ వేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఢిల్లీ నుంచి ఉత్తరప్రదేశ్ వెళ్లే క్యారేజ్‌వేపై కూడా రద్దీ ఏర్పడింది. దీంతో వాహనదారులు తాము వెళ్లే చోటుకు చేరుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాగా, ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో కాంగ్రెస్ శాసనభాపక్ష నేత ఆరాధన మిశ్రా మోనా లక్నోలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రతినిధులు బృందంతో తాను కూడా ఒక భాగమైన ఉన్నప్పటికీ తనను హౌస్ అరెస్టు చేశారని వాపోయారు. ఇది ప్రభుత్వ పోకిరితనానికి, అరాచకానికి నిదర్శనమని మండిపడ్డారు. అయినా తాను సంభల్‌లో పర్యటిస్తానన్నారు. సంభల్‌లోని మసీదులో సర్వే చేయాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన తరువాత నవంబరు 24వ తేదీన హింసాత్మక ఘటనలు జరిగాయి. నలుగురు ప్రాణాలు కోల్పోయారు. అనేకమంది గాయపడ్డారు. దీంతో అక్కడ నిషేధాజ్ఞలు విధించారు. ఇదిలా ఉండగా, గజియాపూర్ సరిహద్దు వద్ద కాంగ్రెస్ ప్రతినిధుల బృందాన్ని పోలీసులు అడ్డుకోవడంతో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ పోలీసుల సహాయంతో తాను తరువాయి 2లో

## వైభవంగా ప్రజాపాలన విజయోత్సవాలు

7, 8, 9 తేదీలలో ఘనంగా నిర్వహణ
9న సిఎం చేతుల మీదగా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ : సిఎస్ శాంతికుమారి



ప్రజాపక్షం/హైదరాబాద్

ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాల భాగంగా ఈ నెల 7,8,9 తేదీలలో నిర్వహించనున్నముగింపు వేడుకల ఏర్పాట్లుకు సంబంధించి బుధవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, జిఎడి ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా శాంతి కుమారి మాట్లాడుతూ, ఉత్సవాల చివరి మూడు రోజులో అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా 7 వ తేదీన వందేమాతరం శ్రీనివాస్ బృందం, తరువాయి 2లో



కార్మిక వర్గం తిరగబడితే పాలకులు

## తల వంచక తప్పదు

పని భద్రత, కనీస వేతనాల అమలు ప్రభుత్వాల బాధ్యత : కూనంనేని

**ప్రజాపక్షం/పాల్వంచ టౌన్ :** కార్మిక వర్గం తిరగబడితే పాలకులు తలవంచక తప్పదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచలో రెండు రోజులపాటు జరిగే రాష్ట్ర స్థాయి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, రాజకీయ సైద్ధాంతిక శిక్షణ తరగతులలో భాగంగా బుధవారం ప్రారంభ సభకు కూనంనేని ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పని భద్రత, కనీస వేతనాలు అమలు చేయడం పాలకులు, యాజమాన్యాల బాధ్యత తరువాయి 12లో

## మహా సిఎంగా ఫడ్నవీస్



నేడు ప్రమాణ స్వీకారం
డిప్యూటీ సిఎంలుగా ఏక్‌నాథ్, అజిత్ పవార్

**ముంబాయి :** సుదీర్ఘ ప్రతిష్టంభన తరువాత మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రులుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌లు గురువారం నాడు ప్రమాణ స్వీకారం చేయనన్నారు. ఆజాద్ మైదాన్‌లో సాయంత్రం ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, 19 రాష్ట్రాల ఎన్‌డిఎ ముఖ్యమంత్రులు హాజరుకానున్నట్లు బిజెపి వర్గాలు వెల్లడించాయి. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి 40 వేల మంది మహాయుతి కార్యకర్తలు, 2వేల మంది విఐపిలు పాల్గొనేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ముంబాయిలోని విధాన్ భవన్‌లో బుధవారం జరిగిన బిజెపి శాసనసభా పక్ష సమావేశంలో ఫడ్నవీస్‌ను బిజెఎల్‌పి నేతగా బిజెపి ఎంఎల్‌ఏలు ఎన్నుకున్నారు. దీంతో ముఖ్యమంత్రిగా ఆయన పేరు ప్రకటన లాంఛనప్రాయమైంది. అనంతరం మహాయుతి కూటమి తరువాయి 12లో



పోరాటాలవైపు యువత రాకుండా

## పాలకవర్గాలు యత్నం

కార్మిక ఉద్యమాలు అణచివేసేందుకు కుట్రలు
వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు జార్జియోస్ మావ్రికోస్

ప్రజాపక్షం/హైదరాబాద్

పెట్టుబడిదారీ వ్యవస్థలో పెరుగుతున్న సంక్షోభం కార్మికులపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోందని వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రెడ్ యూనియన్ (డబ్ల్యూఎఫ్‌టియు) గౌరవ అధ్యక్షులు జార్జియోస్ మావ్రికోస్ అన్నారు. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో కార్మికుల సమస్యలపై తరువాయి 12లో

# పాలస్తీనా ఆక్రమణలనుండి ఇజ్రాయెల్ వైదొలగాలి

## ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానం

### భారత్ సహా 157 దేశాలు అనుకూల ఓటు





**న్యూయార్క్ :** పాలస్తీనాలో ఇజ్రాయెల్ ఆక్రమణకు అంతం పలకాలని, పాలస్తీనా నుండి ఇజ్రాయెల్ వైదొలగాలని, యుద్ధాన్ని విరమించాలని కోరుతూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ బుధవారంనాడు ఒక తీర్మానం చేసింది. ఇజ్రాయెల్–పాలస్తీనా అనే రెండు దేశాలుగా ఈ భూభాగంలో ప్రజలు సహజీవనం చేయాలని తీర్మానం చేసింది. రెండు దేశాల విధానానికి గుర్తింపు ఇచ్చింది. భారత్ ఈ తీర్మానానికి అనుకూలంగా ఓటు వేసింది. 1967 నుండీ పాలస్తీనాలోని ప్రాంతాలు ఇజ్రాయెల్ ఆక్రమణలో ఉన్నాయి. ఈ ఆక్రమణలను ఖాళీ చేయించి తమ దేశాన్ని తమకు తిరిగి ఇవ్వాలని పాలస్తీనా ప్రజలు కోరుతున్నారు. ఈ తీర్మానాన్ని అమెరికా తీవ్రంగా వ్యతిరేకించింది. భారత్ మద్దకతు ఇస్తూ, అనుకూలంబగా ఓటు వేసింది. అమెరికాతోపాటు అర్జెంటైనా, హంగేరీ, ఇజ్రాయెల్, మైక్రోనేసియా, నౌరూ, పాలౌ, పపువా న్యూ గినియా దేశాలు వ్యతిరేకిస్తూ ఓటు వేశాయి. కాగా కామెరూన్, క్రొయేషియా, ఈక్వెడార్, జార్జియా, పరాగ్వే, ఉక్రేన్, ఉరుగ్వే దేశాలు ఓటింగ్‌లో పాల్గొనకుండా దూరంగా ఉండిపోయాయి. హింసాత్మక యుద్ధానికి దూరంగా శాంతియుత పద్ధతులలో పాలస్తీనా సమస్యను పరిష్కరించాలని కోరుతూ సెనెగల్ దేశం ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించింది. సమితిలో మొత్తం 193 సభ్యదేశాలు ఉన్నాయి. ఎలాంటి జాప్యం లేకుండా ఈ తీర్మానాన్ని అమలు చేయాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ కోరింది. తూర్పు జరూసలెంసహా 1967 నుండీ ఇజ్రాయెల్ ఆక్రమణలు అదేపనిగా కొనసాగుతున్నాయి. పాలస్తీనా ప్రజల స్వయంనిర్ణయాధికారం, స్వతంత్ర రాజ్య హక్కులకు ప్రాధాన్యం ఉందని తీర్మానం పేర్కొంది. గాజా భౌగోళిక ప్రాంతాన్ని కుదించేందుకు తీసుకునే ఎలాంటి చర్యలనైనా, దాని భౌగోళిక స్వరూపంలో మార్పులు చేసే ప్రయత్నాలను తిరస్కరించింది. ఈ తీర్మానానికి భారతదేశం అనుకూలంగా ఓటు వేసింది. ఆక్రమిత సిరియా గోలాన్‌లో ఇజ్రాయెల్ 1981లో తన చట్టాలను అమలులోకి తెచ్చింది. వీటిని ఇప్పుడు రద్దుచేస్తూ తీర్మానం చేశారు. ఈ చట్టాలకు విలువ లేదని పేర్కొంది. బ్రిటన్ పాలనలో ఉన్న పాలస్తీనాను రెండుగా విడదీసి బ్రిటన్ పాలకులు పాలస్తీనాను వదలివెళ్లిపోయారు.ఆ తర్వాత యూదు పాలకులు క్రమంగా పాలస్తీనా భూభాగాలను కూడా ఆక్రమించుకుంటూ వచ్చారు.తమ ఆధిపత్యం ప్రదర్శించారు. ఈ ఆధిపత్యాన్ని పాలస్తీనయన్లు మొదటినుండీ వ్యతిరేకిస్తూ వచ్చారు. ఈ ఘర్షణ ఈనాటికీ ఇంకా కొనసాగుతూనే ఉంది.




# కుటుంబాన్ని పోగొట్టుకున్నా లెక్కచేయని ధీశాలి
# అల్ జజీరా జర్నలిస్టుకు కరేజ్ ఫ్రీడమ్ అవార్డు




**వాషింగ్టన్ డిసి:** పాలస్తీనా జర్నలిస్టుకు కరేజ్ ఫ్రీడమ్ అవార్డు లభించింది.రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ (ఆర్‌ఎస్‌ఎఫ్) ప్రెస్ ఫ్రీడమ్ అవార్డులు బుధవారంనాడు ప్రదానం చేశారు. వాషింగ్టన్ డి.సిలో జరిగిన ఆర్‌ఎస్‌ఎఫ్ 32వ అవార్డుల ప్రదానోత్సవంలో ప్రపంచవ్యాప్తంగా ఎంపిక చేసిన మొత్తం ఐదుగురు జర్నలిస్టులకు ఈ అవార్డులను బహూకరించారు. పాలస్తీనాకు చెందిన జర్నలిస్టు వాయెల్ అల్ దహదౌహ్‌కు ఈ అవార్డు లభించింది. ఆయన ప్రముఖ అంతర్జాతీయ న్యూస్ ఛానల్ అల్ జజీరాలో డెస్క్ హెడ్‌గా పనిచేస్తున్నారు. 2023 అక్టోబరులో గాజాలో ప్రారంభమైన యుద్ధంలో జర్నలిస్ట్ వాయెల్ అల్ దహదౌహ్ తన భార్యను, యుక్త వయసులో ఉన్న తన కుమారుణ్ణి, కుమార్తెను పోగొట్టుకున్నారు. తన పెద్ద కుమారుడు హమ్జా అల్ దహదౌహ్ అల్ జజీరా ఛానల్‌లో జర్నలిస్టుగా పనిచేస్తున్నారు. ఈ కుమారుడు మరణించిన మరునాడే ఇజ్రాయెల్ గగనతలదాడులలో ఆయన ఇద్దరు మేనళ్ళులు కూడా మరణించారు. గడచిన డిసెంబరులో ఇజ్రాయెల్ డ్రోన్ దాడుల్లో అవార్డు గ్రహీత వాయెల్ కూడా తీవ్రంగా గాయపడ్డారు. మొత్తం కుటుంబాన్ని పోగొట్టుకున్న తీవ్ర విషాదంలో ఉన్నప్పటికీ ఆయన ధైర్యం కోల్పోలేదు. రిపోర్టరుగా తన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించారు. ఒకవైపు యుద్ధం జరుగుతూ ఉంటే, గాయాలపాలవుతున్నాగానీ ఆయన తన కర్తవ్యాన్ని విస్మరించకుండా ప్రపంచానికి గాజా యుద్ధభూమి నుండి వార్తలను పంపించారు. ఒకవైపు యుద్ధం కొనసాగుతూ ఉండగా గాజాలో,పాలస్తీనాలో వార్తలను ప్రపంచానికి చేరవేయడంలో ఆయన చేసిన సేవలకుగాను ఈ కరేజ్ ఫ్రీడమ్ అవార్డు ఆయనకు లభించింది. ప్రపంచవ్యాప్తంగా ఉత్తమ ప్రయోజనాలకోసం ధైర్యసాహసాలు ప్రదర్శించే జర్నలిస్టులకు ప్రతి ఏడదీ ఈ అవార్డులు ఇస్తారు. ప్రపంచవ్యాప్తంగా రక్షణ రంగంలో, పత్రికారంగంలో విశిష్ట సేవలు చేసిన వారికి ఈ అవార్డులు దక్కుతాయి. అదేవిధంగా ఈ అవార్డులు పొందిన ఇతర జర్నలిస్టులలో ఉక్రేన్‌కు చెందిన రెకనింగ్ ప్రాజెక్టు ఎన్‌జిఓ సహ వ్యవస్థాపకులు, జర్నలిస్టు నతాలియా గుమెన్యుక్‌కు "ఇంపాక్ట్ ప్రైజ్" లభించింది. అదేవిధంగా బుర్కినాఫాసో జర్నలిస్టు ఔ ఎడ్రావోగోకు "మహ్మద్ మైగా" అవార్డు లభించింది. ఆఫ్రికన్ ఇన్వెస్టిగేటివ్ జర్నలిజంకు గాను ఆయనకు ఈ అవార్డు లభించింది. కాగా బెల్జియన్ ఫోటో జర్నలిస్టు గెయిల్ తురైన్‌కు "లుకాస్ డోల్గా సైఫ్ ఫోటో ప్రైజ్ లభించింది.

# భయపెట్టిన భూకంపం

(మొదటి పేజీ తరువాయి)



కంపించింది. ప్రకంపనలు తక్కువ తీవ్రత ఉన్నప్పటికీ మళ్ళీ వచ్చే అవకాశం ఉందని ఎన్‌జిఆర్‌ఐ శాస్త్రవేత్త శేఖర్ హెచ్చరించారు. పాత భవనాలను ఖాళీ చేయడం మంచిదని కూడా సూచించారు. ప్రకంపనల అనంతరం మళ్లీ సంభవించే అవకాశాలను ఊహించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రకృతివైపరీత్యాల నిర్వాహకుడు అరవింద్ కుమార్ జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ములుగుజిల్లాలో మేడారం కేంద్రంగా రెక్టర్ స్కేలుపై 5.6 తీవ్రతతో ప్రకంపనలు పుట్టినట్లు హైదరాబాద్ సిఎస్‌ఐఆర్ పరిశోధనాశాల ఎన్‌జిఆర్‌ఐ శాస్త్రవేత్తలు వెల్లడించారు. భూమికి 40 కి.మీ లోతులో ఈ ప్రకంపనలు వచ్చాయి. అందువల్ల తీవ్రత స్వల్పంగా ఉందని చెప్పారు. ఇవే ప్రకంపనలు 10 కి.మీ లోతులో వచ్చింటే తీవ్రత ఎక్కువ ఉండేది. భూకంప కేంద్రం నుంచి 225 కి.మీ పరిధిలో నివశించే ప్రజలు ఈ ప్రకంపనల ప్రభావాన్ని చవిచూశారు.రిచ్టర్ స్కేలుపై కొన్నిచోట్ల ప్రకంపనలు ఐదు తీవ్రతగా నమోదయ్యాయి. ఎలాంటి తీవ్ర నష్టం వాటిల్లలేదని ములుగుజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ చెప్పారు. ఐతే తాత్కాలిక నిర్మాణాలు, ఎక్కువ ప్రభావానికి గురైన నివాసిత ప్రాంతాలలో సర్వే జరపాలని జిల్లా యంత్రాంగాన్ని కలెక్టర్ కోరారు. ప్రజలు భయాందోళనకు గురై ఇళ్లు,అపార్ట్‌మెంట్ల నుంచి బయటకు పరుగులు తీశారు. తెలంగాణలో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలతో పాటు హైదరాబాద్ నగర పరిధిలోని వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ పరిసర ప్రాంతాల్లో భూమి కంపించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ములుగు, నెక్కొండ, హనుమకొండ, భూపాలపల్లితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం, చర్ల, చింతకాని, నాగులవంచ, ఇల్లెందు, ఉమ్మడి ఖమ్మంజిల్లాలో సుమారు మూడు సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చినట్లు స్థానికులు తెలిపారు. ఎర్రుపాలెం నుండి మొదలై భద్రాచలంవరకూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. సింగరేణి గనుల ప్రాంత ప్రజలు మరింతగా భయపడ్డారు. ములుగు నుంచి 50 కిలోమీటర్లు ఈశాన్యం వైపు ఏటూరు నాగారం భూకంప కేంద్రంలో రిక్టర్ స్కేల్‌పై తీవ్రత ఐదుగా భూకంపం నమోదైందని వరంగల్ కాకతీయ వర్సిటీ జియాలజీ విభాగాధిపతి ఆర్ . మల్లికార్జున రెడ్డి తెలిపారు. గతంలో 1969, 2018లో కొత్తగూడెం, భద్రాచలంలో భూ ప్రకంపనలు వచ్చాయని వెల్లడించారు. భూ కంపాలకు సంబంధించి రెండు తెలుగు రాష్ట్రాలు మూడో జోన్ కిందికి వస్తాయన్నారు.

## ఖాన్‌యూనిస్‌లోకి
# చొచ్చుకెళ్ళిన ఐడిఎఫ్

### దాడుల్లో 20మంది పైగా మృతి



**గాజా :** గాజాలో ఇజ్రాయెల్ తన యుద్ధాన్ని కొనసాగిస్తున్నది. బుధవారంనాటికి గాజాలో ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభించి 424 రోజులు పూర్తయ్యాయి. ఖాన్‌యూనిస్‌ప్రాంతంలో లోపలికి ఇజ్రాయెల సైన్యం బుధవారంనాడు చొచ్చుకుపోయింది. ఈ దాడుల్లో 20 మంది మరణించారని రాయిటర్స్ వార్తాసంస్థ తెలియజేసింది. ఈ ప్రాంతంలో ప్రజలను ఖాళీచేసి వెళ్ళిపోవాలని సైన్యం ప్రకటనలు చేసింది. అనంతరం రాకెట్లు ప్రయోగించింది. ఈజిప్టు సమీపం రఫాలో యుద్ధ ట్యాంకుల నుండి జరిపిన కాల్పులలో తొమ్మిదిమంది పాలస్తీనియన్లు మరణించారు. దక్షిణ నాబ్లస్‌లోని అక్రాబాలో ఇజ్రాయెల్ సైన్యం మానవత్వం మరచిపోయి ఒక వృద్ధిణ్ణి మరణించేవరకూ చితకబాదింది. నాబ్లస్ సిటీ ఆసుపత్రిలో తర్వాత ఆ వృద్ధుడు తుదిశ్వాస విడిచాడు. గడచిన 13 నెలలుగా గాజాలో కొనసాగుతున్న యుద్ధంలో 44,502 మంది పాలస్తీనియన్లు మరణించగా, 2023 అక్టోబరు 7వ తేదీన హమాస్ జరిపిన భీకరదాడిలో 1163 మంది ఇజ్రాయెలీ పౌరులు మరణించారు. లెబనాన్‌పై కూడా ఏడాదిపైగా చేస్తున్న యుద్ధంలో 4,047 మంది లెబనీయులు మరణించారు.

# పతనం అంచున ఫ్రెంచ్ ప్రభుత్వం

### ప్రధాని తొలగింపుపై లెఫ్ట్–రైట్ ఎంపీల ఏకాభిప్రాయం!



**పారిస్ :** ఫ్రెంచ్ ప్రభుత్వం పతనం అంచున ఉంది. ఒకవేళ ఈ అవిశ్వాస తీర్మానం ద్వారా ప్రధానమంత్రి మైఖేల్ బార్నియర్ గనుక పదవి కోల్పోతే 1962 తర్వాత మళ్ళీ మొదటిసారి పాత చరిత్ర పునరావృతమైనట్లవుతుంది. 62 ఏళ్ళక్రి తం ఇదేవిధంగా బడ్జెట్ వివాదంపై ఫ్రెంచ్ ప్రభుత్వం అవిశ్వాస తీర్మానం ద్వారా కుప్పకూలింది. నిర్ణీత ప్రకారం బు ధవారంనాడు ఫ్రాన్స్ పార్లమెంటులో ప్రధానమంత్రికి వ్యతిరేకంగా వామపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై కడపటి వార్తలు అందేసరికి ఓటింగ్ ప్రక్రియ జరుగుతున్న ది. అదే విధంగా పచ్చి మితవాద నేషనల్ ర్యాలీపార్టీ నాయకులు మారిన్ లీపెన్ కూడా విడిగా మరో అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు.ప్రధానమంత్రిని పదవి దించేందు కు మితవాదులు, వామపక్షాలు పార్లమెంటులో ఏకాభిప్రాయంతో ఉన్నట్లు కనిపిస్తున్నది.ఫ్రాన్స్‌లో వామపక్ష (ఫార్ లె ఫ్ట్) 'ఫ్రాన్స్ అన్‌బౌవ్డ్‌పార్టీ' పార్లమెంటరీ గ్రూపు నాయకురా లు మథిల్డ్ పనోట్ అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించారు. నే షనల్ ర్యాలీపార్టీ నాయకురాలు లీపెన్ కూడా, ఈ ప్రభు త్వం కూలిపోతే తమకే తిరిగి ప్రధానమంత్రి పదవి వస్తుంద ని ఆశతో ఉన్నారు.వామపక్ష ఎంపీలతోపాటు లీపెన్‌పార్టీ ఎంపీలు కూడా అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేస్తే బార్నియర్ ప్రభుత్వం కుప్పకూలిపోతుంది. ఈ విశ్వా స ఓటు పరీక్ష ద్వారా ఫ్రాన్స్‌కు ఒక "టర్నింగ్ పాయింట్" గా మారుతుంది. ఫ్రాన్స్ ప్రధానమంత్రి బార్నియర్ సోమవారంనాడు పార్లమెంటులో ఎలాంటి ఓటింగ్‌కు అవకాశం లేకుండా బడ్జెట్ బిల్లును ఆమోదింపజేసేందుకు రాజ్యాంగంలోని 49.3 అధికరణను ఆయుధంగా ఎంచుకున్నారు. ఈ అధికారణ ద్వారా ప్రధానమంత్రికి ఓటింగ్ లేకుండా బడ్జెట్ అమోదించుకోవడానికి ప్రత్యేక అధికారాలు లభిస్తాయి. దీంతో ప్రతిపక్షాలు ప్రధానమంత్రిని సవాలు చేశాయి. సా ర్వత్రిక ఎన్నికల ప్రక్రియ పూర్తికానప్పటికీ అధ్యక్షుడు ఎ మ్మాన్యుయేల్ మేక్రాన్ వామపక్షాలను విశ్వసించకుండా త నకు అనుకూలమైనవిధంగా కన్జర్వేటివ్ పార్టీకి చెందిన ప్ర ధానమంత్రి బార్నియర్‌ను గడచిన సెప్టెంబరులో ప్రధానమంత్రిగా నియమించారు.

# రాహుల్, ప్రియాంకకు నో ఎంట్రీ

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కడినే సంభల్ వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని, అయినా అనుమతించడం లేదన్నారు. 'మేం సంభల్ వెళ్లేందుకు పోలీసులు మమ్మల్ని అనుమతించట్లేదు. అడ్డుకుంటున్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా అక్కడికి వెళ్లే హక్కు నాకు ఉంది. ఇతర నేతలతో కాకుండా ఒంటరిగా వెళ్లేందుకూ నేను సిద్ధమే. పోలీసులతో కలిసి వెళ్లేందుకైనా సిద్ధమే. కానీ, వారు అందుకు అంగీకరించడం లేదు అని ఆయన మీడియాకు తెలిపారు. ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని మండిపడ్డారు. ఢిల్లీ – ఉత్తరప్రదేశ్ సరిహద్దుల్లో భారీ పోలీసు బందోబస్తు మధ్య రాజ్యాంగ ప్రతిని రాహుల్ ప్రదర్శిస్తూ పోలీసు నిర్ణయం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమన్నారు. తాము సంభల్ వెళ్లాలనుంకుంటున్నామని, అక్కడ ఏం జరుగుతుందో తెలుసుకుంటామన్నారు. అక్కడి ప్రజలను కలిసి మాట్లాడాలనుకుంటున్నానమి, అయితే తనకు రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం కలిగిస్తున్నారని మండిపడ్డారు. భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే కుట్ర జరుగుతోందని, కానీ దాని పరిరక్షణకు పోరాటం చేస్తామని రాహుల్ ఉద్ఘాటించారు. వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. బాధితులను కలిసే హక్కు రాహుల్‌కు ఉందని, ఆయనను అనుమతించాలి అని డిమాండ్ చేశారు. అయినా, పోలీసులు వారిని అనుమతించడం లేదన్నారు. ఇదిలా ఉండగా, ఉత్తరప్రదేశ్ లోని సంభల్ జిల్లాలో ఓ మసీదు ఉన్న స్థానంలో ఆలయం ఉందని కొందరు హిందూ పిటిషనర్లు గతంలో ట్రయల్ కోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ జరిపిన కోర్టు సర్వేకు ఆదేశాలు ఇచ్చింది. ఆ సర్వే జరుగుతోన్న సమయంలోనే అల్లర్లు చెలరేగాయి. స్థానికులు, పోలీసులపై కొందరు రాళ్లతో దాడికి పాల్పడ్డారు. పోలీసులు, అధికారుల వాహనాలకు నిప్పంటించారు. ఆ ఘర్షణల్లో ఐదుగురు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ప్రస్తుతం ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. మరోవైపు, ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా సంభల్‌కు స్థానికేతరులెవరూ రావొద్దని జిల్లా కలెక్టర్ ఆంక్షలు విధించారు. ఇటీవల సమాజ్‌వాదీ పార్టీ, స్థానిక కాంగ్రెస్ నేతలు అక్కడికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని వెనక్కి పంపించేశారు.

# విజయోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

8న రాహుల్ సిప్లిగంజ్, 9న థమన్ చే సినీ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 9 వ తేదీన ప్రధాన కార్యక్రమం సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేస్తారని, అనంతరం సభా కార్యక్రమంతో పాటు గతంలో లేనివిధంగా డ్రోన్ షో, లేజర్ షో, క్రాకర్ ప్రదర్శన అనంతరం థమన్ చే ఐమాక్స్ హెచ్ఎండిఏ గ్రౌండ్స్‌లో మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. తెలుగు తల్లి ఫ్లయ్ ఓవర్ నుండి పివి మార్గ్ వరకు ఐదు కేంద్రాల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికల్లో భిన్న రీతుల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు ఫుడ్ స్టాళ్లు, హస్తకళల స్టాళ్లు, పలు శాఖల స్టాళ్లను కలిపి దాదాపు 120 స్టాళ్లను ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. యువత కోసం ప్రత్యేకంగా సెల్ఫీ పాయింట్లను కూడా ఏర్పాటు చేయడంతో పాటు ట్యాంక్ బండ్ నుండి రాజీవ్ గాంధీ జంక్షన్, సచివాలయం, ఇందిరా గాంధీ ఐమాక్స్ జంక్షన్ నుండి పివి నర్సింహారావు మార్గ్ వరకు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. ఈ మూడు రోజుల పాటు పెద్ద సంఖ్యలో నగర వాసులు వచ్చే అవకాశమున్నందున వారికి తాగునీరు, టాయిలెట్ల ఏర్పాట్లు, తగు భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా 9వ తేదీన తెలంగాణా తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఒక లక్ష మంది హాజరయ్యే అవకాశమున్నందున తగిన ఏర్పాట్లను చేయాలని సూచించారు. ఈ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ సమావేశంలో, పర్యటక శాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, జలమండలి ఎం.డి అశోక్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, ఏడిజిపి సంజయ్ కుమార్ జైన్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# 50వేల ఉద్యోగాలిచ్చారా?

(మొదటి పేజీ తరువాయి)

లక్షా 2 వేల కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే కూలిపోయిందని, శ్రీశైలం ,నాగార్జున సాగర్, నెట్టెంపాడు, కల్వకుర్తి, బీమా , కోయిల్ సాగర్ , ఎల్లంపల్లి ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి, కాళేశ్వరం ఎలా ఉన్నాయో కేసిఆర్ చూడాలని అన్నారు.కాళేశ్వరం నుంచి చుక్క నీరు పారనప్పటికీ స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు చరిత్రలో ఎప్పుడూ లేనంతగా, ఏ రాష్ట్రం ఉత్పత్తి చేయనంతగా 66 లక్షల ఎకరాల్లో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి రికార్డు సృష్టించామని అన్నారు.గతంలో ఐకెపి కేంద్రాలు తెరవమంటే ప్రభుత్వం వ్యాపార సంస్థ కాదు, వరి వేస్తే ఉరి వేసుకోవాలని అని కర్కషంగా చెప్పింది కేసీఆర్ కాదా? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు.నేడు ప్రజా ప్రభుత్వంలో రైతులకు ప్రతి గింజ మద్దతు ధర తో పాటు బోనస్ రావడం లేదా రైతులు ఆలోచించుకోవాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25 లక్షల 35 వేల మంది రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయల రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలోనే ఏదైనా రాష్ట్రం ఉందంటే అది తెలంగాణ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని అన్నారుస్వయం సహాయక సంఘాలను గతంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, రాబోయే 10 సంవత్సరాలలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని, ఐకెపి కేంద్రాలు, సోలార్ విద్యుత్ కేంద్రాలు, ఆర్టీసీలో కిరాయి బస్సులు వంటి ప్రతి వ్యాపారంలో మహిళల ను భాగస్వామ్యం చేస్తామని అన్నారు. గతంలో విశ్వవిద్యాలయాలను కెసిఆర్ నిర్లక్ష్యం చేస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విశ్వ విద్యాలయాలో వీసి లను నియమించడమే కాకుండా 11 వేల టీచర్ల నియామకం పూర్తి చేసి మారు మూల ప్రాంతాల్లోని పాఠశాలలో కూడా టీచర్లను ఏర్పాటు చేశామని, ప్రతి పేదవాడికి విద్యను దగ్గరికి చేసే ప్రయత్నంలో భాగంగా ఏ ప్రాంతంలో జూనియర్ కళాశాలలు డిగ్రీ కళాశాలలో పాలిటెక్నిక్ కళాశాలలో లేవో పరిశీలించి మంజూరు చేస్తామని,శాతవాహన విశ్వవిద్యాలయానికి లా కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేస్తున్నామని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పద్ధతి ప్రకారం చెల్లిస్తున్నాం, 40 శాతం డైట్ చార్జిలు, 200 శాతం వరకు కాస్మోటిక్ చార్జీలు పెంచామని, కోటి 10 లక్షల మంది ఆడబిడ్డ ఉచితంగా బస్సు ప్రయాణం, 3700 కోట్ల ఖర్చు పెట్టామని,500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.21 నుంచి 35 సంవత్సరాలు మనిషి జీవితంలో చాలా కీలకం, కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరిగే యువకులకు విముక్తి కల్పించామని, 5 సంవత్సరాల కోసం ప్రజలు తీర్పు ఇచ్చారని, ఒక్క రోజుల్లోనే అద్భుతాలు జరుగుతాయా, ఏ పనికైనా ఒక పద్ధతి ఉంటుందని అన్నారు. సన్న రకం ధాన్యానికి బోనస్ ఇస్తున్నందుకు ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ప్రజా ప్రభుత్వాన్ని అభినందించాలని, ఆయన స్థాయి పెరుగుతుందని అన్నారు.గతంలో వరంగల్, రామగుండం ఆదిలాబాద్ కొత్తగూడెం లో విమానాశ్రయాలు తేలేదు, నేడు ప్రజా ప్రభుత్వం వాటి ఏర్పాటుకు కృషి చేస్తుందని తెలిపారు.95 శాతం కులగణన పూర్తి చేసుకున్నాం, కెసిఆర్ ఎందుకు కుల గణన లలో పాల్గొనడం లేదో బీసీ సంఘాలు ప్రశ్నించాలని అన్నారు.రాజీవ్ గాంధీ మహిళలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించారు, మహిళలకు సముచితమైన స్థానం ఉండాలని అన్నారు. సిద్దిపేట జిల్లా లో కోకోకోలా ఫ్యాక్టరీ ప్రారంభించాం, భవిష్యత్తులో మంథని ప్రాంతానికి మరో కోకోకోలా ఫ్యాక్టరీ తెస్తామని చెప్పారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు , మంత్రిగా శ్రీధర్ బాబు ఉన్నారు కాబట్టే నేడు జిల్లాకు 1024 కోట్ల మంజూరు అయ్యాయని ,రోడ్లు భవనాల శాఖ , సాగు నీటి పారుదల శాఖ, ఆర్టీసీ బస్సు డిపో వంటి అభివృద్ధి పనులు మంజూరు చేసుకున్నామని, స్థానిక నాయకుల ఇచ్చిన నివేదిక పరిశీలించి సానూకులంగా నిర్ణయం తీసుకుంటామని అన్నారు. తుమ్మిడి హెట్టి దగ్గర బ్యారేజీ నిర్మించి ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాలకు సాగునీరు సరఫరా చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. యువ వికాసం విజయోత్సవ సభలో పాల్గొనేందుకు పెద్దపెల్లి జిల్లాకు విచ్చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కు జిల్ల కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఘన స్వాగతం పలికారు. పెద్ద కాల్వలలో ఏర్పాటు చేసిన యువ వికాసం విజయోత్సవ సభకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలో 1024 కోట్ల 90 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. సభా ప్రాంగణం సమీపంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, డీ.ఈ.ఈ.టి, టాస్క్, ఎన్.ఎస్.ఐ.సి, న్యాక్, యువజన క్రీడ శాఖ, సింగరేణి సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సీఎం పరిశీలించారు. అనంతరం గ్రూప్ 4, సింగరేణి పరీక్షల్లో ఉత్తీర్ణత పొంది ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు ముఖ్య మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ సమక్షంలో యువతకి నైపుణ్యత అందించే దిశగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కిమ్స్ హాస్పిటల్, లక్ష్యా సంస్థ, రెడింగ్ టన్, లాజిస్టిక్ స్కిల్ కౌన్సిల్, జీఎంఆర్ ఎయిర్ పోర్ట్స్, డాక్టర్ రెడ్డి ల్యాబ్స్ ,అర్ బిందు ఫార్మా బ్లూ వీల్స్ వంటి 7 సంస్థలకు మధ్య ఎంఓయూ పూర్తి చేశారు. ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలను యువతకు చేరువ చేసేందుకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డీ.ఈ.ఈ.టి ( డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ) ను ముఖ్య మంత్రి రేవంత్ ప్రారంభించారు. విద్యార్థులకు, యువకులకు నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను సీఎం ఆవిష్కరించారు. అంతకుముందు కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్గ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణా రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, ఉన్నత స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి స్వరూపం, కుటుంబ సభ్యుల వివరాలు, ఇంటి నిర్మాణానికి సంబంధించిన భూమి వివరాలు వంటి అంశాలు ప్రధానంగా ఉండనున్నాయని వెల్లడించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వీలుగా ప్రతి గ్రామం, వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఒక్కో ఇంటికి మహిళా లబ్ధిదారుల పేరు మీదే ఇళ్ల మంజూరు ఉంటుందని, ప్రతి ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించనుండగా, 4దశల్లో లబ్దిదారులకు చెల్లింపులు చేయనున్నట్లు తెలిపారు.ఈ పథకం కింద లబ్దిదారులు తమ సౌలభ్యాన్ని బట్టి 400 చదరపు అడుగులకు తగ్గకుండా ఎంత విస్తీర్ణంలోనైనా నిర్మించుకోవచ్చాన్నారు. రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణాలను చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.

**ఎన్నికల హామీకి కార్యరూపం:**

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వచ్చే 4 ఏళ్లలో దశల వారీగా సుమారు 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేందుకు ప్రభుత్వం పూనుకుంది.మొదటి విడతలో భాగంగా ఈ ఏడాది నియోజకవర్గానికి 3500 నుంచి 4000 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల ఇండ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది.మొదటి విడతలో నివాస స్థలం ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, రెండో దశలో ప్రభుత్వమే నివాస స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించింది. వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాథలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, సఫాయి కర్మాచారులకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వనున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

**హౌసింగ్ శాఖ పునరుద్దరణ :**

గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిన హౌసింగ్ శాఖ పునరుద్ధరిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.ఇందులోభాగంగా ఈ శాఖకు చెందిన296 మంది ఉద్యోగులకు మాతృ శాఖకు కేటాయించడం ద్వారా హౌసింగ్ కార్పొరేషన్‌ను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆ నాటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో 2006/2007లో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించగా తెలంగాణ ప్రాంతంలో 2006/2007 నుంచి 2014 వరకు 23,85,188 ఇండ్లను మంజూరు చేయగా 19,32,001 ఇండ్లను పూర్తి చేసిందన్నారు. 4,53,187 ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉండగా అధికారం చేపట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం వాటిని గాలికి వదిలేసిందని మంత్రి వెల్లడించారు.

# ఎందుకు లేదు?

(మొదటి పేజీ తరువాయి)

విధించిన సుప్రీం కోర్టు, ఆ పరిమితిని మించి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు పది శాతం రిజర్వేషన్‌ను ఎలా అనుమతించిందని ప్రశ్నించారు. న్యూఢిల్లీలో ఆలిండియా ఫోరం ఫర్ సోషల్ మూడవ సదస్సులో 'కుల గణన, మహిళా హక్కులు, రిజర్వేషన్‌లు, సామాజిక న్యాయం' అనే అంశంపై మంగళవారం నాడు సెమినార్ నిర్వహించారు. ఈ సదస్సుకు సిపిఐ, సిపిఐ(ఎం), డిఎంకె, సిపిఐ(ఎంఎల్), ఆర్‌జెడి, సమాజ్‌వాదీ పార్టీ, ఎన్‌సిపి–ఎస్‌పి, విసికె తదితర పార్టీల నాయకులు, ప్రముఖ విద్యావేత్తలు, న్యాయనిపుణులు హాజరయ్యారు. సదస్సుకు హాజరైన డ డి.రాజా ప్రసంగిస్తూ కుల నిర్మూలన జరగాలంటే వివక్షకు గురైన, అణగారిన వర్గాలకు సరైన విధానాలు రూపొందించాలని అన్నారు. అలాంటి విధానాల రూపకల్పనకు గణాంకాలు సమాచారం అవసరమని, అందుకే కులగణన అవసరమని, దానికి తాము మద్దతు పలుకుతున్నామని ప్రకటించారు. న్యాయవ్యవస్థ రిజర్వేషన్‌లకు 50 శాతం సీలింగ్ ఎందుకు విధించిందో అర్థం కాదని, అదే సమయంలో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన 10 శాతం ఇడబ్ల్యుస్ రిజర్వేషన్‌కు మాత్రం అనుమతించిందన్నారు దీనికి సుప్రీం కోర్టు సమాధానం చెప్పాలన్నారు. మహిళా రిజర్వేషన్‌ల బిల్లును పార్లమెంటు ఆమోదం తెలిపినా, ఎప్పటి నుంచి అమలవుతుందో తెలియదన్నారు. మహిళా రిజర్వేషన్‌ల కోసం సిపిఐ సీనియర్‌ఎంపి గీతా ముఖర్జీ చేసిన పోరాటాన్ని ఆయన గుర్తు చేశారు. మహిళలకు పురుషులతో సమానంగా హక్కులు ఉండాలని సిపిఐ కోరుకుంటుందని చెప్పారు. భారత దేశం సంక్షేమ రాజ్యమని స్పష్టంగా రాజ్యాంగంలో పేర్కొన్నారని, ఆదేశిక సూత్రాలలో ఈ విషయం ఉన్నదన్నారు. సోషలిజం గురించి ఎందుకు రాయలేదని అంబేద్కర్‌ను ప్రశ్నించగా, జీవించే హక్కు, సమ్మె హక్కులు వంటి ఆదేశిక సూత్రాలన్నీ సోషలిజంలో ఉన్నవేనని చెప్పారని అన్నారు.కేంద్రంలోని మితవాద ఫాసిస్టు ప్రభుత్వం వనరులను కార్పొరేట్ సంస్థలు లూటీ చేసేందుకు సహకరిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం వేగంగా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తున్నదని, ఓడరేవులు, విమానాశ్రయాలను, రైల్వేలను కూడా బడాకార్పొరేట్ సంస్థలకు అప్పజెబుతున్నదని రాజా విమర్శించారు. మొత్తం ప్రైవేటీకరణ జరుగుతున్నప్పుడు ప్రైవేటు రంగంలో ఎందుకు రిజర్వేషన్‌లు ఉండకూడదని, అందుకే తాను ప్రైవేటు రంగంలో రిజర్వేషన్‌ల కోసం చట్టం చేయాలని డిమాండ్ చేసినట్లు గుర్తు చేశారు. రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకుందని ఉత్సవాలు చేసుకోవడం కాదని, రాజ్యాంగ నిర్మాతలు ఆకాంక్షించిన, రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు, సంక్షేమరాజ్యం ఎంత వరకు అమలవుతున్నాయో చర్చించాలని అన్నారు.

# రోశయ్య సమర్థత వల్లే రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ ఆవిర్భావం

## 3వ వర్ధంతి సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**ప్రజాపక్షం / హైదరాబాద్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని హైదరాబాద్ నగరంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేస్తామని, రోశయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా సమాజానికి మంచి స్ఫూర్తిని ఇచ్చినట్లె వుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తాను హైద రాబాద్ వ్యక్తినని గతంలో రోశయ్య స్పష్టం చేశా రని సిఎం గుర్తు చేశారు. 'ముఖ్యమంత్రి స్థానం కోసం ఏనాడూ రోశయ్య తాపత్రయపడలేదని, పార్టీ పట్ల ఆయన నిబద్ధత కారణంగానే క్లిష్ట సమ యంలో రోశయ్యను ముఖ్యమంత్రిని చేయాలని సోనియా గాంధీ నిర్ణయించారు. రోశయ్య నిబద్ధత కారణంగానే అన్ని హోదాలు ఆయన ఇంటికి వచ్చాయి' అని రేవంత్‌రెడ్డి కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 3వ వర్ధంతి బుధ వారం మాదాపూర్‌లోని హైటెక్స్‌లో జరిగింది. సభలో సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడు తూ చట్టసభల్లో అనాటి స్ఫూర్తికొరవడిందని, ప్ర తిపక్షాలకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వొద్దన్న ట్లుగా పరిస్థితులు తయారయ్యాయని సిఎం ఆవేద న వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రశ్నిం చాలని, పాలకపక్షంలో ఉన్నప్పుడు పరిష్కరించా లని రోశయ్య తనకు సూచించారని తెలిపారు. ఉ మ్మడి రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా రోశయ్య క్రమశి క్షణ పాటించడం వల్లనే రూ.16 వేల కోట్ల మిగు లు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. సిఎంగా, గవర్నర్‌గా, వివిధ హోదాల్లో 50 యేళ్ల కు పైగా రాజకీయాల్లో గొప్పగా రాణించారన్నా రు. అనాటి సిఎంలకు రోశయ్య కుడి భుజంలా వ్యవహారించడం వల్లనే వారు సమర్థంగా పనిచేశా రన్నారు. రోశయ్య లాంటి సహచరులు ఇప్పుడు లే కపోవడం పెద్ద లోటు అన్నారు. చట్టసభలలో సమ స్యలను వ్యూహాత్మకంగా ఎదుర్కొవాలంటే రోశ య్య ఉండాలనే ముద్ర ఆయన బలంగా వేశార న్నారు. రాష్ట్ర ఆర్థిక ఎదుగుదల ఆర్యవైశ్యుల చేతి లో ఉందని, వారు తెలంగాణ బ్రాండ్ అంబాసిడ ర్లు కావాలన్నారు. ఆర్య వైశ్యుల వ్యాపారాలకు ఎలాంటి అనుమతులైనా ప్రభుత్వం సకాలంలో ఇ స్తుందని, రాజకీయాల్లో ఆర్య వైశ్యులకు సముచి త స్థానం ఇస్తామన్నారు. చుక్క రామయ్య, ప్రొఫె సర్ నాగేశ్వర్, రోశయ్య లాంటి వారి మధ్య శాస నమండలిలో ఎంఎల్‌సిగా మాట్లాడేందుకు తాను భయపడ్డానని, నీటి పారుదల శాఖపై తాను మా ట్లాడినప్పుడు తాను ప్రతిపక్ష సభ్యుడినైనప్పటికీ శాసనమండలి గౌరవం పెంచాలన్న ఉద్దేశంతో రో శయ్య తనను రోశయ్య ఛాంబర్‌కు పిలిపించుకుని ప్రోత్సహించారని గుర్తు చేశారు. శాసనమండలి, శాసనసభలో పోటీ పడి స్పీచ్ ఇవ్వాలన్న స్ఫూర్తిని రోశయ్య ఇచ్చారన్నారు.

### విలువలు, ప్రశాంత జీవితానికి చిరునామా రోశయ్య : భట్టి

విలువలు, ప్రశాంతతో కూడిన జీవితాన్ని గడిపి రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచిన నాయకుడు కొణిజేటి రోశయ్య అని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క కీర్తించారు. రోశయ్య జీవితం అందరూ అనుకున్నట్టు సజావుగా సాగలే దని, ఆయన రాజకీయాలలో అనేక ఒడిదుడు కులు, రాజకీయ ఉద్యమాలను తట్టుకుని ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నారన్నారు. క్రమశిక్షణ, నిజా యితీ, విద్యార్థి నాయకుడి నుంచి ఉమ్మడి రాష్ట్రా నికి ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్‌గా రోశయ్య ఎదిగేందుకు దోహదపడింది అన్నారు. రోశయ్య ఆర్థిక మంత్రిగా, సిఎంగా ఉన్న సమ యంలో ఎంఎల్‌ఎగా, ఎంఎల్‌సిగా, చీఫ్ విప్‌గా ఆయన నాయకత్వంలో తనకు పని చేసే అదృష్టం కలిగిందన్నారు. రోశయ్య రాజనీతి, సరళమైన భాష, ప్రతిపక్షాల విమర్శలకు సహేతుకమైన సమాధానాలతో ప్రభుత్వాన్ని నిలబెట్టిన విధానం అందరికీ ఆదర్శమని భట్టి విక్రమార్క ప్రసంగిం చారు. వ్యక్తిగత దూషణలు లేకుండా సమాధానం చెప్పే విధానం రోశయ్య దగ్గర నేర్చుకోవాలి అన్నా రు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు వారికి కట్టుబడి పని చేయాలి. పదవికి వన్నెతె చ్చేలా మసులుకోవాలి అని ఆయన పరితపించేవా రని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర ఆదాయం, ఖర్చులపై ఆయనకు అపార అనుభవం ఉందని, అత్యధిక సా ర్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత ఉమ్మడి రాష్ట్రంలో రోశయ్యకే దక్కిందని పేర్కొన్నారు.



# హైదరాబాద్‌లో జిఎస్‌ఇసి ఏర్పాటు

## గూగుల్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** దేశంలోనే మొట్టమొ దటి గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ (జిఎస్‌ఇ సి)ను హైదరాబాద్‌లో నెలకొల్పేందుకు గూగుల్ కంపెనీ ముందుకొచ్చింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గూగుల్ కంపెనీతో కీలక ఒప్పం దం చేసుకుంది. హైదరాబాద్‌లో స్థాపించే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ప్రపంచంలోనే అయిదవది కాగా ఏషియా పసిఫిక్ జోన్‌లో టోక్యో తర్వాత ఏ ర్పాటు చేస్తున్న రెండో సెంటర్ ఇదే కావడం గమ నార్హం. గూగుల్ చీఫ్ ఇన్‌ఫర్మేషన్ ఆఫీసర్ రాయ ల్ హాన్సెన్ అధ్వర్యంలోని కంపెనీ ప్రతినిధి బృం దం బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవం త్‌రెడ్డి, రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో ఈ సేఫ్టీ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు గూగుల్ ముందు కు రావటం చాలా ఆనందంగా, గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గూగుల్‌తో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య ఒప్పందం చేసుకోవ టంతో మరోసారి హైదరాబాద్ ప్రపంచంలో మేటీ ఐటి, ఇన్నోవేషన్ హబ్‌గా అందరి దృష్టిని ఆకర్షి స్తుందన్నారు. గూగుల్ చీఫ్ ఇన్‌ఫర్మేషన్ ఆఫీసర్ రాయల్ హాన్సెన్ మాట్లాడుతూ డిజిటల్ స్కిల్ డెవ లప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉంద న్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా ఐటి, ఐటి ఇంజనీరిం గ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉంది. ఇప్పటికే ప్రపంచంలో పేరొందిన అయిదు టెక్ కంపెనీలు గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆపిల్, అమె జాన్,ఫేస్‌బుక్ ఇక్కడే ఉన్నాయి. ఇప్పుడు జిఎస్‌ఇ సి ద్వారా సైబర్ సేఫ్టీ సమస్యలు వేగంగా పరిష్కరించే వీలుంటుంది' అని ఆయన అభిప్రాయపడ్డారు.

**అంతర్జాతీయ సైబర్ సెక్యూరిటీ హబ్ జిఎస్‌ఇసి**

గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ప్రత్యేకమైన అంతర్జాతీయ సైబర్ సెక్యూరిటీ హబ్. ఇది అధు నాతన భద్రత, ఆన్‌లైన్ భద్రతా ఉత్పత్తులను అభి వృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రభు త్వం తెలిపిన వివరాల ప్రకారం అత్యాధునిక పరి శోధన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్ర త, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, పరిశోధకులకు ఈ సేఫ్టీ సెంటర్ సహకార వేదికగా ఉపయోగప డుతుంది. దేశంలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందిం చి, ఉపాధి పెంచడం, సైబర్ సెక్యూరిటీ సామర్థ్యా లు పెంపొందించే లక్ష్యంగా ఈ సెంటర్ పనిచే స్తుంది. ఈ ఏడాది అక్టోబర్ 3న జరిగిన గూగుల్ ఫర్ ఇండియా 2024 కాన్‌క్లేవ్‌లోనే సేఫ్టీ ఇంజనీ రింగ్ సెంటర్ ఏర్పాటు విషయాన్ని ఆ కంపెనీ ప్ర కటించింది. అప్పటి నుంచి జిఎస్‌ఇసిని తమ రాష్ట్రంలోనే నెలకొల్పాలని, గూగుల్ పెట్టుబడుల ను ఆహ్వానించేందుకు వివిధ రాష్ట్రాలు పోటీ పడ్డా యి. సిఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన సంద ర్భంగా గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సంద ర్శించారు. అప్పటి నుంచి హైదరాబాద్‌లో ఈ అ త్యాధునిక సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపింది.

# ఎఎన్‌ఎం పోస్టుల సంఖ్యను పెంచండి

## 'రెండవ ఎఎన్‌ఎంల కమిటీ' ఎఐటియుసి విజ్ఞప్తి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఎఎన్‌ఎం పోస్టుల సంఖ్య ను పెంచాలని, పరీక్షకు అర్హత లేని వారికి వంద శాతం గ్రాఫ్ సాలరీ ఇవ్వాలని ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ డిమాండ్ చేశారు. రెండవ ఎఎన్‌ఎంల సమస్యలు వెంటనే పరి ష్కరించాలని ఎఐటియుసి ఆధ్వర్యంలో గత సంవ త్సరం ఆగస్టు 16వ తేదీ నుండి సెప్టెంబర్ 1వ తేదీ వరకు నిర్వహించిన నిరవధిక సమ్మె నిర్వహించి నేపథ్యంలో ప్రభుత్వం ఐఎఎస్ అధికారితో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సంద ర్భంగా ఎం నరసింహ ఆధ్వర్యం లో రెండవ ఎఎన్‌ఎంల యూని యన్ రాష్ట్ర అధ్యక్షురాలు జెపద్మ, రాష్ట్ర కోశాధికారిఎస్ రాజే శ్వరి, స్వర్ణలత తదితరులు కమిటీ ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు గత 18 సంవత్సరాలుగా రెండవ ఎఎన్ ఎంలుగా విధులను నిర్వహిస్తున్నామ ని, నోటిఫికేషన్ నెంబర్ 2/2023లో పోస్టుల సంఖ్యను అదనంగా పెంచాలని, పరీక్షకు అర్హత లేని వారికి 100 శాతం గ్రాఫ్ శాలరీని, ఎడిట్ ఆప్షన్‌ను ఇవ్వాలని, పరీక్షలకు ప్రిపరే అయ్యేందుకు ఒక నెల వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని కమిటీని కోరారు. కాగా సమస్యల పట్ల కమిటీ బృందం సానుకూలంగా స్పందించిందని , పరిష్కా రానికి కృషి చేస్తామని హామీనిచ్చినట్టు నరసింహ తెలిపారు.

# నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు

## శైలజా రామయ్యర్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నేతన్నాల సంక్షేమానికి, అభి వృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ అన్నారు. ప్రజా పాలన ప్రజా వియోత్సవాలలో భాగంగా బుధవారం హైదరాబాద్ అమీర్ పేట్ కమ్మ సంఘ భవనం లో రాష్ట్ర చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 4 నుంచి 9వ తేదీ వరకు ఏర్పాటు చేసిన స్పెషల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పోను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా శైలజ రామయ్యర్ మాట్లాడుతూ నవంబర్, 2023 టెస్కోకు రావాల్సిన బకాయిలు మొత్తం రూ.488.38కోట్లలో రూ.465 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని, దీంతో నేత కార్మి కులకు నిరంతరంగా పని కల్పించుటకు అవకాశం ఏర్పడిందన్నారు. జిఒ ఎంఎస్ నెంబర్ 1 ద్వారా అన్ని ప్రభు త్వ శాఖలు, కార్పొరేషన్లు సొసైటీలు , ప్రభుత్వ సంస్థలకు కావాల్సిన వస్త్రాలను టెస్కో ద్వారా కొనుగోలు చేయాలని ప్రభుత్వ ఆదేశించిందని దీని ద్వారా రాష్ట్రంలో చేనేత పవ ర్ లోన్ పరిశ్రమల యొక్క అభివృద్ధితోపాటు నేత కార్మికు లకు నిరంతర ఉపాధి కల్పించబడుతుందని తెలిపారు. నూలు డిపోలో అవసరమైన నూలును బఫర్ స్టాక్‌లుగా ఉంచడానికి, నూలు డిపోను నడపడానికిరూ రూ.50 కోట్ల కార్పస్ ఫండ్‌ను మంజూరు చేయడంతో ఇది సిరిసిల్ల అసా మీలకు ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు. నేతన్నకు చేయూత పథకం కింద నమోదు చేసుకున్న చేనేత కార్మికు లకు రూ.290 కోట్లు విడుదల చేయడంతో 36333 చేనేత కార్మికులకు, అనుబంధ కార్మికులు లబ్ధి పొందుతారని అ న్నారు. మరమగముల కార్మికు లకు రూ.5.45 కోట్ల విడుదల చేయడం జరిగిందని తద్వారా 9576 మంది పవర్ లూమ్ వీవర్స్, అను బంధ కార్మికులు ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. నేతన్న భీమా కింద రూ.22 కోట్లు నామి ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. చేనేత అభయ హస్తం పేరుతో కొత్త పథకాన్ని ప్రభుత్వం ప్రకటించిందని. ఈ పథకం కింద 2024–25 సంవత్సరా నికి రూ.238 కోట్లతో అమలు చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో హడ్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, అడిష నల్ డైరెక్టర్ వెంకటేశం, చేనేత జోలి శాఖ జాయింట్ డైరె క్టర్లు ఎన్. వెంకటేశ్వరరావు, ఇందుమతి దేవి, హ్యాండీక్రా ఫట్స్ కార్పొరేషన్ ఒఎస్‌డి భాష, టెస్కో జనరల్ మేనేజర్ అశోకరావు తదితరులు పాల్గొన్నారు.

# జల పర్యాటకం, సాహస క్రీడలకు ప్రాధాన్యం..

## 'హుస్సేన్ సాగర్ వాటర్ స్పోర్ట్స్'ను ప్రారంభించిన మంత్రి జూపల్లి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా నీటివనరులను పరిశీలించి, పర్యాటకాభివృద్ధికి అనుకూలమైన ప్రాంతాలను గుర్తించే పనిలో ఉన్నామ ని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రాష్ట్రంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు జల పర్యాటకం, సాహస క్రీడలకు సరికొత్త రూపు సంతరించుకునే దిశగా ప్రణాళికలను రూపొంది స్తున్నామన్నారు. జల పర్యాటకాభివృద్ధిలో భాగంగా హుస్సేన్ సాగర్‌లో అమరావతి బోటింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ స్పోర్ట్స్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం టిజిటిడిసి చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి మంత్రి జూపల్లి హుసేన్‌సాగర్‌లో 'జెట్ స్కి'పై కాసేపు విహరించారు. అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలోని అందమైన పర్యాటక ప్రాంతాలు, పురా తన, చారిత్రాత్మక ప్రాంతాలతో పాటు టెంపుల్ టూరిజం, జల, సాహస క్రీడల టూరిజానికి అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఇటీవలి కాలంలో వాటర్ స్పోర్ట్స్ విపరీతమైన ప్రజాదరణ పొందుతున్నాయని, దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో జల పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటు జల విహార అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వివరిం చారు. అంతర్జాతీయ ప్రాముఖ్యత వచ్చేలా కృష్ణా నది పరిహాక ప్రాంతం లోని సోమశిల బ్యాక్ వాటర్స్, నాగర్జున సాగర్, ఇతర రిజర్వాయర్లు, హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్, తదితర ప్రాంతాలను తీర్చిదిద్దితే రాష్ట్రంలో జల పర్యాటక రంగం గణనీయంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పర్యాటక అభివృద్ధితో స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించ డంతో పాటు రాష్ట్ర ఆదాయం పెరుగుతుందన్నారు. ప్రభుత్వానికి వ్యాపా రత్మక ధోరణి లేదని, నిరుపయోగంగా ఉన్న వాటిని పర్యాటకులకు అం దుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ప ర్యాటక రంగం అభివృద్ధికి కృషి చేస్తున్నామని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మెనే జింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, అమరావతి బోటింగ్ క్లబ్ సిఇఒ తరుణ్ కాకాని, తదితరులు పాల్గొన్నారు.

# 'మహాలక్ష్మీ పథకం' కింద మహిళలకు ప్రతి నెలా రూ.2500 : కవిత డిమాండ్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఎన్నికల హామీ మేరకు మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతి నెలా రూ.2500 చెల్లించాల్సిందేనని బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. 'తెలంగాణ జాగృతి' వరంగల్, నల్లగొండ , నిజామాబాద్ జిల్లాల నాయకులతో బుధవా రం కవిత హైదరాబాద్‌లోని తన నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ఇచ్చిన హామీ లను అమలు చేసినప్పుడే తెలంగాణ తల్లికి నిజమైన నివాళి అర్పించినవాళ్లవుతా రని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక కొత్త ప్రాజెక్టును కూడా చేపట్టలేదని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని ఆరోపించారు. హస్టల్స్‌లో ఏ ఆడపిల్లకు అన్యాయం జరి గిన తాము ప్రశ్నిస్తామన్నారు. ప్రభుత్వంలో జరిగే తప్పులను తెలంగాణ జాగృతి ఎప్పటికప్పుడు ఎత్తిచూపిస్తుందని ఆమె తెలిపారు.

# కౌలు రైతులకు న్యాయం చేయకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

**హక్కులను సాధించే వరకూ సంఘటిత పోరాటాలు.. పలువురు వక్తలు పిలుపు**




**ప్రజాపక్షం/హైదరాబాద్:** కౌలు రైతుల హక్కు లను సాధించే వరకు సంఘటితంగా పోరాడాల ని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఈనెల 9 నుండి మండల స్థాయిలో ధర్నాలు నిర్వహిస్తా మని వారు ప్రకటించారు. ఎన్నికల సమయం లో కౌలు రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, '2011 భూ అధీకృత సాగు దారుల చట్టాన్ని' అమలు చేసి, ఎల్‌ఇసి గుర్తిం పు కార్డులను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు న్యాయం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్, ఇందిరాపార్క్ లోని ధర్నాచౌక్ వద్ద 'సంయుక్త కిసాన్ మోర్చా' ఆధ్వర్యంలో బుధవారం 'ప్రజా దర్బార్, ధర్నా' నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హర గోపాల్ మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డులను అందజేసి, వారికి సంక్షేమ పథకా లను అమలు చేయకోతే ప్రస్తుత కాంగ్రెస్‌కు, గత బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి పెద్ద తేడా ఉండబో దన్నారు. కౌలు రైతుల సమస్యలను, వారి డిమాండ్లను తాము ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి వత్తిడి పెంచుతామని హామీ నిచ్చారు. సామాజిక కార్యకర్త రుక్మిణీ రావు మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డుల ను ఇవ్వడంతో పాటు వారికి బ్యాంకు రుణాలు, పంట నష్టపరిహారం, పంట కొనుగోలు, రైతు భరోసా వంటి పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ సంపాదకులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో 22 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారని, వారికి న్యా యం చేస్తామని కాంగ్రెస్ హామీనిచ్చిన విషయా న్ని గుర్తు చేశారు. ఇప్పటి వరకు కౌలు రైతులను గుర్తించకపోవడం ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రశ్నిం చాల్సి వస్తుందన్నారు. అనంతరం సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు పశ్యపద్మ (తెలం గాణ రాష్ట్ర రైతు సంఘం), విస్సా కిరణ్ కుమార్ (రైతు స్వరాజ్య వేదిక),టి.సాగర్ (తెలంగాణ రైతు సంఘం), వి.ప్రభాకర్ (ఎఐపికెఎస్), పెద్దారపు రమేష్ (ఎఐకెఎఫ్), గౌని ఐలయ్య (ఎ ఐకెఎంఎస్),భూమన్న (ఎఐకెఎంఎస్), సూర్య నారాయణ (తెలంగాణ రాష్ట్ర కౌలు రైతుల సంఘం),వెంకటరాములు (తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం), కన్నెగంటి రవి (రైతు స్వరాజ్య వేదిక), ఇంద్రసేన (తెలంగాణ రైతాం గ సమితి), సోమిడి శ్రీనివాస్ (తెలంగాణ రైతు సంఘం), బి. భాస్కర్ (ఎఐకెఎంఎస్), గోనె కు మారస్వామి (వ్యవసాయ కార్మిక సంఘం), మాదినేని రమేష్ (తెలంగాణ కౌలు రైతు సం ఘం), బి.కొండల్ (రైతు స్వరాజ్య వే దిక) మా ట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల ఆత్మహత్యలలో 75 శాతం కౌలు రైతులే ఉన్నారని ఆవేదన వ్య క్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కౌలు రై తులను గుర్తించి, వారికి పూర్తి మద్దతుగా నిలిచి నప్పుడే, రైతుల ఆత్మహత్యలు లేని తెలంగాణ రాష్ట్రం సాధ్యమని వారు రాష్ట్ర ప్రభుత్వానికి సూ చించారు. కాగా ధర్నాలో పలు జిల్లాల నుంచి వచ్చిన కౌలు రైతులు తమ సమస్యలను ధర్నా శిబిరం దృష్టికి తీసుకొచ్చారు.

# రాష్ట్ర చరిత్రలో మొదటిసారిగా ఉత్సవ కమిటీలు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్ర చరిత్రలో మొ దటిసారిగా ఉత్సవ కమిటీల ఏర్పాటుకు జిఒ తేవడం జరిగిందని.. పండుగలు, జాతరల సం దర్భాల్లో దేవాలయాల నిర్వహణ, భక్తులకు సౌకర్యాల కల్పన నిమిత్తం దేవాలయాల్లో 126 ఉత్సవ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిం దని.. 408 దేవాలయాలకు ట్రస్ట్ బోర్డులను ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ ఇవ్వడం జరి గింది అని దేవాదాయ ధర్మాదాయ శాఖా మం త్రి కొండా సురేఖ తెలిపారు. కాంగ్రెస్ ప్రభు త్వం డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహిస్తు న్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగం గా దేవాదాయ శాఖ వార్షిక ప్రగతి నివేదికను మంత్రి సురేఖ బుధవారం హైదరాబాద్ శ్రీన గర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాల యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడి యాతో కొండా సురేఖ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన అనేక పనులను పూర్తి చేసేందుకుగాను కట్టుది ట్టంగా కార్యాచరణ ప్రణాళికలను అమలు చే స్తూ, దేవాలయాలను భక్తులకు సాంత్వనిచ్చే ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నదని తెలి పారు. సంవత్సర కాలంలో దేవాలయాల్లో పేరు కుపోయిన పెండిగింగ్ పనులను పూర్తి చేస్తూ, దేవాలయాల అభివృద్ధికి నిబద్ధతతో పనిచేస్తు న్నామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. తెలం గాణ కుంభమేళాగా ఖ్యాతిగాంచిన సమ్మక్కసా రాలమ్మ జాతరను నిర్వహణకు రూ.110.00 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నా రు. ఈ ఏడాది బోనాల నిర్వహణకు ప్రభుత్వం రూ. 20 కోట్లు వెచ్చింగా గత ఏడాది ప్రభుత్వం రూ.15 కోట్లను మాత్రమే వెచ్చించిందని మం త్రి పేర్కొన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో వున్న 33 మంది జూనియర్ అసిస్టెంట్లకు ప్రభు త్వం గ్రేడ్III ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా పదోన్నతి కల్పించడం జరిగిందన్నారు. భద్రాచలం, బాసర, అలంపూర్ జోగులాంబ దేవాలయాల్లో నదీ హారతి కార్యక్రమాన్ని దేదీప్యమానంగా చేపట్టామని మంత్రి తెలిపారు. దేవాదాయ భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు కో సం పంచాయతీ రాజ్ శాఖకు చెందిన ఇంది రా మహిళా శక్తి గ్రూపులతో అవగా హన ఒప్పందాన్ని కుదర్చు కోవడం జరిగిందని తెలి పారు. సిజిఎఫ్ నిధులతో రూ. 10.37 కోట్ల అంచనాల తో 25 పనులు మంజూరు చేయడం జరిగింద ని తెలిపారు. దాదాపు రూ.400 కోట్ల రూపాయలతో రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయా లతో పాటు ఇతర దేవాలయాల్లో అభివృద్ధి పను లతో పాటు భక్తుల సౌకర్యాల కల్పనకు చర్యలు చేపడుతున్నామనిస్పష్టం చేశారు. వేములవాడ, భద్రాచలం ఆలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ లతో కట్టుదిట్టంగా ముందుకుపోతున్నట్లు మం త్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశా ఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిష నర్ శ్రీధర్, రీజనల్ జాయింగ్ కమిషనర్ రామ కృష్ణారావు, అడిషనల్ కమిషనర్స్ జ్యోతి, కృష్ణ వేణి, అసిస్టెంట్ కమిషనర్లు అంబుజ, లావణ్య, అంజానారెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నేడు ఇందిరా మహిళా శక్తి బజార్ ప్రారంభం

## ఏర్పాట్లపై శిల్పారామంలో సిఎస్ సమీక్ష

**ప్రజాపక్షం / హైదరాబాద్:** హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి నైట్‌బజార్‌ను గురువారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో దాదాపు 106 దుకా ణాలతో ఉన్న ఇందిరా మహిళా శక్తి నైట్‌బజార్‌ను సిఎస్ శాంతి కుమారి బుధ వారం సందర్శించి, ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకొన్నా రు. రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక బృందాల ఉత్పత్తులకు మార్కెటిం గ్ కల్పించడానికై శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్లను ఏర్పాటు చే యాలన్నది సిఎం సంకల్పమని సిఎస్ పేర్కొన్నారు. స్టాళ్లు, లైటింగ్ ఏర్పాట్లను సిఎస్ పరిశీలించారు. ఈ నైట్ బజార్‌లో పిండి వంటకాలు, హస్తకళలు, పలు ఉత్పత్తులకు చెందిన స్టాల్స్, పలు శాఖల స్టాల్స్ ఏర్పాటు చేశారు. సిఎస్ వెంట పంచాయతీ రాజ్ శాఖ కమీషనర్ లోకేష్ కుమార్, సెర్ప్ సిఇఒ దివ్యా దేవరాజన్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# ఏడాదిలో ప్రభుత్వం ఇచ్చింది కేవలం 12 వేల ఉద్యోగాలే

## కాంగ్రెస్ పాలనపై శ్వేతపత్రం విడుదల చేయండి : కెటిఆర్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** సిఎం రేవంత్ రెడ్డి తమ ఏడాది పాలనలో కేవలం 12 వేల ఉద్యోగాలను మాత్రమే ఇచ్చారని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు ఆరోపించారు. రేవంత్ రెడ్డి బండారంపైన రాహుల్‌గాంధీకి లేఖ రాస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అతలాకుతలం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్సవాలు జరుపుతున్నదా ? అని ప్రశ్నించారు. సిఎం తన అసమర్థ పాలనపైన శ్వేతప్రతం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏడాది కాలంలో అనేక సమస్యలపైన బిఆర్‌ఎస్ పోరాటం చేసిందని, మరో నాలుగేళ్లు పోరాటాన్ని ఉధృతంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రులు జి.జగదీష్‌రెడ్డి, జోగు రామన్నతో కలిసి కెటిఆర్ మాట్లా డుతూ సిఎం రేవంత్ రెడ్డి తన ఏడాది పాలనలో లక్ష కోట్ల రూపాయల అప్పులు, దారుణ ఘాతకాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని, అందుకే అప్పులు అంటూ త ప్పుడు కూతలు కూస్తున్నారని చెప్పారు. చర్చ జగాల్సింది అప్పులపైన కాదని, తప్పులపైన చర్చ జరగాలని ఎద్దేవా చేశారు. 'తెలంగాణ రైసింగ్' అంటూ ఇప్పుడు కొత్త నినాదాన్ని ఎత్తుకున్నారని, కానీ రాష్ట్రంలో అనుముల బ్రదర్స్ రైసింగ్ అని మండిపడ్డారు. మొదట శ్వేతపత్రాలతో డ్రామాలు చేశారని, మళ్లీ ఇప్పుడు అప్పులపైన మాట్లాడుతున్నారన్నారు. ఆర్‌బిఐ లెక్కల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా రూ. 2900 వడ్డీ చొప్పున ఈ ఏడాది రూ.34,30 కోట్లు అప్పు లను చెల్లించిందని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రతినెలా రూ. 6500ల వడ్డీ చెల్లిస్తు న్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నదని ఆరోపించారు. కెసిఆర్‌కు వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఉన్నట్టు నిరూపిస్తే ఆ స్థలాన్ని సిఎంకే రాసిస్తామని కెటిఆర్ చెప్పారు.

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం, వెటర్నరి సెక్షన్, ఎల్‌బినగర్ జోన్, జిహెచ్‌ఎంసి.
మెయిల్: ade.ghmc@gmail.com సెల్ నెం. 9866699401
No. 03/DD/VET/LBNZ/GHMC/2024-25, 'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన తేది: 05.12.2024
క్ర.సం.1, పని పేరు: టెండర్ సిస్టం ద్వారా జిహెచ్‌ఎంసి, ఎల్‌బి నగర్ జోన్, వెటర్నరి సెక్షన్‌లో సర్జికల్ పరికరాల సరఫరా. అంచనా విలువ: రూ.16,11,240/-, ప్రారంభ తేది & ఆఖరి తేది: 15.12.2024 నుండి07.12.2024 వరకు. మరిన్ని వివరాలకు www.tender.telangana.gov.inలో చూడవచ్చు.
సం/- డిప్యూటీ డైరెక్టర్, వెటర్నరి సెక్షన్, ఎల్‌బినగర్ జోన్, జిహెచ్‌ఎంసి.
DIPR R.O. No. : 7467-PP/CL/ADVT/1/2024-25, Date: 04-12-2024

# షోకేస్

# కళారంగం



## చిన్నారి చిత్రకారుడు లియామ్

ప్రపంచంలో అత్యంత చిన్న వయసులోనే చిత్రకారుడిగా గుర్తింపు పొంది, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న ఘనత ఘనాకు చెందిన ఏస్ లియామ్‌కు దక్కుతుంది. కేవలం ఆరు నెలల యవసులోనే అతను పెయింటిం గ్ బ్రష్ చేతబట్టాడు. ఆరు నెలల తర్వాత, 2024 జనవరిలో, అతను ప్రపంచంలోనే పిన్న వయస్కు డైన చిత్రకారుడిగా రికార్డు సృష్టించాడు. సంవత్సరం వయసు ఉన్న ఈ చిన్నారి వేసిన 13 పెయింటింగ్స్‌ను మ్యూజియం ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ప్రదర్శనకు ఉంచారు. ఈ చిన్నారి చిత్రకారుడు ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమందికి స్ఫూర్తిప్రదాతగా మారాడు.

# స్ఫూర్తినిచ్చే సాంస్కృతిక ఆవిష్కరణలు

సాంస్కృతి ఆవిష్కరణలు ఎప్పుడూ సమాజానికి సరికొత్త స్ఫూర్తిని అందిస్తాయి. ప్రజలే భాగస్వాములవుతారు కాబట్టి, సాంస్కృతిక ఆవిష్కరణల్లో వివిధ సమూహాలు అనుసరించి ప్రవర్తనా పద్ధతులు ఆవిష్కృతమవుతాయి. సమూ హంలో లేదా దాని వెలుపల ఉన్న ఇతరులకు బదిలీ చేయడం ద్వారా ఈ ఆవిష్కణలు శాశ్వతత్వాన్ని పొందుతాయి. భవిష్యత్ తరాలకు వారసత్వంగా లభిస్తాయి. సాంస్కృతిక ఆవిష్కరణ అనేది ఒక సమూహం నుంచిగానీ, సమూహం వెలుపల నుంచిగనీ రావచ్చు. పోస్ట్ మాడర్న్ ఆంత్రోపాలజిస్ట్ అలాన్ హాన్సన్ సాంస్కృతి ఆవిష్కరణలపై పరిశోధ లు చేశాడు. వాటి తీరుతెన్నులను అధ్యయ నం చేశాడు. విశ్లేషించాడు. ఈ పనులు ఆయన ఏఏ వ్యవస్థల నుంచి ఆవిష్కణలు జరిగాయో తెలుసుకో వడానికిగానీ, ఒక వర్గానికి లేదా సమూహానికి పెద్దపీట వేయాలనిగానీ చేయలేదు. సమూహాలలో సాంస్కృతిక ఆవిష్కణలు ఏ విధంగా ప్రామాణికమై నవిగా మారాయో, తదుపరి తరాలకు ఏ విధంగా అందాయో తెలుసుకోవడమే తన లక్ష్యమని హాన్సన్ పలు సందర్భాల్లో స్పష్టం చేశాడు. వివిధ సమూహా ల మూలాలకు, వాటి సాంస్కృతిక ఆవిష్కరణలకు మధ్య ఉన్న సంబంధాన్ని తెలుసుకోవడం కూడా ఆయన



పరిశోధనల్లో భాగమైంది. కాగా, సాంస్కృతి క ప్రసారాల ద్వారానే ఈ ఆవిష్కరణలు వ్యాప్తి చెం దుతాయి. సాంస్కృతికంగా నిర్దిష్టమైన ఆలోచనలు, ప్రవర్తనలు తర్వాతి కాలాల్లో సంప్రదా యాలుగా చెలామణి అవుతాయి. చాలా సందర్భాల్లో వాటి ఆంతర్యానికి, ఇప్పుడు అనుసరిస్తున్న విధానాలకూ పొంతన ఉండదు. అయితే, లోతుగా అధ్యయనం చేయడం వల్ల, వాటి మూల సూత్రాలను అర్థం చేసుకోవచ్చు. అప్పుడు మూఢ నమ్మకాలు, ఛాదస్త పు ఆలోచనలకు తెరపడుతుంది. కాగా, సమాజం లో ఏదో ఒక హోదా కలిగిన వారే సాంస్కృతిక వాస్తవికతను అర్థం చేసుకోగ లరని మార్క్ జె. స్వార్ట్జ్ అభిప్రాయం. ఏ హోదా లేకుండా, సామా న్యుడిగా ఉంటే, సాంస్కృతిక ఆవిష్కరణల మూలా లను అర్థం చేసుకోడం కష్టమని అతని వాద న. చా లా మంది ఆయన వాదనను తప్పుపట్టారు. సాం స్కృ తిక వారసత్వ గొప్పతనాన్ని అర్థం చేసుకోవ డంలో... ముందుకు తీసుకెళ్లడంలో అత్యధిక శాతం మంది సామాన్యులేనన్న వాస్తవాన్ని గుర్తుచేస్తున్నారు.

యుపిఎస్‌సి ప్రిలిమ్స్ కోసం



# చోళ రారాజు అరుల్మోళి

మధ్యయుగ భారత దేశ చరిత్ర

చోళ చక్రవర్తి రాజరాజ చోళ I జయంతి ఇటీవలే తంజావూరులో 'సధయ విజా పండుగ' పేరుతో ఘనంగా జరిగింది. క్రీస్తుశకం 947లో జన్మించిన రాజరాజ చోళ I అసలు పేరు అరుల్మోళి వర్మన్. పలు యుద్ధాలను గెల్చుకొని 'రాజరాజ' బిరుదును స్వీకరించాడు. పరాంతక చోళుడు, వన వన్ మహాదేవి మూడో సంతానంగా జన్మించిన రాజ రాజ చోళ I చిన్ననాటి నుంచి అద్వితీయ ప్రతిభాపా



టవాలు కనబరిచాడు. అన్ని రంగాల్లోనూ రాజ రాజI సామర్థ్యాన్ని గురించిన పరాంతక చోళుడు అతనిని తన వారసుడిగా ఎంపిక చేశాడు. తండ్రి మరణం తర్వాత, క్రీస్తు శకం 985లో సింహాస నాన్ని అధిష్టించిన అతను, 1014 వరకూ చోళ రాజ్యాన్ని పాలించాడు. వీరుడిగా, పాలనా దక్షుడిగా పేరుపొందాడు. క్రీస్తుశకం 988లో జరిగిన కండలూర్ సలై యుద్ధంలో విజయం సాధించి, తన దక్షతను నిరూపించుకున్నాడు. కేరళలోని కండలూర్ వద్ద చేరాన్ (మధ్య, ఉత్తర కేరళ)కి వ్యతిరేంగా జరిగిన ఈ నావికా యుద్ధంలో రాజరాజ I అద్వితీయ ప్రతిభ కనబరిచాడని అంటారు. సెనూర్ శాసనం (తమిళనాడు) ప్రకారం రాజరాజ చోళుడు I పాండ్య రాజధాని మధురైని నాశనం చేసి , కొల్లంను స్వాధీనం చేసుకున్నాడు. విజయం తరువాత, అతను 'పాండ్య కులశని' (పాండ్యులకు పిడుగు) బిరుదును తీసుకున్నాడు. ఈ ప్రాంతాన్ని 'రాజరాజ మండలం'గా మార్చాడు. రాజరాజ చోళుడు I క్రీస్తుశకం 993 CEలో శ్రీలంకపై దండెత్తాడు. శ్రీలంక ఉత్తరాన సగం భాగాన్ని స్వాధీనం చేసుకున్నాడు. 'జననాథమంగళం'ను ప్రాంతీయ రాజధానిగా ప్రకటించాడు. అతని కుమారుడు రాజేంద్ర చోళుడు I ఆధ్వర్యంలో 1017లో శ్రీలంకపై విజయం పూర్తయింది. రాజ రాజ I కర్ణాటకలో చాళుక్యులను ఓడించి, గంగ వాడి, నొలంబపడి వంటి ప్రాంతాలను తన రాజ్యంలో కలుపుకున్నాడు. వేంగికి చెందిన విమలాదిత్యతో తన కుమార్తె కుందవాయి వివాహాన్ని జరిపించి, రాజకీయ చతురతను చాటాడు. రాజరాజ చోళుడు I నావికాదళాన్ని బలోపేతం చేశాడు, బంగాళాఖాతం 'చోళ సరస్సు' అనే బిరుదును సంపాదించాడు. ఆకాలంలో నాగపట్నం (తమిళ నాడు) ప్రధాన నౌకాశ్రయంగా నిలిచింది. తాండవ నృత్య భంగిమలో ఉన్న నటరాజ శిల్పం చోళ శిల్పం లోని ముఖ్యమైన భాగం. పాత పులి చిహ్నం నాణేల స్థానంలో రాజరాజ చోళుడు ఒకవైపు నిలబడి ఉన్న రాజు, మరోవైపు కూర్చున్న దేవత ఉన్న కొత్త నాణేలను ప్రవేశపెట్టాడు. చోళ కాలంలో నిర్మించిన బృహదీశ్వరాలయాన్ని వారసత్వ సంపదగా యునెస్కో ప్రకటించింది.

# విశిష్ట కళకు విలక్షణ సేవ





కళాతృష్ణ ఉండాలేగానీ, ఏ రంగంలోనైనా రాణించవచ్చు. అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చు. ఈ సూత్రాన్ని నిజం చేసిన వారిలవో లలిత వకీల్ ఒకరు. హిమాచల్ ప్రదేశ్‌లోని చెంబా జిల్లాకు చెందిన లలిత, చిన్నతనంలోనే సంప్రదాయ ఎంబ్రయిడరీ పట్ల ఆసక్తి కనబరచింది. 'చెంబా రుమాల్'గా ప్రసిద్ధి చెందిన స్థానిక కళలను పాఠశాల విద్యార్థినిగా ఉన్నప్పుడే నేర్చుకోవడం ప్రారంభించింది. ఆ కళలో అనితర సాధ్యమైన నైపుణ్యాన్ని సంపాదించింది. విలక్షణమైన సేవలు అందించి, 2022లో పద్మశ్రీ పురస్కారాన్ని పొందింది. ఐదు దశాబ్దాల శ్రమకు తగిన గుర్తింపు లభించింది. చెంబా రుమాల్ అనేది 17వ శతాబ్దానికి చెందిన ఎంబ్రయిడరీ కళ. అప్పట్లో రాచకుటుంబీకుల కోసం మహిళలు ప్రత్యేకంగా ఈ రుమాలు లేదా కర్చీఫ్‌ను తయారు చేసేవారు. ఇప్పటికే ఆ కళను అభ్యసిస్తూ, నేర్చుకున్న విద్యను తర్వాతి తరాలకు అందిస్తున్న అతి కొద్దిమందిలో లలిత ఒకరు. వివాహం జరిగే సమయానికి ఆమె వయసు కేవలం 15 సంవత్సరాలు. ఆమె భర్త ముంబయిలోని సర్ జెజె స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో పని చేస్తున్న కారణంగా, లలితకు చెంబా రుమాల్ కళను మరింత విస్తృత స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం లభించింది. 'ఒక రకంగా పెళ్లితో నా జీవితం మారిపోయింది. నా లక్ష్యం ఏమిటో అర్థమైంది. లక్ష్యసాధన కోసం ఎలా ముందుకు వెళ్లాలో తెలిసింది' అంటారు లలిత. దశాబ్దాలుగా ఈ కళకే అంకితమై సేవలు అందిస్తున్న లలిత ఎంతో మంది కళాకారులకు మార్గదర్శకురాలు.






## సంపద వేటలో పిరమిడ్స్ ధ్వంసం..




మనిషి సంపదకు బానిసయ్యాడన్నది వాస్తవం. దీనిని నిరూపించే సాక్ష్యాధారాలు చరిత్రలో కోకొల్లలు. అలాంటిదే సూడాన్‌లో పిరమిడ్స్ ధ్వంసం. ఒకప్పటి ఈజిప్ట నాగరికతలో రాజులు లేదా రాచకుటుంబానికి చెందిన వారి మృతదేహాలను మమ్మీలుగా మార్చేవారు. వారు వాడిన వస్త్రాల నుంచి ఆభరణాల వరకూ అన్నింటినీ అక్కడే ఉంచి, పిరమిడ్స్‌ను నిర్మించేవారు. సూడాన్‌లోనూ 200లకుపైగా ఇలాంటి పిరమిడ్స్ ఉండేవి. కానీ, 1830 దశకంలో, అపారమైన సంపదను సొంతం చేసుకోవడానికి గుసెప్పె ఫెర్లినీ ప్రయత్నించాడు. ఇటలీకి చెందిన ఈ సంపద వేటగాడు సూడాన్‌లో నిబియా ప్రాంతంలో ఉన్న శతాబ్దాల క్రితం నాటి సమాధులను ధ్వంసం చేసి, అందినంత వరకూ సంపదను తరలించుకువెళ్లాడు. చారిత్రక ఆనవాళ్లు ఒక మనిషి అత్యాశ కారణంగా శిధిలమయ్యాయి.

# ఆదర్శ కమ్యూనిస్టు పోటుప్రసాద్

## అమరజీవి పోటు ప్రసాద్‌కు సిపిఐ నివాళి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** అమరజీవి పోటు ప్రసాద్ ఎంతో ఆదర్శవంతమైన కమ్యూనిస్టుని సిపిఐరాష్ట్రకార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్,సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లులు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి మండలం గానుగబండలో జరిగిన పోటుప్రసాద్ సంతాపసభలో వారు పాల్గొని ప్రసంగించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న చరిత్రగల కుటుంబంలో పుట్టిన పోటు ప్రసాద్ ఖమ్మం జిల్లాకు వెళ్ళి అక్కడ విద్యార్థి నాయకుడిగా, యువజన నాయకుడిగా, కార్మికనేతగా ఎదిగి సిపిఐ జిల్లా బాధ్యతలు నిర్వర్తించి ఆదర్శ కమ్యూనిస్టుగా జీవించాడని కొనియాడారు. వారి యావత్తు కుటుంబం కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. త్వరలో జరగనున్న సిపిఐ పార్టీ శత వార్షికోత్సవాల సభ 30న నల్లగొండలో జరగనున్న బహిరంగ సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు, బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధూళిపాళ ధనుంజయ్ నాయుడు,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, మండవ వెంకటేశ్వర్లు,హుజూర్‌నగర్ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, కడియాల అప్పయ్య, వెంకటరెడ్డి,చిలకరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని నెలకొల్పనీయం : యానాల



**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఎట్టి పరిస్థితుల్లో అదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని నెలకొల్పనీయమని ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలందరు ముక్తకఠంతో వ్యతిరేకించారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక రహదారి బంగ్లాలో జరిగిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రామన్నపేట మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉంటే సు మారు 12 గ్రామ పంచాయతీలకు అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వెదజల్లే కాలుష్యం ప్రభావితమయ్యే అవకాశం ఉందని, రామన్నపేటకు సుమా రు 14కి.మీ దూరంలో ఉన్న మూసీ కాలుష్యంతో ప్రజలు సతమతమవతున్నారని, మూసీకి తోడుగా అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వస్తే విపరీ తమైన కాలుష్యంతో అనారోగ్యా లతో పాటు అనేక రకాలుగా భరించలేరన్నారు. అంబుజా సిఎమంట్ ఫ్యాక్టరీని పూర్తి స్థాయిలో ఉప సంహరించుకోవాలని లేనిపక్షంలో సిపిఐ పార్టీ ప్రజాపోరాటం చేస్తుందన్నారు. మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అన్ని సౌకర్యాలు ఉన్న రామన్నపేటను తిరిగి నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలన్నారు. పార్టీ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సీనియర్ నాయకులు మల్లయ్య, వీరయ్య, వీర మల్ల ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య, కల్లెం రామచంద్రం, రచ్చ యాదగిరి, జగన్నాథం, పల్లె మల్లేష్, నరసింహాచారి, మీసం గాలయ్య, చల్ల యాదగిరి, కల్యాణ్, దశరథ, ఇస్తారమ్మ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం ఉన్నంతకాలం కమ్యూనిజం

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య

**ప్రజాపక్షం/మణుగూరు :** పేదరికం ఉన్నంత కాలం కమ్యూనిజం వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య అన్నారు. పార్టీ పుట్టి 100 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా శతజయంతి ఉత్సవాలు ఘనంగా వాడవాడలా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య పిలుపునిచ్చారు. మణుగూరు మున్సిపాలిటీలో గణేష్ బజార్లో ఆవుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన చాపల మార్కెట్ ఏరియాలో పిట్టల శీను అధ్యక్షతన జరిగిన సమావేశంలో అయోధ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో సిపిఐ పార్టీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని దీని కోసం పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల అప్పుచేసి,



నేడు కాంగ్రెస్ ప్రభుత్వంపై మోయలేని భారాన్ని మోపిందన్నారు. అందుకే ప్రభుత్వం ఎన్నికల ముందుకాంగ్రెస్ ఇచ్చిన హామీలు వెంటనేఅ మలు చేయలేక పోతుందని, ప్రభుత్వం మొండి పట్టుదలతో ఇచ్చిన హామీ అమలు చేయాలని కృతనిశ్చయంతో పనిచేస్తుందని దీనికోసం ప్రజలు కంగారు పడాల్సిన అవసరం లేదని, ఇప్పటికే నాలుగు గ్యారెంటీ అమలు చేశారని, మిగిలిన సంక్షేమ పథకాలు కూడా అమలు చే స్తారన్నారు. కొంతమందికి గ్యాస్ కనెక్షన్ సబ్సిడీలు రావడం లేదని, కరెం ట్ బిల్లు సబ్సిడీ రావట్లేదని, అలాంటివి ఏమన్నా పొరపాట్లు ఉంటే అధికారులు చూడాలన్నారు. త్వరలో ప్ర భుత్వం తెల్ల రేషన్ కార్డులు మం జూరు చేయాలని, అసలైన నిరుపేదలకు, ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వాలని, కొత్త పెన్షన్ల కోసం అనేకమంది ఎదురు చూస్తున్నారని వీరందరికీ కొత్త పెన్షన్ విధానం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నా లేకున్నా పేద ప్రజల సంక్షేమం కోసం పార్టీ ఎల్లప్పుడు వారికి అండగా పనిచేస్తుందని అందు కోసం పార్టీని ఆదరించాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ మహి ళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్గ్యాల సుధాకర్, ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు తోట రమేష్ జక్కుల రాజబాబు, పట్టణ కార్యవర్గ సభ్యులు ఆదర్ల రాములు, దం డు గులబాబు, పెద్ద ఎత్తున, ప్రజలు హాజరయ్యారు.

# హామీలను అమలు చేయాలి

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి** ప్రభుత్వం ఆరు గ్యారంటీ హామీలను పూర్తిగా అమలు చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి సూచించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీని ఇంకా అమలుకు పదివేల కోట్ల అవసరం ఉన్నదని,వాటిని విడుదల చేసి రైతాంగాన్ని పూర్తి రుణమాఫీకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్‌లో ఇటీ వల మృతి చెందిన మాజీ ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రభాకర్ కుటుంబాన్ని సిపిఐ నాయకులు పరామర్శించారు.అనంతరం చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీ హామీలను అమలును వేగవంతం గా కృషి చేయాలని, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు, రేషన్ కార్డ్‌లను అందజే యాలని కోరారు. గడ్డం ప్రభాకర్ ఆరోగ్యంతో చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని తెలియజేసిన వారిలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్య దర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు ,జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండల కార్యదర్శి ఉట్కూరు రాములు, నాయకులు కర్రే లక్ష్మ ణ్, మనోహర్, పాల్గొన్నారు.

# ప్రజా చైతన్యానికి 'కళ'ఒక ఆయుధం

## సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/సూర్యాపేట:** ప్రజా చైతన్యానికి కళ ఒక ఆయుధం లాంటిదని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం బొమ్మగాని ధర్మ భిక్షం భవన్‌లో జరుగుతున్న తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా స్థాయి శిక్షణ శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా జరిగిన అన్ని ప్రజా ఉద్యమాల్లో కళాకారుల పాత్ర ఎంత మహోన్నతమైనదన్నారు. భారత స్వాతంత్ర సంగ్రామ చరిత్రలోను ఆ తరువాత జరిగిన ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో పాటు ఇటీవల జరిగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలోను కరువుల, కళాకారులు, రచయితలు పోషించిన పాత్ర అద్వీతీయమన్నా రు. నేడు రాజకీయాలకు మతం రంగు పూసి ఒక మ తాన్ని టార్గెట్ చేస్తూ మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీ య పబ్బం గడుపుకుంటున్నారని వారి నిజ స్వరూపా న్ని కళాకారులు బట్టబయలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కె శ్రీనివాస్, బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ప్రజా నాట్యమండలి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపనబోయిన వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు జంపాల మల్లయ్య, నాయకులు కె అప్పలయ్య, తొట్ల ప్రభాకర్, ఖమ్మంపాటి రాము, ఎడెల్లి శ్రీకాంత్, అరుణ, చెన్నకేశవులు, రవి, అంతయ్య పాల్గొన్నారు.

# మోకాళ్ళపై కార్మికుల రిలే దీక్షలు

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :** నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో మోకాళ్ళపై నిలబడి రిలే నిరాహార దీక్షలు చేసారు.మూడు రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తున్న అధికారులకు కనవిప్పు కలగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజనం ఎఐటియుసి యూనియన్ జిల్లా అధ్యక్షుడు భూక్య రమేష్ మాట్లాడుతూ వంట కార్మికులకు జనవరి నుండి కోడిగుడ్ల బిల్లులు ఇంకా చెల్లించలేదని 2000 వేతనం జూన్ నుండి ఇవ్వాలని, ప్రతి పాఠశాలలో వంట షెడ్లు వం ట పాత్రలు లేక ఇబ్బందులకు గురవుతున్నారు.ఇప్పటివరకు ఒక్క పాఠశాలకు కూడా వంట పాత్రలు అందలేదని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. సంబంధిత అధికారులు సకాలంలో కోడిగుడ్లు బిల్లు చెల్లించాలని, వేతనాలు సరైన సమయంలో అం దించాలన్నారు. తక్షణమే కార్మికులకు గుర్తింపు కార్డులు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, యూనిఫామ్ కూడా ఇవ్వాలన్నారు. ఇప్పటివరకు రాగి జావా బిల్లులు కోడి



గుడ్ల బిల్లులు వేతనాలు రాకపోవడంతో ఆర్డీవో కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షకు దిగినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనేపై డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం పరిష్కారం అయ్యేంత వరకు రిలే నిరాహార దీక్ష కంటిన్యూ చేస్తామని మీడియా ముఖంగా తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు,మొనవ్వ రజిత,భాగ్య చిట్యాల లక్ష్మి ,హంస మానస,ఉమా,ప్రమీల అన్ని మండల మధ్యాహ్న భోజన కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతనబొగ్గు గనులు రాకుంటే మనుగడకు ప్రమాదం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సింగరేణిలో నూతన బొగ్గు గనులు రాకుంటే సింగరేణి మనుగడ ప్రమాదకరమని, కొత్త బొగ్గు గనుల విషయంపై నవంబర్ 28న జరిగిన స్ట్రక్చర్ మీటింగ్లో చర్చించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. భూపాలపల్లి ఏరియా కేటికే 6 ఇంక్లైన్లో ఏఐటియుసి పిట్ సెక్రటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్ హాజరై మాట్లాడారు. బొగ్గు ఉత్పత్తి పెరగడానికి కార్మికులకు ఇన్సెంటివ్ విధానాన్ని అమలు చేసి ప్రోత్సాహక బహుమతులను అందజేయాలని కోరారు. సింగరేణిలో ఎంతో కాలం నుండి పెండింగ్లో ఉన్న టెక్నీషియన్లకు హెల్పర్లు ఇవ్వాలనే అంశంపై యాజమాన్యానికి వివరించామన్నారు. కార్మికులకు కల్తీ ఆహారాన్ని క్యాంటీన్ల ద్వారా అందజేసి వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న క్యాంటీన్ల కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి క్యాంటీన్ లను కార్మికులచే నిర్వహించాలని, కార్మికుల సొంతింటి కల, మారు పేర్లతో ఉన్న వన్ టైం సెటిల్మెంట్ కింద సరిచేయాలని కంపెనీలో ఖాళీగా ఉన్న పోస్టులను ఇంటర్నల్ ద్వారా మాత్రమే పూర్తిచేయాలని ప్లానింగ్ కమిటీలు చర్చించడం జరిగిందన్నారు. కార్మికుల పిల్లలకు పై చదువులలో రిజర్వేషన్ పై చర్చించామని, మరికొన్ని సమస్యలపై ఈనెలలో సింగరేణి చైర్మన్ ఆధ్వర్యంలో జరిగే స్ట్రక్చర్ మీటింగ్లో చర్చించి అమలు చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా చెప్పారు, అనంతరం గనులలో నెలకొన్న సమస్యలపై గని మేనేజర్ కు మెమోరండం ఇవ్వడం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామ్ చందర్, బ్రాంచ్ కమిటీ మెంబర్ నూకల చంద్రమౌళి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ హకీమ్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ లక్ష్మణ మూర్తి, అడిషనల్ ఫిట్ సెక్రటరీ గోవర్ధన్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు గణేష్, రాంబాబు, పిట్ కమిటీ అధ్యక్షుడు బ్రహ్మాచార, గుడి కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు షిఫ్ట్ ఇంచార్జిలు రాంబాబు, సిద్దయ్య, శ్రీధర్, మధు,సేఫ్టీ కమిటీ సభ్యులు నవీన్, చంద్రయ్య, మైన్స్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, సురేష్, పిడుగు సారయ్య, తుమ్మ మురళి, కాసెట్టి శ్రీను, ప్రభాకర్ రెడ్డి ఏఐటీయూసీ కార్యకర్తలు, కార్మిక సోదరులు పాల్గొన్నారు.

**అనేక సమస్యలపై చర్చించాం**

**ఉత్పత్తి పెరగడానికి ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలి**

**ఎఐటీయుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్**

# రైల్వే ప్రైవేటీకరణ వద్దు

## వృద్ధులకు రైల్వే టికెట్ రాయితీని పునరుద్ధరించాలి: ఎంపిలు



**న్యూఢిల్లీ :** భారతీయ రైల్వేను ప్రైవేటీకరణ చేయవద్దని, రైలు టికెట్‌లో వృద్ధులకు ఇచ్చే రాయితీని పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపక్ష పార్టీల సభ్యులు డిమాండ్ చేశారు. రైల్వే సవరణ బిల్లుపై లోక్‌సభలో బుధవారం జరిగిన చర్చలో ఎంపి నీరజ్ మౌర్య (సమాజ్‌వాదీ పార్టీ) పాల్గొంటూ ఈ బిల్లుపై చర్చించేందుకు అఖిలపక్ష కమిటీకి పంపించాల్సిందని అన్నారు. రైల్వే బోర్డు పనితీరు పర్యవేక్షణకు మార్గాలు పరిశీలించాలని, కోట్లాది మంది ప్రజలకు రైల్వే జీవరేఖలాంటిదని, రైల్వేలను ప్రైవేటీకరించవద్దని కోరారు. కాంగ్రెస్ సభ్యుడు మనోజ్‌కుమార్ మాట్లాడతూ రైల్వే ప్రైవేటీకరణకు అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ సభ్యుడు బాపీ హల్దార్ మాట్లాడతూ కొవిడ్ సమయంలో ఉపసంహరించుకున్న సీనియర్ సిటిజన్‌ల టికెట్ రాయితీని పునరుద్ధరించాలని కోరారు. రైల్వే సవరణ బిల్లు ఆమోదం పొందేందుకు ముందు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ ఈ బిల్లు ద్వారా భారతీయ రైల్వే సామర్థ్యం మరింత మెరుగుపడుతుందని చెప్పారు. భారతీయ రైల్వే బోర్డు చట్టం, 1950, రైల్వే చట్టం, 1989లో ప్రతిపాదనలు చేర్చేందుకు న్యాయపరమైన అంశాలను సరళతరం చేసేందుకు సవరణ బిల్లు ఉపకరిస్తుందన్నారు.

**ఏటా రైల్వే సబ్సిడీలకు రూ.57వేల కోట్లు**

వివిధ వర్గాల ప్రయాణికులకు టికెట్‌పై 46 శాతం రాయితీ చొప్పున భారతీయ రైల్వే ఏటా రూ.56,993 కోట్లు రాయితీ రూపంలో ఇస్తుందని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. లోకసభ బుధవారం సభ్యులు అడిగిన వి విధ ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ రూ.100 రైల్వే టికెట్‌పై రూ.54 మాత్రమే వసూలు చేస్తున్నామని, అంటే 46 శాతం రాయితీ అని తెలిపారు. రాపిడ్ రైల్ సర్వీస్ గురించి అడిగిన ప్రశ్న కు స్పందిస్తూ ఇప్పటికే నమో భారత్ రాపిడ్ రైలు ను అత్యంత వేగంగా భుజ్ నుంచి అహ్మదాబాద్ మధ్య ప్రయాణికుల సంతృప్త స్థాయిలో నడిపిస్తున్నట్లు వెల్లడించారు. ఈ రెండు స్టేషన్‌ల మధ్య 35 9 కిలోమీటర్‌లను నమో భారత్ రైలు 5:45 గం టలలో ప్రయాణిస్తుందని అధికారులు తెలిపారు.

**నెలాఖరుకు వెయ్యి జనరల్ కోచ్‌లు**

జనరల్ కోచ్ ప్రయాణికులకు సేవలను మెరుగుపరచటంపై ప్రధాని మోదీ దృష్టి సారించారని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెలాఖరుకు వెయ్యికి పైగా జనరల్ కోచ్‌లను రైల్వే నెట్‌వర్క్‌లో చేరుతాయని తెలిపారు. రానున్న రోజుల్లో పదివేల అదనపు జనరల్ కోచ్‌లను తయారు చేయనున్నట్లు తెలిపారు. సెకెంట్ ఎసి, థర్డ్ ఎసి కోచ్‌ల కంటే తమ దృష్టి జనరల్ కోచ్‌లపైనే ఎక్కువ ఉందని ప్రశ్నోత్తరాల సమయంలో చపాపరు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశ వ్యాపతగా 1,300 స్టేషన్‌లను పునరాభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో చాలా స్టేషన్‌లను రూ.700–రూ.800 కోట్లు, మరికొన్ని స్టేషన్‌లు రూ.100– రూ.200 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు.

# రైతులపై చర్చకు నిరాకరణ

## రాజ్యసభ నుంచి విపక్షాల వాకౌట్

**న్యూఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు, కనీస మద్దతు ధర పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం పట్ల నిరక్సన వ్యక్తం చేస్తూ రాజ్యసభ నుంచి కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీల ఎంపిలు బుధవారం వాకౌట్ చేశారు. రైతు సమస్యలపై చర్చించాలని ఇచ్చిన నోటీసులను రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ తిరస్కరించిన వెంటనే ప్రతిపక్ష ఎంపిలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వారిపై ధన్‌ఖడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నినాదాలు చేయడం, మొసలి కన్నీరు కార్చడం ద్వారా రైతుల ప్రయోజనం జరగదని అన్నారు. మీరు రాజకీయం చేస్తున్నారని, మీకు పరిష్కారం అక్కర్లేదని, రైతులు మీ చివరి ప్రాధాన్యత అంటూ ప్రతిపక్ష ఎంపిలను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీనిపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ నినాదాల జోరు పెంచారు. నినాదాల నడుమనే చైర్మన్ జీరోఅవర్‌ను ప్రారంభించారు. రైతుల సమస్యలపై ప్రతిపక్ష సభ్యులు ఏమాత్రం తగ్గకపోవడంతో, చివరకు కాంగ్రెస్ సభ్యుడు ప్రమోద్ తివారి మాట్లాడేందుకు ధన్‌ఖడ్ అవకాశం ఇచ్చారు. ఎంఎస్‌పి పెంచుతామని ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం నిలబెట్టుకోలేదని, దీంతో రైతులు తమ ఉద్యమాన్ని పునరుద్ధరించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మరికొందరు సభ్యులు మాట్లాడేందుకు ప్రయత్నించగా చైర్మన్ ధన్‌ఖడ్ తిరస్కరించారు. దీంతో కాంగ్రెస్, శివసేన(యుబిటి), ఎన్‌సిపి(ఎస్‌పి) తదితర ప్రతిపక్ష స భ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. అంతకుముం దు సభ ప్రారంభం కాగానే రైతుల అంశం, తమిళనాడులో



తుఫాను, అదానీ అవినీతి, సంభల్‌లో హింస అంశాలపై చర్చ చేపట్టాలని 267 నిబంధ న కింద ఇచ్చిన నోటీసులను చైర్మన్ తిరస్కరించా రు. ఇదిలా ఉండగా, డిసెంబర్ 2 నుంచి ప శ్చిమ ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన రైతులు ఢిల్లీ– నొ యిడా సరిహద్దుల్లో నిరసన కొనసాగిస్తున్నారు.

**చైనా గురించి ప్రశ్నలను నిరాకరించడాన్ని నిరసిస్తు...**

భారత – చైనా సంబంధాలపై కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ బుధవారం చేసిన ప్రకటన అనంతరం వివరణ కోరేందుకు అనుమతించకపోవడంతో ప్రతిపక్ష సభ్యులు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశాయి. ఇదే అంశంపై జైశంకర్ మంగళవారం నాడు లోక్‌సభలో ప్రకటన చేశారు. దాదాపు అదే ప్రకటనను బుధవారం రాజ్యసభలో చదివి వినిపించారు. భారత్ – చైనా ద్వైపాక్షిక సంబంధాల వృద్ధికి ముందుగా సరిహద్దులో శాంతి, స్థిరత్వం అవసరమని జైశంకర్ అన్నారు. ఇరు వైపు ఉద్రిక్తతల తగ్గింపుపై, సరిహద్దు ప్రాంతాలలో సమర్థవంతమైన కార్యకలాపాల నిర్వహనై రాబోయో రోజుల్లో ఉభయ పక్షాల మధ్య చర్చలు జరుగుతాయన్నారు. భారత దేశం అన్ని సందర్భాలలో మూడు కీలక సూత్రాల విషయంలో స్పష్టంగా ఉందని, అందులో మొదటిది ఉభయ పక్షాలు వాస్తవాధీన రేఖ (ఎల్‌ఎసి)ను కచ్చితంగా గౌరవించాలని, రెండవది ఏ పక్షం కూడా ఏకపక్షంగా యథాతథ స్థితిని మార్చే ప్రయత్నం చేయవద్దని, మూడవది గతంలో చేసుకున్న ఒప్పందాలు, అవగాహణలు పూర్తి స్థాయిలో సంపూర్ణంగా పాటించాలని వివరించారు. బలగాల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిందని, మిగతా అంశాలపై చర్చల ప్రారంభమవుతాయని తాము ఆశిస్తున్నామని, తాము ఇప్పటికే ఎజెండాను ముందుంచామని జైశంకర్ చెప్పారు. మంత్రి ప్రకటన అనంతరం ప్రతిపక్ష సభ్యులు వివరణ అడిగేందుకు అనుమతించాలని కోరగా, రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడ్ తిరస్కరించారు. ప్రకటనలు చేసే సమయంలో ప్రశ్నలు అడకూడదని నిబంధనలలో ఉన్నదని ఆయన అన్నారు. వివరణ అడిగేందుకు తిరస్కరించడంతో ప్రతిపక్ష సభ్యులు నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.

# గిగ్ వర్కర్‌లకు చట్టం చేయాలి : కాంగ్రెస్

**న్యూఢిల్లీ :** గిగ్ వర్కర్‌లకు న్యాయమైన వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక ప్రయోజనాలు కల్పిస్తూ చట్టాన్ని తీసుకురావాలని కాంగ్రెస్ ఎంపి మాణిక్కం ఠాగూర్ కోరారు. లోక్‌సభ జీరోఅవర్‌లో బుధవారం నాడు ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. గిగ్ ఎకానమి వర్కర్‌ల బాధలు వర్ణణాతీతమని, వారి అంశాన్ని కార్మిక అంశంగా కాకుండా మానవ హక్కుల అంశంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. గిగ్ వర్కర్‌లు ప్రత్యేకించి అమెజాన్ ఇండియా వేర్ హౌజ్ సిబ్బంది, డిలీవరీ చేసే వారు సరైన వేతనాలు, పని చేసే పరిస్థితులు లేవని నిరసనలు నిర్వహించారని తెలిపారు. సుదీర్ఘ పని గంటలు, తీవ్రమైన ఒత్తిడి మధ్య నెలంతా పని చేసిన వారికి కేవలం రూ.10వేల లోపే వస్తాయన్నారు. తాము పిఎఫ్, బీమా కల్పిస్తున్నామని అమెజాన్ చెబుతున్నపటికీ, ఆ వాగ్దానం వాస్తవ దూరంగా ఉన్నదని విమర్శించారు. బ్లాక్ ఫ్రైడే రోజు జరుగుతున్న నిరసన దేశంలోని అసమానతలు, దోపిడీని ఎత్తి చూపుతున్నాయన్నారు. తక్షణమే వారికి న్యాయమైన వేతనం, ఉద్యగ భద్రతకు చట్టాని తీసుకురావాలి మాణిక్కం ఠాగూర్ కోరారు.

**పని గంటలను కచ్చితంగా అమలు చేయాలి : శశిథరూర్**

పని గంటలకు సంబంధించిన చట్టాలను కఠినంగా అమలయ్యేలా చూడాలని కేంద్ర కార్మిక, ఉద్యోగ శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయాకు కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ విజ్ఞప్తి చేశారు. ''పని– జీవితం మధ్య సంతులతను ప్రోత్సహించే తక్షణ అవసరం ఉన్నదని, ఇలాంటి సమతుల్యత, సరైన మానవ పని పరిస్థితులు లేకపోవడంతో ప్రముఖ అకౌంటింగ్ కంపెనీలో పని చేస్తున్న యువ సిఏ అన్నా సెబాస్టియన్, దేశంలో వివిధప్రాంతాలలో ఇతర వృత్తి నిపుణులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను అన్నా సెబాస్టియన్ తల్లిదండ్రులను కలిసానని, ఏ తల్లిదండ్రుల తమలాగా బాధపడకూడదని అన్నట్లు తెలిపారు. ఇలాంటి విషాధాలు వ్యవస్థాగత వైఫల్యాలను ప్రతిబింబిస్తున్నదని, దేశ అభివృద్ధికి పాటు పడుతున్న మన నిపుణుల మంచి చెడులను పరిరక్షించాల్సిన అవసరం ఉన్నదన్నారు.పనిగంటల చట్టాలను కఠినంగా అమలు చేయడం ప్రాధాన్యతగా తీసుకోవాలని థరూర్ అన్నారు.

# ఇండియా కూటమి నాయకులు నిరసన

**న్యూఢిల్లీ :** అదానీ నేరారోపణ అంశంపై ఇండియా కూటమికి చెందిన పలువురు నాయకులు బుధవారం పార్లమెంటు ఆవరణలో నిరసన తెలిపారు. ఈ అంశంపై సంయుక్త పార్లమెంటరీ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, ఆప్, ఆర్‌జెడి, శివసేన (యుబిటి), డిఎంకె, వామపక్ష పార్టీల ఎంపిలు తమ డిమాండ్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ పార్లమెంట్ మకర ద్వారం వద్ద 'మోదీ–అదానీ ఒక్కటే' అనే బ్యానర్‌ను ప్రదర్శించారు. విపక్షాల నిరసనకు టిఎంసి దూరంగా ఉంది. అయితే ఉత్తరప్రదేశ్‌లోని హింసాకాండకు గురైన సంభాల్ జిల్లాకు ఉదయం కాంగ్రెస్ ప్రతినిధి బృందంతో కలిసి వెళ్లడంతో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నిరసనలో పాల్గొనలేదు. పార్లమెంటు గేట్ల ముందు నిరసనలు చేయవద్దని లోక్‌సభ సెక్రెటేరియట్ మంగళవారం ఒక సలహాను జారీ చేసింది, అలాంటి చర్యలు వారి భద్రత మరియు రక్షణపై ప్రభావం చూపుతుందని పేర్కొంది. అయితే మంగళవారం అదే స్థలంలో విపక్ష ఎంపిలు నిరసన చేపట్టారు. లంచం, మోసం ఆరోపణలపై అదానీ గ్రూప్ చైర్‌పర్సన్ గౌతమ్ అదానీ, ఇతర కంపెనీ అధికారులపై యుఎస్ ప్రాసిక్యూటర్లు చేసిన నేరారోపణ తర్వాత కాంగ్రెస్, మరి కొన్ని ప్రతిపక్షాలు సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) విచారణను డిమాండ్ చేస్తున్నాయి.

# అలీగఢ్ పోలీసుల అదుపులో..బికెయు నేత

## గ్రేటర్ నోయిడాలోని రైతునేతల ఆందోళనలో పాల్గొనకుండా అడ్డుకున్న పోలీసులు అధికారులు ధోరణి మానకుంటే రైతుల ఆందోళన తీవ్రతరం చేస్తామని రైతునేత హెచ్చరిక

**అలీఘడ్ (యుపి) :** దేశ రాజధాని ఢిల్లీనోయిడాలో రైతుల ఆందోళన రోజురోజుకూ మలుపులు తిరుగుతోంది. రైతు నేతల సమావేశంలో పాల్గొనేందుకు గ్రేటర్ నోయిడాకు వెళుతున్న భారతీయ కిసాన్ యూనియన్ (బికెయు) నేత రాకేష్ టికాయత్‌ను బుధవారం అలీఘడ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని ఒక పోలీస్ అధికారి వెల్లడించారు. భారతీయ కిసాన్ యూనియన్ ప్రభావితం చేసే అధికార ప్రతినిధి సహా ఆయన ముఖ్య అనుచరులు యుమునా ఎక్స్‌ప్రెస్ వే వైపునకు వెళ్లకుండా ఆపిన



తర్వాత వారిని తప్పల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలీఘడ్ పోలీస్ స్టేషన్ అధికార ప్రతినిధి ఒకరిని ఈ విషయమై సంప్రదించగా టికాయత్‌ను అదుపులోకి తీసుకున్నాం కానీ అరెస్ట్ చేయలేదని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా టికాయత్ విలేకరులతో మాట్లాడుతూ పోలీసులు గౌతమ్‌బుద్ధనగర్ నుంచి రైతులను నోయిడాకు వెళ్లకుండా వారిని వారి ఇళ్లల్లోనే నిర్బంధించి ఆందోళనలో పాల్గొనకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. మమ్ములను ఎంతకాలం నిర్బంధిస్తారు? మమ్ములను లోపల ఉంచి తాళం వేస్తే, అప్పుడు మీరు ఎవరితో చర్చలు జరుపుతారని టికాయత్ ప్రశ్నించారు. అధికారులు ఇదే ధోరణిని అనుసరిస్తే, రైతుల ఉద్యమం మరింత ఉధృతం చేయడాన్ని మీరు చూడక తప్పదని ఆయన హెచ్చరించారు. భారతీయ కిసాన్ యూనియన్ ఆ పార్టీ చీఫ్ నరేష్ టికాయత్ నాయకత్వం కింద ముజఫర్‌నగర్ సిసౌలీ గ్రామంలో ఉన్న కిసాన్‌భవన్‌లో మంగళవారం నాడు ఒక అత్యవసర సమావేశాన్ని నిర్వహించింది. భూపరిహారం, ఇతర డిమాండ్లపై నోయిడాలో, గ్రేటర్ నోయిడాలో ఆందోళన చేస్తున్న రైతుల సమస్యలను పరిష్కరించేందుకు తమ మద్దతును పొడిగిస్తూ తీర్మానం చేశారు. బుధవారం నాడు ఉత్తరప్రదేశ్ పశ్చిమ జిల్లాలకు చెందిన బికెయు కార్యకర్తలు, సభ్యులు అందరూ గ్రేటర్ నోయిడాలోని జీరో పాయింట్ వద్దకు తరలిరావాలని పిలుపునిచ్చింది. పశ్చిమ ఉత్తర ప్రదేశ్ జిల్లాలకు చెందిన గ్రామాల ప్రజలు గతంలో రాష్ట్ర ప్రభుత్వం తమ భూముల భూసేకరణ జరిపినప్పుడు భూపరిహారం, ఇతర ప్రయోజనాలను డిమాండ్ చేస్తూ అధికారయంత్రాంగం, స్థానిక అధికారులకు వ్యతిరేకంగా నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. అయితే గౌతమ్ బుద్ధ్ నగర్ పోలీసులు మంగళవారంనాడు ఆందోళన చేస్తున్న వందలాది నిరసనకారులను అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేయబడిన వారిలో మహిళలు, వృద్ధులు కూడా ఉన్నారు. అయితే వారిని బుధవారంనాడు విడుదల చేసినట్లు పోలీస్ కమిషనర్ లక్ష్మీ సింగ్ చెప్పారు.



# పదవీ విరమణ వయసు మార్చే ప్రతిపాదన లేదు

**న్యూఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసును మార్చే ప్రతిపాదన ఏదీ తమ పరిశీలనలో లేదని కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. పదవీ విరమణ వయసు మార్పు అంశంపై ఊహాగానాలు వస్తున్న వేళ ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. లోక్‌సభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో ఈ విషయాన్ని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రస్తుతం 60 ఏళ్లు నిండిన తర్వాత పదవీ విరమణ చేస్తున్న విషయం తెలిసిందే. యువతకు ఉపాధి కల్పించే విధానాలు, కార్యక్రమాలను రూపొందించడంలో ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తోందని మంత్రి తెలిపారు. ఖాళీగా ఉన్న పోస్టులను సమయానుకూలంగా భర్తీ చేయాలని కేంద్ర ప్రభుత్వంలోని మంత్రిత్వ శాఖలు, విభాగాలను ఎప్పటికప్పుడు ఆదేశిస్తున్నామన్నారు. రోజ్‌గార్ మేళాల ద్వారా అన్ని కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, స్వయంప్రతిపత్తి సంస్థలు, విద్యా, ఆరోగ్య రంగాల్లోని సంస్థల్లో మిషన్ మోడ్‌లో ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఎస్‌ఎడి నేత బాదల్‌పై ఉగ్రవాది కాల్పులు

## నిందితుడు నరైన్‌సింగ్‌ను గుర్తించిన పోలీస్‌అధికారి అడ్డుకోవడంతో తప్పిన ప్రాణాపాయం

### అరెస్ట్ చేసి తుపాకీని స్వాధీనం చేసుకున్న పోలీసులు

**అమృత్‌సర్ :** పంజాబ్ రాష్ట్రం అమృత్‌సర్‌లో ఉన్న ప్రఖ్యాత స్వర్ణదేవాలయంలో కాల్పులు జరగడంతో యావత్ దేశ ం ఉలిక్కిపడింది. పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి, శిరోమణి అకాలీదళ్ నేత సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ స్వర్ణదేవాలయంలో సేవాదార్‌గా శిక్ష అనుభవిస్తున్న సమయంలో ఈ కాల్పుల ఘటన చోటుచేసుకోవడం సంచలనం సృష్టించింది. సిక్కు ప్రయెజనాల కోసం పనిచేసే శిరోమణి అకాలీదళ్ పార్టీ సుఖ్‌బీర్‌సింగ్ బాదల్‌ను అధ్యక్షపదవి నుంచి వీడమని ఆదేశించడం, సిక్కులకు ద్రోహం చేసిన వ్యక్తి (తంఖయ్య)గా ఆయన్ను ప్రకటించిన నేపథ్యంలో బాదల్ సేవాదార్‌గా శిక్షను పొందుతున్నారు. ఈ క్రమంలో స్వర్ణదేవాలయం వద్ద 'సేవాదార్' విధులు నిర్వర్తిస్తున్న పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, శిరోమణి అకాలీదళ్ (ఎస్‌ఎడి) నాయకుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై బుధవారం మాజీ ఉగ్రవాది ఒకరు తుపాకీతో కాల్పులు జరిపారు. అక్కడే ఉన్న పోలీసులు నిందితుడిని వెంటనే అరెస్ట్ చేశారు. కాగా, బాదల్ వెనక సాధారణ దుస్తులలో నిలబడి ఉన్న ఒక పోలీస్ అతడి చేయి పట్టుకుని బలవంతంగా లాగడంతో బులెట్ పైభాగం నుంచి వెళ్లి గోడకు తగిలింది. దీంతో బాదల్ గాయాలు కాకుండా తుపాకీ కాల్పుల నుంచి తప్పించుకోగలిగాడు. సిక్కుల పుణ్యక్షేత్రమైన స్వర్ణదేవాలయం వద్ద బయట గుమిగూడిన మీడియాప్రతినిధుల కెమెరాలలో అతడి దాడికి సంబంధించిన దృశ్యాలు రికార్డు అయ్యాయి. 2007 సంవత్సరం నుంచి 2017వరకు పంజాబ్‌లోని శిరోమణి అకాలీదళ్ ప్రభుత్వం చేసిన తప్పుల కోసం సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ రెండవరోజైన బుధవారం నాడు స్వర్ణదేవాలయం వద్ద ప్రాయశ్చిత్తం చేసుకునే పనిలో నిమగ్నం అయ్యాడు. అయితే టెలివిజన్ ఫుటేజీలో షూటర్ సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ నెమ్మదిగా



నడుచుకుంటూ వస్తున్న సమయంలో ఎడమకాలుకు గాయమైన సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ వీల్ చైర్‌లో కూర్చుని ఉన్నాడు. అకస్మాత్తుగా మాజీ ఉగ్రవాది తన జేబులో నుంచి రివాల్వర్ తీస్తున్నది గమనించిన ఒక పోలీస్ వెంటనే అతడిని అడ్డుకునేందుకు అతడి చేతులను గట్టిగా పట్టుకుని లాగివేశాడు. ఈ క్రమంలో బుల్లెట్ అదుపుతప్పి గోడకు తగిలింది. దీంతో బాదల్ ఈ ప్రమాదం నుంచి తప్పించుకోగలిగాడు. ఈ విషయాన్ని గమనించి అక్కడికి వెంటనే చేరుకున్న శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ (ఎస్‌జిపిసి) టాస్క్‌ఫోర్స్ సభ్యులు కూడా జోక్యం చేసుకున్నారు. బాదల్‌కు 'జెడ్ ప్లస్' కేటగిరీ సెక్యూరిటీ ఉన్నది. కాగా తుపాకీతో సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై కాల్పులు జరిపిన నిందిదుతుడిని డేరా బాబా నానక్ నివాసి నరైన్ సింగ్ చౌరాగా పోలీసులు గుర్తించారు. అమృత్‌సర్ పోలీస్ కమిషనర్ గుర్‌ప్రీత్‌సింగ్ భుల్లార్ మాట్లాడుతూ బాదల్‌పై దాడి సంఘటనతో పోలీసుల వెంటనే అప్రమత్తమయ్యారని చెప్పారు. చౌరాను మొదట గుర్తించిన ఒక పోలీస్ అధికారి అతడి నేరచరిత్ర కలిగిన వ్యక్తిగానే కాకుండా మాజీ ఉగ్రవాది అని గుర్తించాడు. అతడు తన తుపాకీని బయటకు తీస్తుండగా గుర్తించి వెంటనే అతడి చేతులను గట్టిగా పట్టుకుని బయటకు గుంజివేయడంతో బులెట్ ఎస్‌ఎడి నేత బాదల్ తల పై భాగం నుంచి వెళ్లడంతో ప్రమాదం తప్పిందని పోలీస్ కమిషనర్ గుర్‌ప్రీత్ సింగ్ భుల్లార్ చెప్పారు. నరైన్ సింగ్ చౌరాను అరెస్ట్ చేసి, అతడిపైన ఎఫ్‌ఐఆర్ నమోదు చేశామని, దాడికి ఉపయోగించిన తుపాకీని అతడి నుంచి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసు విచారణను అన్ని కోణాలలో లోతుగా దర్యాప్తు చేస్తున్నామని భుల్లార్ వివరించారు. నిందితుడు నరైన్ సింగ్ చౌరా ఒంటరిగానే స్వర్ణ దేవాలయం వద్దకు వెళ్లి దాడికి పాల్పడటం వెనక ఉద్దేశం ఏమిటనే దానిపై విచారణ చేస్తున్నామన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ స్వర్ణ దేవాలయం వద్ద భద్రత మోహరింపు సరిపోను ఉన్నదని , మతపరమైన మనోభావాల దృష్ట్యా వారి శరీరం అంతటినీ గట్టిగా తడిమిచూడటం (ఫ్రిస్కింగ్) సాధ్యం కాలేదని చెప్పారు. ఒక అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ సహా దాదాపు 175మంది పోలీస్ సిబ్బందిని స్వర్ణదేవాలయం వద్ద మోహరింపజేశామని వివరించారు. అకల్‌తఖ్త్ చేత ప్రకటించబడిన మతపరమైన శిక్షను పొందుతున్న సుఖ్‌దీర్ సింగ్ ప్రాయశ్చిత్త శిక్షను పొందిన తర్వాత అతడి చుట్టూ భద్రతా వలయం ఏర్పాటు చేశారు. తొలుత బాదల్ నీలిరంగు సేవాదర్ ధరించి ఈటెను చేతబూని స్వర్ణదేవాలయం ప్రవేశం వద్ద కూర్చున్నారు. అతడు తప్పులు చేసినట్టు సంకేతంగా ఆయన మెడచుట్టూ ఒక బోర్డును వేలాడదీశారు. ఆయన తన సతీమణి హర్‌ప్రీత్‌సింగ్ కౌర్‌తో సహా వంటపాత్రలు, బూట్లను శుభ్రం చేసి శిక్షను అనుభవించాడు. బాదల్ తన తప్పులకు ప్రాయశ్చిత్తం చేసుకునే క్రమంలో ఈ కాల్పుల సంఘటన చోటుచేసుకుంది.

# సిఏపిఎఫ్‌లో లక్షకుపైగా ఉద్యోగాలు ఖాళీ



**న్యూఢిల్లీ :** కేంద్ర సాయుధ బలగాలు (సిఏపిఎఫ్), అసోం రైఫిల్స్ (ఎఆర్)లో లక్షకు పైనే ఉద్యోగ ఖాళీలు ఉన్నట్లు కేంద్రం వెల్లడించింది. గత ఐదేళ్లలో 71,231 పోస్టులు భర్తీ చేసినట్లు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానంద రాయ్ రాజ్యసభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. వీటిలో చాలా వరకు పదవీ విరమణ, రాజీనామాలు, పదోన్నతులు, మరణాలు, కొత్త బెటాలియన్ ఏర్పాటు, కొత్త పోస్టులను సృష్టించడం వంటి కారణాల వల్ల ఏర్పడిన ఖాళీలేనన్నారు. రాజ్యసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అక్టోబర్ 30 నాటికి సిఏపిఎఫ్, ఎఆర్‌లో మొత్తంగా 1,00,204 పోస్టులు ఖాళీగా ఉండగా.. అత్యధికంగా సిఆర్‌పిఎఫ్‌లో 33,730, సిఐఎస్‌ఎఫ్‌లో 31,782, బిఎస్‌ఎఫ్‌లో 12,808, ఐటిబిపిలో 9,861, ఎస్‌ఎస్‌బిలో 8,646, అసోం రైఫిల్స్‌లో 3377 చొప్పున పోస్టులు ఖాళీగా ఉన్నాయి. యుపిఎస్‌సి, ఎస్‌ఎస్‌సి ద్వారా ఈ ఖాళీలను త్వరితగతిన భర్తీ చేసేందుకు మంత్రిత్వశాఖ చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ నియామక ప్రక్రియను వేగవంతం చేసేందుకు వైద్య పరీక్షలకు సంబంధించి సమయాన్ని తగ్గించడం, కానిస్టేబుల్ జిడి కోసం షార్ట్ లిస్ట్ అయిన అభ్యర్థుల కటాఫ్ మార్కులను తగ్గించడం వంటి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు, కేంద్ర సాయుధ బలగాల్లో పనిచేసే సిబ్బంది శ్రేయస్సుకు కేంద్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇస్తోందని మరో ప్రశ్నకు సమాధానంగా మంత్రి పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సిఏపిఎఫ్ సిబ్బంది జీవిత సమతుల్యతను మెరుగుపరిచేలా ఏడాదిలో 100 రోజులు వారంతా కుటుంబంతో గడిపేలా మంత్రిత్వశాఖ నిరంతరం కృషిచేస్తోందని తెలిపారు. 2020 నుంచి 2024 అక్టోబర్ వరకు 42,797 మంది సిఏపిఎఫ్, ఎఆర్ సిబ్బంది 100 రోజుల సెలవులు పొందారని గణాంకాలను పేర్కొన్నారు.

# 'రాజకీయ ప్రేరేపితం' కోసమే లోకాయుక్త పోలీసులకు 'ఇడి' సమాచారం

## కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపణ

**మాండ్యా (కర్నాటక) :** కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై ఘాటైన విమర్శలు చేశారు. మైసూరు నగర అభివృద్ధి సంస్థ (ముడా) స్థల కేటాయింపు కేసుకు సంబంధించి రాష్ట్ర లోకాయుక్త పోలీసులకు ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అందించిన సమాచారం 'రాజకీయ ప్రేరేపితం' అని ఆరోపించారు. ఇడి సమాచారం లోకాయుక్త పోలీసులను, కోర్టు ను ప్రభావితం చేసేందుకే అని అన్నారు. ఈ కేసును దర్యాప్తు చేసే అధికారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఎంతమాత్రం లేదని సిద్ధరామయ్య పదేపదే నొక్కిచెప్పారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన సతీమణి పార్వతి బిఎంకు మైసూరు నగర అభివృద్ధి సంస్థ చట్టవిరుద్ధంగా 14స్థలాలను కేటాయించిందనే ఆరోపణలను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. 'ఇది రాజకీయ ప్రేరేపితమైంది. రేపు సింగిల్ జడ్జి బెంచ్ ఆర్డర్‌పైన మా 'రిట్ అప్పీల్ (హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ముందుకు) రాబోతున్నది. వారు దానికి ముందుగానే



చేసి ఉంటే దాని అర్థం ఏమిటి?. అన్నింటిలో మొదటిది దర్యాప్తు చేయడానికి ఇడికి ఎలాంటి అ ధికారాలు లేవు. రెండవది వారు కోర్టును ప్రభావితం చేయడానికే ఇలా చేశారు' అని ఆయన ఇడి లోకాయుక్తకు లేఖ రాసిన విషయాన్ని ప్రశ్నించిన విలేకరులకు ఈవిధమైన సమాధానమిచ్చారు. విలేకరులతో మాట్లాడుతూ లోకాయుక్త విచారణ జరుపుతోందని, నివేదిక సమర్పించాల్సి ఉంటుందని, తమపై ప్రభావం చూపేందుకు, పక్షపాతం సృష్టించేందుకు ఇలా చేశారని , ఇది రాజకీయ దురుద్దేశంతో జరిగిందని సిద్ధరామయ్య ఆరోపించారు.

# దక్షిణ కొరియా అతలాకుతలం: మార్షల్ లా రద్దు

## యూన్ స్వయంకృతాపరాధం : ఇక రాజీనామా!

### పార్లమెంటులో మహాభియోగ తీర్మాన ప్రతిపాదన



**సియోల్ :** దక్షిణ కొరియాలో రాజకీయ పరిస్థితులు ఒక్కరోజు వ్యవధిలోనే తలక్రిందులయ్యాయి. దేశంలో మార్షల్ లా విధిస్తున్నట్లు చేసిన ప్రకటనను ఆరు గంటల స్వల్పవ్యవధిలోనే వెనక్కు తీసుకున్నప్పటికీ దేశాధ్యక్షుడు యూన్ సుక్ యోల్ (64) తాను తీసుకున్న గోతిలో తానే పడ్డట్టయింది. 40 సంవత్సరాల తర్వాత దేశంలో మళ్లీ ఇలాంటి ప్రకటన చేయడం ఇదే మొదటిసారి. కానీ ఇప్పుడు ఆయన అధ్యక్ష పదవికే ఎసరు వచ్చింది. ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారు. యూన్ రాజీనామా చేయాలని ప్రతిపక్షం, ప్రజలు డిమాండ్ చేశారు. పదవికి రాజీనామా చేసేవరకూ దేశంలో సార్వత్రిక సమ్మె చేస్తామని ప్రధాన కార్మికసంఘాలు ప్రకటించాయి. యూన్ ప్రకటన చేసిన వెంటనే పెద్దసంఖ్యలో చట్టసభ సభ్యులు పార్లమెంటు భవనంలోకి దూసుకువెళ్లారు. సమావేశం జరిపారు. యూన్ స్వపక్షం పీపుల్స్ పవర్‌పార్టీ నాయకుడు హాన్ కూడా యూన్ చర్యకు వివరణ ఇవ్వాలని కోరారు. కేవలం యుద్ధ సమయాల్లో, అలాంటి పరిస్థితుల్లోనే దేశంలో మార్షల్ లా విధించడానికి వీలుపడుతుంది. స్వచ్ఛందంగా తన పదవికి రాజీనామా చేసేందుకు యూన్ ఉద్యుక్తుడవుతున్నట్లు కడపటి వార్తల సమాచారం. ఆయన స్థానంలో హాన్ డుక్ సూ అధ్యక్ష బాధ్యతలు చేపడతారు. యూన్ తర్వాత ప్రభుత్వంలో రెండోస్థానంలో ఉన్న ప్రధానమంత్రి హాన్ డక్ సూ అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు పూర్తి అర్హుడు. ప్రతిపక్షాలు ఆయనపై పార్లమెంటులో మహాభియోగ(రాజ్యాంగ నేరారోపణ) తీర్మానం ప్రవేశపెట్టాయి. తీర్మానం ప్రతిని స్పీకర్‌కు సమర్పించాయి. యూన్‌పై పార్లమెంటులో మహాభియోగం చేయాలంటే కనీసం 200 మంది ఎంపీల మద్దతు ఉండాలి. ప్రతిపక్ష లిబరల్ డెమోక్రటిక్‌పార్టీతోసహా ఇతరపార్టీలకు అంతకంటే ఎక్కువగా 300మంది ఎంపీల బలం ఉంది. అందువల్ల ఆయనపై మహాభియోగం, ఆయన రాజీనామా తప్పదు. మహాభియోగం ద్వారా అధ్యక్షుణ్ణి పదవినుండి తొలగించాలంటే దేశ అత్యున్నత న్యాయస్థానంలో ఉన్న మొత్తం తొమ్మిదిమంది న్యాయమూర్తులలో ఆరుగురు న్యాయమూర్తులు ఈ మహాభియోగ తీర్మానానికి మద్దతు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ న్యాయస్థానంలో ముగ్గురు పదవీ విరమణ చేయడంతో ప్రస్తుతం ఆరుగురు న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. ఈలోపు స్వయంగా తానే రాజీనామా సమర్పించాలని యూన్ ఆలోచిస్తున్నారు. మితవాద పీపుల్స్ పవర్ పార్టీ నాయకుడు యూన్ 2022 మే నెలలో ఎన్నికల్లో గెలిచి అధ్యక్షపదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ ఘటనతో అమెరికా, యూరప్‌దేశాలు దిగ్భ్రాంతి చెందాయి. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నాయి. అధ్యక్షుడు యూన్ మంత్రివర్గంలో ఉన్న రక్షణమంత్రి కిమ్ యోంగ్ హ్యూన్ సహా ఇతర మంత్రివర్గ సహచరులు, ఆయన సీనియర్ సలహాదారులు, కార్యదర్శులు కూడా రాజీనామాకు సిద్ధపడుతున్నారు. ప్రజలు కూడా ఆయన మొత్తం టీమ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఆయనకున్న కమ్యూనిస్టు వ్యతిరేకత, భయంతో చేసిన మార్షల్ లా ప్రకటన స్వయంకృతాపరాధంగా మారింది. పార్లమెంటు ఆగ్రహం, ప్రజల ఒత్తిడికి యూన్ తలొగ్గక తప్పలేదు. ఉత్తరికొరియా అనుకూల శక్తులను అణచివేసేందుకే దేశంలో ఎమర్జెన్సీ మార్షలా విధిస్తున్నట్లు మంగళవారం అర్థరాత్రి దాటిన తర్వాత యూన్ ప్రకటన చేశారు. దీంతో పార్లమెంటులో మంచి బలం ఉన్న ప్రధానప్రతిపక్షం డెమోక్రటిక్‌పార్టీ ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. దీంతో తక్షణం బుధవారం తెల్లారుజామునాటికి పూర్తయిన పార్లమెంటు సమావేశంలో మార్షల్ లా నిర్ణయానికి వ్యతిరేకంగా 190 మంది ఓటు వేశారు. అనుకూలంగా ఒక్కరు కూడా ఓటు వేయలేదు. స్వపక్షం కూడా ఆయన నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. ''అధ్యక్షుడు యూన్ మార్షల్ లా ప్రకటనతో రాజ్యాంగాన్ని చాలా స్పష్టంగా ఉల్లంఘించారు. ఆ ప్రకటనకు కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదు'' అని ప్రతిపక్ష డెమోక్రటిక్‌పార్టీ ఒక ప్రకటనలో తెలియజేసింది.

ప్రజాపక్షం
PRAJAPAKSHAM
గురువారం, డిసెంబరు 05

# రైతులపై మళ్లీ నిర్బంధమేనా?

మూడేళ్లయినా, ప్రధాని నరేంద్రమోదీ రైతులకిచ్చిన వాగ్దానాలు నెరవేర్చనందున దేశవ్యాప్తంగా రైతులు అసంతృప్తి, ఆవేదనతో రగిలిపోతున్నారు. మూడోపర్యాయం ఆందోళనకు సన్నద్ధమవుతున్నారు. డిసెంబర్ 6వ తేదీ ఢిల్లీలో ప్రదర్శనకు పిలుపు ఇచ్చాయి రైతు సంఘాలు – (సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం–నాన్ పొలిటికల్) కిసాన్ మజ్దూర్ మోర్చా (కెఎంఎం). తమ పంటలకు కనీస మద్దతు ధరకు (ఎంఎస్‌పి) లీగల్ గ్యారంటీ, ఇతర డిమాండ్‌లతో రైతులు ఇప్పటికే పంజాబ్–హర్యానా సరిహద్దుల్లోని శంభు, ఖనారి పాయింట్లవద్ద శిబిరాలు నిర్మించుకుని నిరసన తెలియజేస్తున్నారు. ఢిల్లీ ప్రదర్శనకోసం ముందుగా ఢిల్లీ సరిహద్దులకు చేరుకున్న రైతు బృందాలను పెద్దఎత్తున మోహరించిన భద్రతాదళాలు నిరోధించాయి. రైతులు పలు అంచెల బ్యారికేడ్లను తోసుకుంటూ ముందుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇదిలావుండగా, ఢిల్లీలో దళిత్ ప్రేరణ్ స్థల్ వద్ద ధర్నా చేస్తున్న 160మంది రైతులను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. భారతీయ కిసాన్ పరిషత్ అధ్యక్షుడు సుఖ్‌బీర్ ఖలీఫా, పవన్ ఖతానా తదితర నాయకులు వారిలో ఉన్నారు. ఎస్‌కెఎం పిలుపుతో ఉత్తరప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు ఢిల్లీ బయలుదేరారు. రైతుల ఆందోళనతో నోయిడా తదితర రహదారుల్లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే ప్రభుత్వం తమకు అలవాటైన నిర్బంధ చర్యలతో రైతులు ఢిల్లీలోకి రాకుండా అడ్డుకోవటానికే ప్రాధాన్యత ఇస్తున్నట్లు విదితమవుతున్నది.

రైతు మహోద్యమంలో ఇది మూడవ తరంగం. మోదీ ప్రభుత్వం మూడు వివాదాస్పద వ్యవసాయ బిల్లులకు పార్లమెంటు ఆమోదం పొందటంతో 200లకు పైగా రైతు సంఘాలు ఐక్యవేదికగా ఏర్పడి 2020 ఆగస్టులో తొలిసారి ఆందోళన ప్రారంభించాయి. రైతు, వ్యవసాయ కార్మికసంఘాలు వివిధ రాష్ట్రాల్లో ఎక్కడికక్కడ ఆ చట్టాలకు వ్యతిరేకంగా ఆందోళన చేయగా, ఢిల్లీకి దగ్గర్లోని పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్ రైతులు నవంబర్ 26న ఢిల్లీ ప్రదర్శనకు బయలు దేరగా భద్రతాదళాలు సరిహద్దు పాయింట్లలో వారిని నిలువరించాయి, నిర్బంధం ప్రయోగించాయి. రైతులు ఆ పాయింట్లలోనే క్యాంపులు ఏర్పాటు చేసుకుని సుదీర్ఘ కాలంపాటు నిర్వహించిన నిరసన చరిత్రాత్మకం. సుమారు 750మంది రైతులు అశువులు బాశారు. పంటల ఎంఎస్‌పికి లీగల్ గ్యారంటీ సహా రైతుల కోర్కెలను పరిశీలిస్తామని ప్రధాని హామీ ఇచ్చిన దరిమిలా డిసెంబర్‌లో రైతు సంఘాలు ఆ ఆందోళన విరమించాయి. కొన్ని రైతు సంఘాలు ప్రధాని వాగ్దాన భంగానికి నిరసనగా గత ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా ప్రచారం చేయగా, ఇతర సంఘాలు 2024 ఫిబ్రవరిలో రెండవదశ ఆందోళన మొదలుపెట్టాయి. వారి ఢిల్లీ యాత్రను హర్యానా ప్రభుత్వం అడ్డుకోవటంతో పంజాబ్–హర్యానా సరిహద్దుపై బైఠాయించారు. ఈ ఆందోళనలో ఐదుగురు రైతులు మరణించారు. ప్రస్తుత ఆందోళన దాని కొనసాగింపు. తమ భూములకు న్యాయమైన పరిహారం చెల్లించాలని, ప్రత్యామ్నాయ భూముల డిమాండ్‌తో ఉత్తరప్రదేశ్ రైతులు ఆందోళన చేస్తున్నారు.

నిరసన, అసమ్మతి తెలియజేయటం పౌరులకు రాజ్యాంగం ఇచ్చిన హక్కు. అటువంటప్పుడు మోదీ ప్రభుత్వం దాదాపు నాలుగేళ్లుగా రైతు ప్రదర్శకుల్ని ఢిల్లీ రాకుండా నిరాకరించటం దాని నిరంకుశత్వానికి నిదర్శనం.

ఇదిలావుండగా, ఉప రాష్ట్రపతి జగదీష్ ధంకర్ రైతుల సమస్యపై ప్రభుత్వాన్ని బహిరంగంగా తప్పుపట్టటం విశేషం. ముంబయిలో వ్యవసాయ పరిశోధన భారతీయ మండలి (ఐసిఎఆర్) సమావేశంలో ప్రసంగిస్తూ, పక్కనే ఉన్న వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను ఉద్దేశించి రైతులతో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. 'ఆందోళన చేస్తున్నవారు కొద్దిమంది అనుకోకండి. వారి వెనుక దేశానికి అన్నంపెట్టే కోట్లాదిమంది ఉన్నారు. వారిని నిర్లక్ష్యం చేస్తే సామాజిక అశాంతి వస్తుంది, వాగ్దానాలు నెరవేర్చనందుకు ప్రభుత్వం విశ్వసనీయత కోల్పోతుంది. దేశ ఐక్యతకు ప్రమాదం వస్తుంది. వినాశం కలుగుతుంది' వంటివి ఆయన హెచ్చరికలు. రైతు బిడ్డలు ప్రభుత్వాధికారులుగా, ప్రభుత్వోద్యోగులుగా ఉన్నారు. లాల్‌బహదూర్ శాస్త్రి 'జై జవాన్ – జై కిసాన్' నినాదం గుర్తు చేశారు. రాజ్యాంగ పదవుల్లో రెండవస్థానంలో ఉన్న ధంకర్ హెచ్చరికనైనా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందా?

# వ్యక్తిత్వ వికాసానికి లియో క్లబ్బుల ఉద్యమం

ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సేవా సంస్థ అయిన లయన్స్ ఇంటర్నేషనల్‌లో ఏర్పాటు చేసిన యువ విభాగంగా 1957లో 'లయన్ జిమ్ గ్రోవర్' చొరవతో పెన్సిల్వేనియా హైస్కూల్లో లియో కేసబ్ ఏర్పడింది. 1967లో లియో క్లబ్ ఉద్యమాన్ని లయన్స్ ఇంటర్నేషనల్ గుర్తించడంతో నెమ్మదిగా 18దేశాల్లో 200 లి యో క్లబ్బులు, 1968లో 48దేశాల్లో 918 లియో క్లబ్బులు చేరడం, అనేక దేశాలకు విస్తరించడం జరుగుతూ నేడు 1,91,788 లియో సభ్యులతో 150 దేశాల్లో లియో క్లబ్ ఉద్యమం కొనసాగుతున్నది. లియో లేదా ఎల్‌ఈఓ అనగా లీడర్షిప్( నాయకత్వం), ఎక్స్పీరియెన్స్(అనుభ వం), ఆపర్చునిటీస్(అవకాశాలు) అని అర్థం చేసుకోవాలి. లియో క్లబ్బులు రెండు రకాలుగా సేవలు అందిస్తున్నాయి. 12–18 ఏండ్ల లోపు పిల్లలతో కూడిన లియో క్లబ్బులను ఆల్ఫా అని, 18–30 ఏండ్లలోపు వయస్సు ఉన్న క్లబ్బులను ఒమెగా అని పిలుస్తారు. ప్రతి ఏటా డిసెంబర్ 05న ప్రపంచవ్యాప్త లియో క్లబ్బుల సభ్యులు ఉత్సాహంగా అంతర్జాతీయ లియో దినోత్సవం జరుపుకోవడం, పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. ఒక లయన్స్ క్లబ్ సౌజన్యంతో లియో క్లబ్బులు ఏర్పడుతూ, వారి మార్గనిర్దేశనంలో కార్యక్రమాలను నిర్వహిస్తాయి. చిన్నతనంలోనే పిల్లలు, యువతలో నిస్వార్థ సేవాగుణాన్ని పెంపొందించడంతో పాటు, వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేయడం జరుగుతుంది.

**చదువుతోపాటు సంస్కారం నేర్పేదే లియో క్లబ్:**

పాఠశాల, కళాశాలల విద్యార్థినీవిద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంచడం, వ్యక్తిత్వ వికాసం పొందడం, సేవాతత్పరతను అలవర్చుకోవడం, మానవీయ విలువకు పట్టకట్టడం, సమాజాభివృద్ధిలో తమ వంతు బాధ్యతలను నిస్వార్థంగా అందించడం, వైద్య శిబిరాలు నిర్వహించడం, వృద్ధులకు చేయూతనివ్వడం, పేదలకు సహాయం చేయడం, వయోజన విద్య నేర్పించడం, వృద్ధాశ్రమాలు/అనాథాశ్రమాలకు సహాయం చేయడం, తమ పాకెట్ మనీని సామాజిక సేవలకు వినియోగించడం, పుట్టిన రోజులను అనాథ పిల్లల నడుమ జరుపుకోవడం, పలు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం లాంటి సేవలను తమ తీరిక సమయాల్లో (చదువుతో పాటు సంస్కారం ప్రదర్శించడం)జరుగుతున్నది. రేపటి పౌరుల్లో అవసరమైన వ్యక్తిత్వ నిర్మాణం జరగడానికి, వారిని బాధ్యతగల పౌరులుగా తయారుచేయడానికి లియో క్లబ్బుల్లో మన పిల్లల్ని చేర్పించి వారి పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి బాటలువేద్దాం.

**(డిసెంబర్ 05, అంతర్జాతీయ లియో దినం సందర్భంగా)**

# వామపక్షాలపట్ల అలక్ష్యం – ఇండియా కూటమికి చేటు

**న్యూఢిల్లీలోని భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) కేంద్ర కార్యాలయం అజయ్ భవన్‌లో నవంబరు 28,29,30 తేదీలలో పార్టీ జాతీయ సమితి సమావేశాలు జరిగాయి. దేశంలో జరుగుతున్న ప్రస్తుత పరిణామాలు, పలు జాతీయ సమస్యలపై సభ్యులు విపులంగా చర్చించి ఆమోదించిన తీర్మానాలు దిగువ ఇస్తున్నాం. సం॥**

### 'ఇండియా'కూటమి

దేశ రాజ్యాంగ విలువలు సంరక్షించేందుకు, ఎంతో పట్టుదలతో బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్ కూటమిపై పోరాటం చేసేందుకు విస్తార ప్రాతిపదికపై ఆవిర్భవించిన 'ఇండియా' కూటమి (భారత జాతీయ సమ్మిళిత అభివృద్ధి కూటమి) ఆ తర్వాత కార్యాచరణ మాత్రం సజావుగా సాగిపోవడంలేదు. సిపిఐ, వామపక్షాలు 'ఇండియా' కూటమి పక్షాన సైద్ధాంతికంగా, ఎంతోబలంగా నిలబడి భారత రాజ్యాంగ రక్షణ కోసం మద్దతు ఇస్తుండగా కూటమిలోని ప్రధాన భాగస్వామ్యపార్టీలు మాత్రం సిపిఐ, వామపక్షాలపట్ల అనేక రాష్ట్రాలలో సర్దుబాటు ధోరణులతో వ్యవహరించడంలేదు. భాగస్వామ్యపార్టీలమధ్య పరస్పర గౌరవం, సైద్ధాంతిక సమన్వయం, సందర్భశుద్ధి కొరవడినందువల్ల దాని కార్యసాధక పటుత్వం, ప్రభావం బలహీనపడుతున్నది.లౌకిక తత్వ ఆచరణలో సిపిఐ, వామపక్షాలకు నిష్కల్మషమైన, నిష్కళంకమైన యోగ్యత, అర్హతలు ఉన్నాయి. బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్‌లకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు చేసిన చరిత్ర వామపక్షాలకు ఉంది. ఈ పూర్వరంగంలో సిపిఐ, వామపక్షాలను ఎన్నికల రణరంగంలో లేకుండా దూరంగా ఉంచడంసాధ్యంకాదు. కానీ సీట్ల సర్దుబాట్ల సంప్రదింపుల విషయానికి వచ్చేసరికి పెద్దపార్టీలు నాన్చుడు ధోరణితో వ్యవహరిస్తున్నాయి. జాప్యందారీ విధానాలు అనుసరిస్తున్నాయి. ఈ ధోరణి వామపక్షాలకు రాజకీయంగా ఎంతో నష్టం చేకూరుస్తుంది. దీన్ని ఎదుర్కోవాలి. ఇతర పార్టీలతో అనువైన స్థాయిలో దీన్ని లేవనెత్తాలి. సీట్ల సర్దుబాటు చర్చలు మాత్రం అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే చివరిఘట్టం వరకూ కొనసాగుతూనే ఉంటాయి. ఈ కారణంగా చిన్న పార్టీలకు వేరేగత్యంతరం లేకపోవడంవల్ల, పోటీ విషయంలో సరైన స్పష్టత రాకపోవడంవల్ల ఎక్కడనుండి, ఏ నియోజకవర్గం నుండి పోటీ చేయాలో తెలియని పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఈ విధమైన కారకాలన్నీ 'ఇండియా' కూటమికి నష్టం కలిగిస్తున్నాయి. ఈ విధమైన పరిస్థితులు ఇటీవల అనేక రాష్ట్రాలలో చూశాం. దీనిని తిప్పికొట్టేందుకై వామపక్షాలు క్రియాశీలంగా వ్యవహరిస్తూ ఇతర పార్టీలతో చర్చల సందర్భంలో ఐక్యసంఘటనగా వ్యవహరించాలి. వాటి మద్దతు పొందటంకోసం ప్రయత్నం చేయవలసి ఉంటుంది. ''ఇండియా'' కూటమిని మరింత ప్రాతినిధ్యవంతం, సమానత్వం గావించేందుకు కృషి చేయా లి.




### రావణకాష్టంలా మణిపూర్

మణిపూర్‌లో 2023 మే నెలలో సంక్షోభం పుట్టింది. ఒక హింసాత్మక ఘర్షణగా రాష్ట్రం అంతటా వ్యాపించింది. తత్ఫలితంగా వేలాది మంది ప్రజలు ఇళ్ళు ఖాళీచేసి వెళ్ళిపోయారు. ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. మణిపూర్ రాష్ట్ర లౌకిక సాంఘిక సహజీవనవ్యవస్థ చిన్నాభిన్నమైంది. ఇంత విస్తారంగా మణిపూర్‌లో అశాంతి చెలరేగుతున్నప్పటికీ, ఆ రాష్ట్ర నాయకత్వం ప్రత్యేకించి ముఖ్యమంత్రి ఎన్.బైరెన్‌సింగ్ తన విధులు నిర్వర్తించడంలో పూర్తిగా విఫలమయ్యారు. రాష్ట్రంలో ఉన్న అన్ని తెగలు, వర్గాలను పరిగణనలోకి తీసుకుని హింసను పారద్రోలడంలో ఆయన విఫలమయ్యారు. ఆయన అనుసరిస్తున్న వివక్షపూరితమైన, తప్పుడు పాలనానిర్వహణ పద్ధతులు మాత్రమే మణిపూర్ పరిస్థితులను ఈ విధంగా తీవ్రసంక్షోభంలోకి నెట్టేశాయి. ఈ విధమైన నాయకత్వం పదవిలో కొనసాగినంతకాలం మణిపూర్‌లో తెగలు, వర్గాల మధ్య అపనమ్మకాలు ఇంకా ఇంకా పెరుగుతూనే ఉంటాయి. శాంతిసాధన చర్యలకు జరిగే కృషి మరింతగా క్షీణిస్తూనే ఉంటుంది. ప్రస్తుత ముఖ్యమంత్రి బైరెన్‌సింగ్ రాజీనామా, ఒక సమ్మిళిత, నిష్పక్షపాతంతో కూడిన ప్రభుత్వం ఏర్పాటు చేయడం ద్వారా మాత్రమే మణిపూర్‌కు రాజకీయ పరిష్కారం లభిస్తుంది. మణిపూర్ రాష్ట్ర ప్రజలలో విశ్వాసం చిగురింపజేయాలంటే ముఖ్యమంత్రి రాజీనామా ఒక్కటే పరిష్కారం. ఇందుకోసం ఈ సమస్యతో ముడిపడి ఉన్నవారందరినీ ఒకచోటకు తీసుకువచ్చి చర్చలు జరిపేందుకు ఒక ఉమ్మడి వేదికను సృష్టించాలి. ఇందుకోసం భారత కమ్యూనిస్టుపార్టీ కృషి చేయాలి. మణిపూర్‌లోపలా, ఆ రాష్ట్రం వెలుపలా కూడా ఈ సమస్యకు ఒక రాజకీయ పరిష్కారం సాధించేదిశగా అభిప్రాయాలను కూడగట్టాలి.

### అదానీ లంచావతారం – అమెరికాలో నేరారోపణ

అదానీ గ్రూపు కంపెనీల చుట్టూ తిరుగుతున్న వివాదంపై చాలా తీవ్రమైన శోధన, దర్యాప్తు జరుగుతున్నది. ప్రత్యేకించి స్టాక్‌మార్కెట్‌లో షేర్ల ధరలను తనకు అనుకూలంగా ఆయన మలచుకున్నాడన్న ఆరోపణలపైన, కంపెనీ నిబంధనలు, నియంత్రణకు సంబంధించిన ఉల్లంఘన, రాజకీయసంబంధ ప్రభావంతో ముడిపడిన సమస్యలపై దర్యాప్తు జరుగుతున్నది. అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధనా సంస్థ 'హిండెన్‌బర్గ్' నివేదికలో అదానీగ్రూప్ గురించి వెల్లడైన వాస్తవాలు, సెబీ వివాదం తర్వాత ఇప్పుడు తాజాగా, అదానీ గ్రూపు సామూహికంగా వేలకోట్ల రూపాయలు లంచాలుగా గుమ్మరించిందని ఆరోపణలు ఎదుర్కొంటున్నది. బహుముఖ రంగాలకు వ్యాపించిన అదానీకి చెందిన విస్తారమైన వ్యాపార సామ్రాజ్యం నీతి నిజాయతీ పునాదులపై కాకుండా ప్రశ్నార్థకమైన ఆచరణమార్గాల్లో, ఏమాత్రం పారదర్శకతలేని పద్ధతుల్లో పెద్దస్థాయికి ఎదిగిందని ఇప్పుడు స్పష్టం అవుతున్నది. ఇన్ని తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ కూడా ఇంకా ప్రభుత్వం నియంత్రణ చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నది. ఈ సమస్యలపై ఏదో ఒక దర్యాప్తు సంస్థ దృష్టిపెట్టి విచారణ జరిపితే సరిపోదు. ఇప్పుడు పరిస్థితులు దర్యాప్తు సంస్థల చేయి కూడా దాటిపోయాయి. అందువల్ల వాస్తవాలను బయటకు తీసుకురావాలంటే ఉభయసభ సభ్యులతో కూడిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జె పి సి) ఏర్పాటు చేసి సమగ్ర దర్యాప్తు జరపాలి. అదానీ చేసిన తప్పిదాలపైన, ప్రధానమంత్రితో ఆయనకు ఉన్న సాన్నిహిత్యంపైన దర్యాప్తు జరపాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా కమ్యూనిస్టుపార్టీ శ్రేణులు నిరసన ప్రదర్శనలు జరపాలని పార్టీ శాఖలకు సిపిఐ పిలుపు ఇచ్చింది. ప్రజలను, వారి కోర్కెలను విస్మరించి కార్పొరేట్ సంస్థలకు సేవచేస్తున్న బిజెపి ఆశ్రిత పెట్టుబడిదారీ విధానాలను ఎండగట్టాలి.

### రిజర్వేషన్‌లకు, సామాజిక న్యాయానికి ముప్పు

మనుస్మృతివంటి ప్రాచీన గ్రంథాల్లో పేర్కొన్న నిచ్చెనమెట్ల కుల వ్యవస్థలో పాదుకున్న ఆర్‌ఎస్‌ఎస్ – బిజెపి మనువాద భావజాలం భారతదేశ రిజర్వేషన్లకు, సామాజిక న్యాయం చేసేందుకు జరిగే కృషికీ అతిపెద్ద ప్రమాదంగా పరిణమించింది. కఠోరమైన కుల వివక్ష, వైరుధ్యాలపై ఆధారపడిన సమాజ సృష్టికి తామే ఛాంపియన్లమని చెప్పుకునే బిజెపి మనువాద సిద్ధాంతం భారతరాజ్యాంగం ప్రసాదించిన సమానత్వ హక్కులను, రాజ్యాంగం ద్వారా సంక్రమించే నిశ్చయాత్మక, ధృవీకరణ చర్యలను తిరస్కరిస్తున్నది. దళితులు, ఆదివాసీలు, ఇతర వెనుకబడిన తరగతు(ఓబిసి)లకోసం ఉద్దేశించిన రిజర్వేషన్లను ఆర్‌ఎస్‌ఎస్–బిజెపి వ్యతిరేకిస్తున్నాయి. ఈవిధమైన వైఖరి వ్యవస్థీకృతమైన అన్యాయాన్ని మరింతగా పెంచుతుంది. మరింత శాశ్వతీకరణ చేస్తుంది. చారిత్రకంగా అన్యాయానికి గురైసమాజ ప్రధాన స్రవంతికి దూరమైన వర్గాలను పైకి తీసుకువచ్చేందుకు, అసమానతలు తగ్గించేందుకు జరిగే దిద్దుబాటు చర్యలను అగౌరవించి భారతీయ సమాజాన్ని మనువాద సమాజంగానే నిర్వచించేందుకు ప్రయత్నించడమే బిజెపి వైఖరి. ప్రభుత్వ వ్యవస్థలను ప్రైవేటీకరించే చర్యలద్వారా ఆర్‌ఎస్‌ఎస్–బిజెపి రిజర్వేషన్లను, సామాజిక న్యాయాన్ని నీరుగార్చేందుకు, కించపరచేందుకు తరచు ప్రయత్నిస్తున్నాయి. ప్రైవేటురంగంలో రిజర్వేషన్ల అమలుకు తిరస్కరిస్తున్నాయి. ఆర్‌ఎస్‌ఎస్–బిజెపికి స్వతఃసిద్ధంగా ఉన్న రిజర్వేషన్ల వ్యతిరేక వైఖరిని భారత కమ్యూనిస్టుపార్టీ బహిర్గతం చేసితీరాలి. ప్రభుత్వ రంగం, స్థిరమైన ఉద్యోగాలకు దన్నుగా ప్రజలను సమీకరించాలి.

### ప్రైవేటు ఆస్తుల పునఃపంపిణీపై సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించాలి

ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్న ఆస్తులన్నింటినీ సమాజ ఉమ్మడి వనరులుగా పరిగణించి, రాజ్యాంగం ఆర్టికల్ 39(బి) ప్రకారం సమానంగా పంపిణీ చేయటం సాధ్యంకాదని ఇటీవల సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. ప్రత్యేకించి దేశం తీవ్రమైన అసమానతలను, పర్యావరణ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో సుప్రీంకోర్టు ఈ తీర్పు ప్రకటించింది. గణతంత్ర వ్యవస్థగల మనదేశంలో మన జీవితానికి మూలస్తంభమైన అంశం సమానత్వం. రాజ్యాంగ నిర్మాతలు ఎంతో ముందుచూపు, దార్శనికదృష్టితో సమానత్వ సాధనకు ఆస్తులను సమాజపరం చేసేందుకు ఉద్దేశించిన ఈ రాజ్యాంగ అధికరణను సుప్రీంకోర్టు తీర్పు పూర్తిగా తిరస్కరించినట్లు కనిపిస్తున్నది. అడవులు, నీటి మడుగులు, ఇతర ప్రకృతి వనరులు వంటి సమాజ ఉమ్మడి వనరులను కార్పొరేట్‌శక్తులు కొల్లగొడుతున్న తరుణంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ తీర్పు దోపిడీదారులకు మరింత ఊతాన్ని ఇస్తుంది. సమాజంలో సమానత్వ సాధనకు ఉద్దేశించిన రాజ్యాంగంలోని 39 (బి) అధికరణకు, రాజ్యాంగ నిర్మాతల దార్శనికతకు సుప్రీంకోర్టు మరింత ఊతం ఇస్తుందని అందరూ ఆశిస్తున్న తరుణంలో ఈ తీర్పు వచ్చింది. ఈ అసాధారణ తీర్పును ప్రజలు, న్యాయవ్యవస్థ, పార్లమెంటు పునఃపరిశీలించాల్సిన అవసరం ఉంది.

### ప్రొఫెసర్ సాయిబాబా మరణం

బిజెపి నాయకత్వానగల కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వ హయాంలో భారతదేశ పౌర సమాజానికి రోజురోజుకూ ముప్పు పెరుగుతున్నది. ప్రత్యేకించి పౌరహక్కుల కార్యకర్తలు, మేధావులు, అసమ్మతి వ్యక్తం చేసేవారిని అనేకమందిని ప్రభుత్వం అణచివేస్తున్నది. 'ఉపా' వంటి నిరంకుశ చట్టాలను ప్రయోగించి భావప్రకటనాస్వేచ్ఛను ప్రభుత్వం అణచివేస్తున్నది. ప్రజాస్వామ్యవిలువలను కాలరాస్తున్నది. ఈ వరుసలో ప్రముఖ విద్యావేత్త, కార్యకర్త ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబా మరణం ప్రభుత్వ అణచివేతకు తార్కాణం. తన విధానాలను ప్రశ్నించినవారిని అణచివేసే ప్రభుత్వ వైఖరిని ఈ ఘటన ప్రముఖంగా చాటిచెబుతున్నది. జైలు నిర్బంధంలో ఉంటూ అనేక అనారోగ్య సమస్యలతో బాధపడిన ప్రొఫెసర్ సాయిబాబాకు వైద్యసహాయం అందించాలని అనేకసార్లు చేసిన విజ్ఞప్తులను ప్రభుత్వం తిరస్కరించింది. ఈ ప్రభుత్వ చర్యకు సర్వత్రా తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. అనేక అనారోగ్య సమస్యలున్న సాయిబాబా ఆరోపణల నుండీ ఆయన నిర్దోషిగా బయటపడిన తర్వాత, వైద్యపరమైన అనేక సమస్యలవల్ల, సంవత్సరాల తరబడి ఆయనకు ప్రాథమికమైన మానవ హక్కులను కూడా ఇచ్చేందుకు తిరస్కరించడంవల్ల ఆయన దీనస్థితిలో మరణించారు. సమాజంలో అణగారిన, అభివృద్ధికి దూరమైన వర్గాల తరఫున వాదించేవారి నోరు మూయించేందుకు జైలులో పెట్టడం, న్యాయపరమైన జాప్యం, వైద్యసేవలు అందించకపోవడం వంటివాటిని ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారు. ఈ విధమైన వాతావరణం భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు పెద్ద బెడదగా మారింది.

### న్యాయవ్యవస్థ ముందు సవాళ్లు

ఈ హిందూ మెజారిటీ వాదం కాలంలో భారత న్యాయ వ్యవస్థ గణనీయమైన సవాళ్లు ఎదుర్కొంటున్నది. తన భావజాల ఎజండాకు అవరోధంగా ఉన్నాయని ప్రభుత్వం భావిస్తున్న సంస్థలపట్ల దాని శతృత్వం పెరుగుతున్నది. దాన్ని తట్టుకుంటూ న్యాయవ్యవస్థ ప్రయా ణం సాగిస్తున్నది. మెజారిటీవాద రాజకీయాల పెరుగుదల విభజనను పెంపు చేసింది. న్యాయవ్యవస్థలోని కొందరు రాజకీయ పలుకుబడికి లొంగుతున్నారని, రాజ్యాంగ విలువలను తగినంతగా సమర్థించటంలేదనే విమర్శలకు గురవుతున్నారు. వ్యవస్థలు తరచూ విమర్శలకు గురవుతున్న వాతావరణంలో న్యాయవ్యవస్థ విశ్వసనీయతను పరిరక్షించటం ఎంతో ముఖ్యం. వ్యక్తిగత హక్కులను కాపాడటం, హిందూత్వ భావజాలాల ప్రభావాన్ని తట్టుకోవటం మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత ఈ కాలంలో భారత న్యాయవ్యవస్థకు నిర్ణయాత్మకమైన పరీక్ష.

### ఒకే దేశం – ఒకే ఎన్నికలు

ఒకేదేశం–ఒకే ఎన్నికలు ప్రతిపాదన రాజ్యాంగపరమైన, ఆచరణాత్మకమైన సవాళ్ళతో కూడుకున్నది. ప్రత్యేకించి భారత సమాఖ్య వ్యవస్థకు ఇది సవాలు. వివిధ రాష్ట్రాలలో రాజకీయ, సాంస్కృతిక, ప్రాంతీయ భిన్నత్వ గుర్తింపులతో అందుకు అనుగుణంగా రూపొందించిన భారత సమాఖ్య వ్యవస్థలో ఎక్కడికక్కడ భిన్నమైన సమస్యలు ఉన్నాయి. దేశమంతటా ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే దేశ బహుముఖ వైవిధ్యాన్ని పలుచనచేసినట్టే. దీనివల్ల అంతిమంగా అధికారం మొత్తం జాతీయస్థాయిలో కేంద్రం చేతుల్లోకి వెళుతుంది. దీనివల్ల దేశంలోని వివిధ ప్రాంతాలలో రాష్ట్రాల ప్రభుత్వాలు తమ తమ వాదనలను గొంతెత్తి చెప్పేందుకు అవకాశం లేని పరిస్థితులు దాపురిస్తాయి. ఈ విధంగా ఒకేసారి దేశమంతటా ఎన్నికలు అన్ని ప్రాంతాలపై రుద్దడంవల్ల రాజకీయపార్టీలు స్థానిక సమస్యలపై దృష్టికేంద్రీకరించడం కష్టం అవుతుంది. వాటిని పరిష్కరించడం కష్టసాధ్యమవుతుంది. ప్రాంతీయ సమస్యలపై చర్చలు ఆగుతాయి. అంతేకాకుండా ఇంత భారీస్థాయిలో దేశవ్యాప్తంగా ఎన్నికలు ఆచరణలో అసాధ్యంగా మారుతుంది. అందువల్ల 'ఒకే దేశం–ఒకే ఎన్నికలు' నినాదాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ తరచు అన్నివిధాలుగా వ్యతిరేకిస్తూ వస్తున్నది. భారత లా కమిషన్‌కు కూడా పార్టీ ప్రధాన కార్యదర్శి డి.రాజా ఈమేరకు ఒక మహజరును సమర్పించారు.

### మత ఉద్రిక్తతలు, కుల హింస

దేశవ్యాప్తంగా ఇటీవలి సంవత్సరాలలో మత ఉద్రిక్తతలు, కుల హింస పెరుగుతున్నాయి. ఆర్‌ఎస్‌ఎస్–బిజెపి మతతత్వ, మనువాద సిద్ధాంతంవల్ల ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దేశంలో మైనారిటీ మతస్థులను ప్రత్యేకించి ముస్లింలు, క్రైస్తవులను జాతీయ ప్రధాన స్రవంతి నుండి పక్కకు నెట్టాలని ఈ మనువాద సిద్ధాంత దార్శనికత, హిందూ జాతీయవాదంలో ప్రధాన అంశం. పౌరసత్వ సవరణ చట్టం వంటి చర్యలకు బిజెపి పాల్పడుతున్నది. వాటిని ప్రోత్సహిస్తున్నది. బిజెపి పాలనలో కులపరమైన అసమానతలు విస్తరించాయి. దళితులు, ఆదివాసీలను అభివృద్ధి ప్రక్రియ నుండి పక్కకు నెడుతున్నారు. ఈ విధంగా కుల, మత ఆధారిత రాజకీయాలు దేశంలో అత్యంత ప్రమాదకరమైన భయాన్ని, అసహనాన్ని పెంచుతున్నాయి. మౌలికమైన భారతదేశ భిన్నత్వంలో ఏకత్వ విలువలను క్షీణింపజేస్తున్నాయి.

# నిధులు, సౌకర్యాలు లేకుండా నాణ్యత ఎలా?

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై తెలంగాణవ్యాప్తంగా చర్చ జరుగుతుంది. ఫుడ్ పాయిజన్‌పై హై కోర్టు, ఆ తరువాత సిఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఆహార నాణ్యతపై క్షేత్రస్థాయిలో కమిటీలు, టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం దిశానిర్దేశం చేసింది. ఇవి అవసరమే. అయినప్పటికీ..అత్యంత ప్రాధాన్యమైన పలు అంశాలపై దృష్టి సారించకపోవడం వల్ల మెగైన ఫలితాలు వచ్చే అవకాశాలు లేవు.'పుండొకాడ ఉంటే మందొకాడ పెట్టినట్లు'గా ఉంది సర్కారు తీరు. మధ్యాహ్న భోజన పథకంలో ఏజెన్సీలకు పెండింగ్ బిల్లులు, కిచెన్ షెడ్స్, వంట గ్యాస్, ఎగ్స్ సప్లై ..ఇలా ప్రధాన సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడం లేదు సర్కారు. మధ్మాహ్న భోజన కార్మికులకు చెల్లించే అత్తెసరు ఛార్జిలకు తోడు సంవత్సరకాలంగా బిల్లులు పెండింగ్‌లో పెట్టడం వల్ల అప్పుల ఊబిలో కూరుకుపోయారు. పాఠశాలల్లో కిచెన్‌షెడ్స్ లేకపోవడం వల్ల చెట్టుకిందనే వంటలు చేయాల్సి వస్తుంది. గ్యాస్ సమకూర్చకపోవడం వల్ల కట్టెల పొయ్యితోనే వంటలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఎలా అందుతుందో ప్రభుత్వానికే తెలియాలి.

**అప్పుల ఊబిలో కార్మికులు..**విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిధులు ఖర్చు చేస్తుంది. బియ్యం ప్రభుత్వం సమకూర్చితే సరుకులు, కూరగాయలు, వండేందుకు కట్టెలు పాఠశాల ఏజెన్సీలు (మధ్యాహ్న భోజన కార్మికులు) సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ప్రభుత్వాలు 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు రూ. 6.19, 6 నుండి 8 తరగతి వరకు రూ.9.29 (ఇటీవల పెంచిన ఛార్జీలు) చెల్లిస్తుంది. ప్రస్తుతం పెరిగిన నిత్యావసర ధరల తో పోల్చితే ఇవి సరిపోవని ఏజెన్సీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారంలో మూడుసార్లు కోడిగుడ్లు పెట్టాల్సి ఉండగా, ఇందుకు రూ.5 చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది. ప్రస్తుత మార్కెట్లో కోడిగుడ్డు రూ.6ధర పలుకుతుంది. ఒక్కో విద్యార్థిపై అదనంగా రూపాయి చొప్పున భారం పడుతుంది. ఇక ఏజెన్సీ కార్మికులకు తొలుత రూ.వెయ్యి గౌరవ వేతనం చెల్లించగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.2 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు చెల్లించడం లేదు. వీటితోపాటు సంవత్సర కాలంగా బిల్లులు కూడా ప్రభుత్వం చెల్లించడం లేదు. దీంతో వేలాది రూపాయలు అప్పులు చేసి పిల్లలకు భోజనాన్ని అందిస్తున్నారు కార్మికులు.

**ఫుడ్ పాయిజన్‌కు కారణాలు ఇవీ..**

1995లో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమల్లోకి వచ్చినా..ఇప్పటివరకు సగానికి పైగా స్కూళ్లలో కిచెన్ షెడ్స్ లేవు. దీంతో చెట్లకిందే వంట వండాల్సి వస్తుంది. స్కూళ్లకు సన్నరకం కాకుం డా దొడ్డు బియ్యం సరఫరా చేస్తుంది సివిల్ సప్లై శాఖ. స్టోర్ రూంలు సరిగా లేకపోవడం వల్ల బియ్యంలో పురుగులు, ఎలుకల వ్యర్థాలు కలుస్తున్న సందర్భాలున్నాయి. ఏజెన్సీలకు పప్పులు, ఇతర నాసిరకం సరుకులు సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. వంటకు వినియోగించే నీరు, శుభ్రంగా లేకపోవటం తదితర కారణాలతో ప్రభుత్వ పాఠశాల ల్లో తరచూ ఫుడ్ పాయిజన్ అవుతున్నట్లు తెలుస్తుంది. తెలంగాణ వ్యాప్తంగా అనేక జిల్లాల్లో అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయి.

**సమస్యలు పరిష్కరించని కమిటీలు..**

ప్రభుత్వ స్కూళ్లలో సౌకర్యాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను గతంలో ఏర్పాటు చేసింది. తాగు నీరు, శానిటేషన్, ఇతర సమస్యలపై మహిళా సంఘ సభ్యులు, పేరెంట్స్, హెచ్‌ఎంలతో కూడిన కమిటీ వేసిన విషయం తెలిసిందే. నారాయణ పేట జిల్లాలో ఫుడ్ పాయిజన్ తరువాత టాస్క్ ఫోర్స్ కమిటీలను వేసింది రేవంత్ సర్కారు. పర్యవేక్షణతో పాటు ముందుగా కమిటీలోని సభ్యులు భోజనం చేశాకే విద్యార్థులకు వడ్డించాలనే నిబంధనలున్నా యి. విద్యాశాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యా కమీషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి పలు పాఠశాలలను సందర్శించినప్పటికీ, ప్రధాన సమస్యలు పరిష్కారానికి నోచలేదు. కనీసం మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు సైతం విడుదల కాలేదు. గ్యాస్ సిలిండర్స్, అనేక పాఠశాలలకు నాణ్యమైన సన్నబియ్యం కూడా పంపిణీ జరగడం లేదు.

**ఇలా చేస్తే ..పౌష్టికాహారం..**

తెలంగాణలో 50శాతానికి పైగా పిల్లలు పౌష్టికాహారలోపం, రక్తహీనతతో బాధపడుతున్నట్లు గతంలో అనేక సర్వేలు వెల్లడించాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందే మెనూను రూపొందించి అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఇందుకు న్యూట్రిషీయన్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులు, వైద్య నిపుణులతో కూడిన కమిటీ వేయాలి. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలోని కొంత భాగాన్ని విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే కూరగాయలను ఆర్గానిక్ సాగుద్వారా సమకూర్చుకోవాలి. నాణ్యమైన సరుకుల సరఫరా, బిల్లులు, గౌరవ వేతనాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం చెల్లిస్తూ పర్యవేక్షిస్తే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందే అవకాశాలుంటాయి.

చిలగాని జనార్ధన్, 8121938106

# చీకట్లను చిదిమే చిరుదివ్వెలు..వాలంటీర్లు

ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల స్వచ్ఛంద సేవకులు, అనేక వాలంటరీ ఆర్గనైజేషన్లు తమ అమూల్య సమయాన్ని, అనుభవాన్ని, అపార ఆధునిక జ్ఞానా న్ని వెచ్చించి, నిస్వార్థ సేవాగుణాలను ప్రదర్శిస్తూ సమాజాభివృద్ధి, సంక్షోభ కూపాల్లో చిక్కిన జనాల కు చేయూతనిస్తూ తమ జీవితాలను సుసంపన్నం చేసుకోవడం హర్షదాయకమే కాదు, సదా అనుసరణీయం కూడా. ప్రపంచవ్యాప్త వాలంటీర్ల సేవల ను గుర్తించిన ఐరాస 1985 నుంచి ప్రతి ఏట 05 డిసెంబర్ రోజున అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల లేదా వాలంటీర్ల దినం పాటించడం ఆనవాయితీగా మారింది. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు2030 ని సాకారం చేయడంలో వాలంటీర్ల పాత్రను కొనియాడడం, ప్రోత్సహించడం, ప్రపంచ శాంతి స్థాపనలో వారి కృషిని ప్రస్తుతించడం, మానవీయ చేతులకు దండంపెట్టడం లాంటి అంశాలను చర్చించడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి.

స్థానిక, రాష్ట్ర, దేశ, ప్రపంచ స్థాయిల్లో నిరంతరం చొరవ తీసుకొని పరహితం కోరి సుస్థిరాభివృద్ధికి బాటలు వేస్తున్న వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థలు (ఎన్‌జిఓ) ఎనలేని సేవలను అందించి అవసరార్థుల కన్నీళ్లను ఆప్యాయంగా తుడవడం అనాదిగా జరుగుతున్నది. యుద్ధాలు, సంక్షోభాలు, ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు, వాతావరణ మార్పులు, అసమానతలు విశ్వవ్యాప్తమైన నేటి ప్రపంచంలో స్వచ్ఛంద కార్యకర్తలు నలుదిశల్లో తమవంతు సేవలను అందించడం కొనసాగుతోంది. ఐరాస గొడుగు కింద పలు దేశాల వాలంటీర్లు పీస్ కీపింగ్ ఫోర్స్ పేరున ఈ కార్యాలను నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 109 మిలియన్ల వాలంటీర్లు, 183 పౌర సంస్థల 13,186 మంది కార్యకర్తలు ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ సేవలను అందిస్తున్నారు. ఐరాస శాంతి స్థాపన దళంలో 51 శాతం మహిళలు, 29 శాతం యువత ఉండడం విశేషం.

**ప్రపంచ స్థాయి సేవా సంస్థలు:**

ప్రపంచ స్థాయిలో లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా దాదాపు 14 లక్షల వాలంటీర్లు, రోటరీ ఇంటర్నేషనల్ వేదికగా 14 లక్షల స్వచ్ఛంద సేవకులు ప్రపంచవ్యాప్తంగా అవసరార్థులకు సేవలు అందించడంలో ముందున్నారు. భారతీయ యువతలో సేవాగుణాన్ని నూరిపోయడానికి విద్యాలయాల్లో ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ లాంటి సంస్థలు స్థాపించడం ముదావహం. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం తోడు కావడానికి సేవా ప్రవృత్తి పెంపొందించవలసిన అవసరం ఉన్నదని గమనించాలి. మానవీయతే పరమ ధర్మమని, పరహితమే శక్తివంతమైన గుణమని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే మానవ లక్షణమని తెలుసుకొందాం.

**(05, డిసెంబర్ అంతర్జాతీయ వాలంటీర్ల దినం)**

# కొండాపూర్ ఆస్పత్రిలో 95 మంది చిన్నారులకు 'గుండె' పరీక్షలు

ప్రభుత్వాసుపత్రుల సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

వైద్య,ఆరోగ్య కుటుంబ సంక్షేను శాఖ కమిషనర్ ఆర్‌వి.కర్ణన్

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ వైద్య,ఆరోగ్య అండ్ కుటుంబ సంక్షేను శాఖ కమీషనర్ ఆర్ వి.కర్ణన్ అన్నారు. బుధవారం కొండాపూర్ లోని రంగారెడ్డి జిల్లా ప్రభుత్వ అస్పత్రిలోని ఆర్‌బిఎస్ కె డిఇఐసి కేంద్రంలో, అపోలో అస్పత్రితో కలిసి సంయుక్తంగా బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్యశిబిరాన్ని ఆరోగ్య,కుటుంబ సంక్షేను శాఖ కమిషనర్ ఆర్ వి.కర్ణన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆసుపత్రుల్లో మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ వైద్య శిబిరంలో మొత్తం 95 మంది చిన్నారులకు సంబంధించిన గుండె పరీక్షలు నిర్వహించగా,వారిలో 42 మంచి పిల్లలకు గుండెకు సంబంధించిన సర్జరీ అవసరం ఉందని గుర్తించారు. మరో 53 కేసులలో చిన్నారులకు వైద్యులు కావాల్సిన మెడిసన్స్ అందించారు. అపోలో అస్పత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ అమల్ గుప్తా, చిన్న పిల్లలకు గుండె జబ్బులకు సంబంధించి పలు రకాల స్క్రీనింగ్ చేసి 2డి ఇకో పరీక్షలు నిర్వహించారు. సర్జరీ అవసరం అయిన చిన్నారులకు హైదరాబాద్, జూబ్లీహిల్స్ అపోలో అస్పత్రిలో శస్త్రచికిత్సలు ఉచితంగా చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్త్ జాయింట్ డైరక్టర్ డాక్టర్ జి.సుధీరా,రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకటేశ్వర్లు,జిల్లా అస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనురాగిణి,జిల్లా టీకాల అధికారి డాక్టర్ షీబా,అపోలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అబ్దుల్ వాసే,సిటి సర్జన్ డాక్టర్ సునీల్ కుమార్,రంగారెడ్డి జిల్లా ఆర్ బి ఎస్ కె డిఇ ఇఐ సి వైద్యులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# బొటానికల్ గార్డెన్ సందర్శించిన సిఎం

ఫారెస్ట్ అండ్ ఎకో టూరిజం డెవలప్‌మెంట్ కార్యాలయం నిర్మాణానికి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన





**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** 'ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు'లో భాగంగా రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి బొటానికల్ గార్డెన్‌లో తెలంగాణ అటవీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఫారెస్ట్ అండ్ ఎకో టూరిజం డెవలప్ మెంట్ కార్యాలయమునకు శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్తగూడెం పాల్వంచ డివిజనల్ మేనేజర్ ఆఫీస్ కాంప్లెక్స్‌తో పాటు సత్తుపల్లి డివిజనల్ మేనేజర్ ఆఫీస్ కాంప్లెక్స్, వృక్ష పరిచయ క్షేత్రములను వర్చువల్‌గా వైల్డ్ లైఫ్ సఫారీతో పాటు ఎఆర్ విఆర్ బిల్డింగ్, తెలంగాణ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ నూతన వాహనాలను సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బ్యాటరీ వాహనంలో బొటానికల్ గార్డెన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరికెపూడి గాంధీ, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సమాజ శ్రేయస్సు, ఎకో - టూరిజం రంగంలో అగ్రగామి : మంత్రి కొండా

అనంతరం రాష్ట్ర అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాత్రికేయుల సమావేశంలో



మాట్లాడుతూ దేశవ్యాప్తంగా శాశ్వత అటవీ యాజమాన్యం సమాజ శ్రేయస్సు, ఎకో టూరిజం రంగంలో అగ్రగామిగా ఎదిగిందని, ఫారెస్ట్ మేనేజ్మెంట్ సర్కిలుకు ఏటా రూ.3 కోట్ల అదనపు ఆదాయం వస్తుందని అన్నారు. మౌళిక సదుపాయాలలో భాగంగా రూ.12కోట్ల వ్యయంతో కొత్తగూడెం, పాల్వంచ, సత్తుపల్లి, ఖాగజ్ నగర్‌లలో 17 నూతన భవనాలను నిర్మించడం జరిగిందని తెలిపారు. ప్లాంటేషన్ నిర్వహణ కోసం 8 కొత్త వాహనాలను కొనుగోలు చేయటం జరిగిందని అన్నారు. త్రిబుల్ ఆర్ ప్రాంతంలో యూకలిప్టస్, సీతాఫలం, రోజ్ వుడ్, శాండిల్ వుడ్, ప్లాంటేషన్ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా నేడు అటవీశాఖ దినోత్సవం బొటానికల్ గార్డెన్‌లో గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం చుట్టామని,వీటితోపాటు అటవీశాఖ భవనాలు ప్రారంభోత్సవం చేయడం జరిగిందని తెలిపారు.



# విద్యార్థులు అసెంబ్లీ సందర్శన

**ప్రజాపక్షం / హైదరాబాద్:** జవహర్ బాలమంచ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం రాష్ట్ర అసెంబ్లీని సందర్శించారు. ఎడ్యుకేషన్ టూర్‌లో భాగంగా వచ్చిన హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, మంచిర్యాలకు చెందిన 120 మంది విద్యార్థులకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ శాసనసభ పనితీరును వివరించారు. కార్యక్రమంలో పియుసి చైర్మన్, షాద్‌నగర్ ఎంఎల్‌ఎ శంకరయ్య, లేజిస్లేచర్ సెక్రటరీ డా.వి నరసింహా చార్యులు, బాలమంచ్ సంస్థ స్టేట్ చైర్మన్ రిషికేశ్ రెడ్డి, సభ్యులు సునీల్ యాదవ్ , సాయికృష్ణ పాల్గొన్నారు.

# వివిధ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అదనపు జనరల్ కోచ్‌లు

**ప్రజాపక్షం / హైదరాబాద్:** రైలు వివిధ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు 66 అదనపు ఎల్‌హెచ్‌బి జనరల్ క్లాస్ కోచ్‌లను అనుసంధానించినట్టు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ తెలిపారు. ప్రయాణికుల అవసరాల దృష్ట్యా సికింద్రాబాద్, హైదరాబాద్, లింగంపల్లి, కాచిగూడ, గుంటూరు, నిజాముద్దీన్, తిరుపతి, కాకినాడ, మచిలీపట్నం, యశ్వంతపూర్, నాందేడ్, మదురై మొదలైన కీలకమైన మార్గాల్లోని ముఖ్యమైన సుదూర రైళ్లకు అదనపు ఎల్.హెచ్.బి జనరల్ క్లాస్ కోచ్‌లను అనుసంధానం చేసినట్టు వివరించారు. మొత్తం మీద భారతీయ రైల్వేలో 370 సాధారణ రైళ్లకు వెయ్యి నూతన జనరల్ కోచ్‌లు జోడించబడ్డాయని పేర్కొన్నారు.



### రిజర్వేషన్ల వర్గీకరణ వివాదాలతో

# మనువాదులకు అవకాశం ఇవ్వొద్దు

సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లను కాపాడుకుంటూ, ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లను సాధించే లక్ష్యంతో ఐక్యంగా ఉద్యమించాల్సిన ఈ తరుణంలో రిజర్వేషన్ల వర్గీకరణ అంశంపై ఎంఆర్‌పిఎస్, మాల మహానాడు బల ప్రదర్శనలు, పరస్పరంగా విమర్శించుకోవడం మంచిది కాదని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఈ వివాదాలు మతోన్మాదులకు, మనువాదులకు అవకాశమిచ్చి ఎస్‌సి, ఎస్‌టిలను, అన్ని ఉపకులాలను అణగదొక్కడానికి దారితీస్తుందని, ప్రస్తుత పరిస్థితులను అర్థం చేసుకుని, సంయమనం పాటించాలని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ధర్మపురి అరవింద్‌కు హైకోర్టులో చుక్కెదురు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** హైదరాబాద్ మాదన్నపిఎస్‌లో నమోదైన ఎస్‌సి, ఎస్‌టి కేసును కొట్టివేయాలని బిజెపి నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ వేసిన పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. ఈ మేరకు జస్టిస్ లక్ష్మణ్ బుధవారం తీర్పు చెప్పారు. 2022లో చంచలగూడ జైలు వద్ద ఎస్‌సి, ఎస్‌టిలను కించపరచేలా వ్యాఖ్యలు చేశారంటూ బంగారు సాయిలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిజామాబాద్‌లో నమోదైన కేసు మాదన్నపేట పిఎస్‌కు బదిలీ అయ్యింది. ఎస్‌సి, ఎస్‌టిలను కించపరచలేదని, కేసును కొట్టేయాలని అర్వింద్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. కేసు విచారణను విచారణను ఎదుర్కోవాల్సిందేనని తేల్చి చెప్పింది.

# మాజీ ఎమ్మెల్యే కొడుకు రాహిల్ పిటిషన్ డిస్మిస్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** హైదరాబాద్, ప్రజాభావన్ హిట్ అండ్ రన్ రోడ్ యాక్సిడెంట్ కేసును కొట్టేయాలని బోధన్ మాజీ ఎమ్మెల్యే కుమారుడు మహమ్మద్ రాహిల్ అమీర్ వేసిన పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని జస్టిస్ లక్ష్మణ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 16న జరిగే పోలీసుల విచారణకు హాజరై సహకరించాలని రాహిల్‌ను ఆదేశించారు.

## వైభవంగా నాగ చైతన్య, శోభిత వివాహం







*టాలీవుడ్ నటుడు అక్కినేని నాగచైతన్య, హీరోయిన్ శోభిత ధూళిపాల పెళ్లితో ఒక్కటయ్యారు. అన్నపూర్ణ స్టూడియోలో వేసిన ప్రత్యేక సెట్‌లో వివాహ వేడుక వైభవంగా జరిగింది. బుధవారం రాత్రి సరిగ్గా 8.15 గంటలకు నిర్వహించారు. పెళ్లి వేడుకకు ఇరు కుటుంబాలతో పాటు సినీ ప్రముఖులు, సన్నిహితులు, బంధువులు హాజరయ్యారు. మెగాస్టార్ చిరంజీవితో పాటు వ్యాపారవేత్త టి.సుబ్బరామి రెడ్డి, చాముండేశ్వరినాథ్, రాణా దగ్గుబాటి, సుహాసిని, అడవి శేష్, దర్శకుడు కళ్యాణ్ కృష్ణ, అల్లు అరవింద్ దంపతులు, సంగీత దర్శకుడు కీరవాణి, దర్శకుడు శశికిరణ్ తిక్క, అశోక్ గల్లా, దర్శకుడు చందు మొండేటితో పాటు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖులు వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.*

# అల్లు అర్జున్‌ను చూసేందుకు ఎగబడ్డ అభిమానులు..

తొక్కిసలాటలో ఇద్దరికి గాయాలు

**హైదరాబాద్ :** పుష్ప2 చిత్రం ప్రీమియర్ షో నేపథ్యంలో ఆర్‌టిసి క్రాస్ రోడ్డులో అభిమానుల హంగామా నెలకొంది. ప్రీమియర్ షో కోసం అల్లు అర్జున్ సంధ్య థియేటర్‌కు వచ్చారు. దీంతో అల్లు అర్జున్‌ను చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. ఒక్కసారిగా తోసుకుంటూ ముందుకు రావడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. అభిమానులను కట్టడి చేసేందుకు పోలీసులు స్వల్ప లాఠీ ఛార్జి చేశారు. ఈ క్రమంలో ఓ మహిళ, బాలుడు సొమ్మసిల్లి పడిపోయారు. తీవ్ర అస్వస్థతకు గురైన బాలుడికి చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్, ఎస్ఐ మోనికా, ఇతర పోలీసులు సిపిఆర్ చేశారు. అనంతరం ఆసుపత్రికి తరలించారు. థియేటర్ వద్ద దాదాపు 200 మంది పోలీసులు మోహరించారు.



### బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను వ్యతిరేకిస్తూ

# ఇండోర్‌లో హిందువుల నిరసన ప్రదర్శన

ఇండోర్ జిల్లా కలెక్టర్ ఆశీష్‌సింగ్‌కు వినతిపత్రం అందజేత

**ఇండోర్ :** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ బుధవారం నాడు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్‌లో వేలాదిమంది హిందువులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర వాణిజ్య రాజధాని ఇండోర్‌లో నిర్వహించనున్న నిరసన ప్రదర్శనకు మద్దతుగా పలు వాణిజ్య సంస్థలు సగం రోజు (ఒక్క పూట) బంద్‌చేసి మద్దతు ప్రకటించారు. పొరుగుదేశమైన బంగ్లాదేశ్‌లో ఆగస్టు 5న షేక్‌హసీనా సారథ్యం వహించిన అవామీలీగ్ ప్రభుత్వం పడిపోయిన తర్వాత 50జిల్లాలలో 200కు పైగా దాడులు జరిగాయి. భారతదేశానికి పొరుగుదేశంగా ఉన్నటువంటి బంగ్లాదేశ్‌లో 170మిలియన్ల జనాభా ఉండగా అందులో దాదాపు 8శాతం మైనార్టీ హిందువులే. హిందూ సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారంనాడు ఇండోర్‌లోని లాల్‌బాగ్ ఏరియాలో వేలాది ప్రజలు గుమిగూడారు. అక్కడి నుంచి వారంతా ర్యాలీగా బయల్దేరి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. నిరసనకారులలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) కార్యకర్తలు సహా పెద్ద సంఖ్యలో మహిళలు, మతనాయకులు ఉన్నారు. నిరసనకారులు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేరిట రాసిన వినతిపత్రాన్ని ఇండోర్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సింగ్‌కు అందజేశారు. 'సకల హిందూ సమాజం' సమక్షంలో వినతిపత్రాన్ని అందజేస్తున్నామని తెలియజేసిన నిరసనకారులు బంగ్లాదేశ్‌లో మైనార్టీలు, హిందువుల మత స్వేచ్ఛకు ఎలాంటి ఆటంకం కలుగకుండా చర్యలు తీసుకునేలా అక్కడి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. మధ్యప్రదేశ్ నీటివనరుల మంత్రి తులసీరామ్ సిలావత్, ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ, బిజెపి ఎమ్మెల్యే ఉషా ఠాకూర్, ఇతర పార్టీల నాయకులు ఈ నిరసన ర్యాలీలో పాల్గొన్నవారిలో ఉన్నారు. బంగ్లాదేశ్‌లో హిందూ సమాజంపై జరుగుతోన్న దాడుల పట్ల వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ పౌరులు వారి దేశ రాజ్యాంగాన్ని అనుసరించకుండా మనుషుల్లా నడుచుకోని పక్షంలో భారతీయులుగా తాము కూడా వారితో ఎలాంటి వ్యాపారవ్యవహారాలు నిర్వహించబోమని, క్రీడల పోటీల్లోనూపాల్గొనబోమని బిజెపి ఎమ్మెల్యే ఉషా ఠాకూర్ హెచ్చరించారు.

# ట్రాఫిక్ వలంటీర్లుగా ట్రాన్స్‌జెండర్లు

పరీక్షలు నిర్వహించిన పోలీసు కమిషనర్ సివి ఆనంద్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ట్రాఫిక్ వలంటీర్లుగా ట్రాన్స్‌జెండర్లను నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన మేరకు హైదరాబాద్ పోలీసు కమిషనర్ సివి ఆనంద్ చర్యలు చేపట్టారు. ఈ మేరకు బుధవారం గోషామహల్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో వీరికి ఈవెంట్లను నిర్వహించారు. రన్నింగ్, జంపింగ్ ఇతర పరీక్షలు నిర్వహించారు. అర్హత సాధించిన వారికి ప్రత్యేకంగా ట్రాఫిక్ నిబంధనల అమలుపై శిక్షణ ఇచ్చి విధుల్లోకి తీసుకోనున్నారు. రాష్ట్రంలో వేల మందికిపైగా ట్రాన్స్ జెండర్లుంటే.. వారిలో నగరంలోనే వెయ్యి మంది ఉన్నట్లు అంచనా. ఆసక్తిగల వారిని గుర్తించి నియమించేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను గతంలోనే సిఎం ఆదేశించారు. ప్రస్తుతం ట్రాఫిక్ విభాగంలో పోలీసులు, హోంగార్డులు విధులు నిర్వర్తిస్తున్నారు. హోంగార్డుల తరహాలో ట్రాన్స్ జెండర్లను కూడా వాలంటీర్లుగా నియమించనున్నారు. అర్హులైన వారిని ఎంపిక చేసి పది రోజులపాటు ట్రాఫిక్ విధులపై శిక్షణ అందిస్తారు. వీరికి ప్రత్యేక యూనిఫాంతో పాటు ప్రతి నెల స్టైఫండ్ ఇవ్వనున్నారు.

# ఈ డిసెంబర్‌లోనే... యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభం!

జరుగుతున్న పనులపై నిరంతరం సమీక్షలు

మంత్రి భట్టి విక్రమార్క సహా పలువురు ఉన్నతాధికారుల పరిశీలన



**ప్రజాపక్షం / హైదరాబాద్**

ఈ డిసెంబర్‌లోనే దామరచర్లలోని యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని జాతికి అంకితం చేసే దిశగా ప్రభుత్వం వడివిడిగా అడుగులు వేస్తోంది. డిసెంబర్ 1 నుంచి 9 వరకు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు రాష్ట్ర వాప్తంగా జరుగనున్నాయి. డిసెంబరు 9న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా సచివాలయంలో ఏర్పాటు చేసిన 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని సిఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఈ క్రమంలోనే అటు యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టును ఈ డిసెంబర్‌లోనే ప్రారంభించేందుకు విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారి కృష్ణ భాస్కర్ , ఇతర ఉన్నతాధికారులు గురువారం యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో ఇప్పటికే 500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. దీనికి తోడు మరో 500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతూ పనులు జరుగుతున్నాయి. 202829 నాటికి తెలంగాణలో విద్యుత్ డిమాండ్ దాదాపు 22,288 మెగావాట్లు ఉంటుందని, 203435 నాటికి అది 31,809 మెగావాట్లకు పెరుగుతుందని అంచనా. ఈ క్రమంలో విద్యుత్ ఉత్పత్తి పెంపుదల తప్పని సరి అవుతోంది. ఇందుకోసం వైటిపిసి పనులను ప్రభుత్వం వేగవంతం చేయిస్తోంది. 5X 800 మెగావాట్ల యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ సూపర్ క్రిటికల్ ఉత్పత్తి కేంద్రాన్ని మే 2025 నాటికి అన్ని విధాలుగా పూర్తి చేసి రాష్ట్రంలో పెరుగుతున్న ఇంధనానికి అనుగుణంగా 4,000 మెగావాట్ల విద్యుత్‌ను అందజేస్తామని విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఇప్పటికే ప్రకటించారు. అంతే కాకుండా వైటిపిఎస్ మొదటి దశలో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు పంపేందుకు లింక్‌ను భట్టి విక్రమార్క ఇటీవల ప్రారంభించారు. ఈ క్రమంలో రెండో దశలో ఉత్పత్తి చేయాల్సిన విద్యుత్‌ను ఇప్పటికే గ్రిడ్ కు అనుసంధానం చేసినట్లు అధికారులు తెలిపారు.

### పనులపై తరుచూ సమీక్షలు

వచ్చే నెల డిసెంబర్‌లోనే వైటిపిసి ప్రారంభించేలా అక్కడ జరుగుతున్న పనులపై ఉన్నతాధికారులు నిరంతం చర్చిస్తున్నారు. ఇప్పటి వరకు విద్యుత్ శాఖ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా పలు మార్లు అధికారులకు ఫోన్ చేసి సమీక్షిస్తు వస్తున్నారు. పలువురు ఎఈలు , డిఈలు, ఎఇ ఆపరేషన్స్ అధికారులు యాదాద్రి పవర్ ప్లాంట్ పనుల తీరును పరిశీలిస్తు వస్తున్నారు. కాగా మిగిలిన మూడు దశలను వచ్చే మార్చి నాటికి పూర్తి చేసి మరో మూడు నెలల్లో అన్ని విధాలుగా ప్రాజెక్టును పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేనున్నారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్నప్పటికీ కొత్త ఇంధన విధానాన్ని ముందుకు తీసుకురాలేక పోయింది. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం, మంత్రులు పలు సార్లు సమీక్షిస్తూ యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనులను పూర్తి అయ్యేలా చూస్తున్నారు.

# ప్రకృతి వైపరీత్యాలకు కేంద్రం... మేడారం ఫారెస్ట్!



● మొన్న వరదలు, టోర్నడోతో అడవి విధ్వంసం ● నేడు మేడారం అడవుల కేంద్రంగా భూ ప్రకంపనలు ● పర్యావరణ నిపుణులకు పరీక్షగా మారిన ప్రాంతం

**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** ప్రకృతి వైపరీత్యాలకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు మేడారం అటవీ ప్రాంతం కేంద్రబిందువుగా మారింది. ఈ ప్రాంతంలో జరుగుతున్న వరుస సంఘటనలు ప్రజలకు ఆందోళన కలిగిస్తున్నాయి. బుధవారం ఉదయం 7.27 గంటల సమయంలో జరిగిన భూకంపం ములుగు అటవీ ప్రాంతంలోని మేడారం సమీపంలోని రామన్నగూడెం కేంద్రంగా చోటు చేసుకున్నట్టుగా అధికారులు నిర్ధారించారు. అలాగే ఇటీవల భారీ వరదలు చోటు చేసుకుని అనేక గ్రామాలు నీట మునిగా యి. అదే క్రమంలో భారీ టోర్నడో లాంటి సుడిగాలి చుట్టుముట్టి మేడారం అడవిలోని వందల ఎకరాల విస్తీర్ణంలో లక్ష చెట్లను నేలమట్టం చేసింది. ఈ ఘటనలో ఎన్నో ఏళ్లుగా ఉన్న భారీ వృక్షాలు సైతం నేలమట్టమై ఆ ప్రాంతంలో బయానక వాతావరణం ఏర్పడింది.




ప్రస్తుతం అదే అటవి కేంద్రంగా భూమి కంపించింది. దీంతో వరుసగా జరుగుతున్న సంఘటనలతో ములుగు జిల్లా ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతున్నది. ఈ ఏడాది సెప్టెంబర్ 4వ తేదీన మేడారం సమీపంలోని దట్టమైన అడవిలో చెట్లు ఒక్కసారిగా నేలకూలిన సంఘటన తీవ్ర చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. ఇప్పటికీ ఆ సంఘటనకు పూర్తి కారణాలను తెలుసుకోలేకపోయారు. నిపుణులు దానికి సంబంధించిన విశ్లేషణలో ఉన్నారు. ఈ సంఘటన జరిగిన మూడు నెలలకు డిసెంబర్ 4న బుధవారం రిక్టర్ స్కేల్ పై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించడం ఆందోళన కలిగిస్తుంది.గోదావరి పరివాహక ప్రాంతంగా ఉన్న మేడారం కేంద్రంగా 40 కిలోమీటర్ల లోతులో ఏర్పడిన ఈ భూకంపం ప్రభావం 225 కిలోమీటర్ల విస్తీర్ణం లో తెలంగాణ, ఏపీ, చత్తీస్‌ఘడ్, మహారాష్ట్రల్లోని పలు ప్రాంతాల్లో సంభవించినట్టుగా అధికారులు తెలిపారు. భూకంప తీవ్రత రిక్టర్ స్కేట్ పై 5.3గా నమోదయినట్టుగా ప్రాథమికంగా తెలుస్తోంది. భూకంపానికి గల కారణాలు ఏమిటీ అన్న విషయంపై సిస్మలాజికల్ విభాగం నిపుణు లు పూర్తిస్థాయిలో పరిశోధనలు జరుపుతున్నారు. గోదావరి నది పరివాహక ప్రాంతంతో పాటు సమీపంలో బొగ్గు గనులు కూడా ఉన్నాయి. దానికి పక్కనే గల భూపాలపల్లి జిల్లాలో సింగరేణి గనులు విస్తరించి ఉన్నాయి. ఈ క్రమంలో ములుగు జిల్లా మేడారం అటవీ ప్రాంతం కేంద్రంగానే జరిగిన భూకంపం సంచలనంగా మారింది. సెప్టెంబర్ 4న ములుగు జిల్లా మేడారం అటవీ ప్రాంతంలో ప్రకృతిలో పెను మార్పులు సంభవించిన సంగతి తెలిసిందే. సుడిగాలుల బీభత్సం కారణంగాలక్ష మేర చెట్లు నేలకూలిపోయాయి. సుడిగాలి తీవ్రత ఏ స్థాయిలో చోటు చేసుకుందంటే చెట్ల వడిపెట్టినట్టుగా చుట్టుకపోగా ఇరువైపులావంగిపోయాయి. మరికొన్ని చెట్లు అయితే చీలికలు కాగా ఇంకొన్ని కూకటి వేళ్లతో సహా పెకిలించబడ్డాయి. దేశంలోనే అత్యంత అరుదైన ఘటనగా అటవీ శాఖ అధికారు లు సెప్టెంబర్ 4న జరిగిన ఘటనపై వివరించారు. పరిశోధనలు జరిపేందుకు నిపుణులను కూడా రంగంలోకి దింపుతున్నామని అటవీ శాఖ అధికారులు అప్పుడు ప్రకటించారు. తాజాగా బుధవారం వచ్చిన భూకంపం కూడా ఇదే ప్రాంతంలో సంభవించిందని సిస్మోలాజికల్ విభాగం నిర్ధారించడం గమనార్హం. మేడారంలో గాలి దుమారం రేకెత్తిన ఘటన జరిగిన సరిగ్గా మూడో నెల రోజునే భూకం పం సంభవించిడం సంచలనంగా మారింది. సెప్టెంబర్ మొదటి వారంలో మేడారం అడవుల్లో ప్రకృతి ప్రళయం సృష్టించగా, డిసెంబర్ 4న భూ కంపం సంభవించడం గమనార్హం.ఈ ఘటన పరిశోధకులకు పరీక్షగా మారింది.మేడారం అడవుల్లో సెప్టెంబర్ 4న చోటు చేసుకున్న సుడిగాలుల ప్రభావంపై అటవీ శాఖ ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలన చేశారు. కానీ తాజాగా ఇదే ప్రాంతంలో వచ్చిన భూకంపం నిపుణుల పరిశోధనలకు ప్రతిష్టగా మారింది. అప్పుడు పరిసర ప్రాంతాల్లో పెద్ద వరదలు సంభవించి చెట్లు ధ్వంసం అయ్యాయి. కానీ ఇప్పుడు భూకంపం అదే అటవీ ప్రాంతం కేంద్రకంగా చోటు చేసుకోవడంతో పరిశోధకులు లోతుగా పరిశోధించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది



## వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాల పరిశీలన : కలెక్టర్

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** సెప్టెంబర్‌లో వచ్చిన భారీ వర్షాల కారణంగా వచ్చిన వరదలతో నష్టపోయిన ప్రాంతాలను కేంద్ర విపత్తు నిర్వహణ అంచనా నిపుణుల బృందం పరిశీలించారు. బుధవారం హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని బూరుగడ్డ లో నల్లచెరువు ట్యాంక్‌ను,చౌటపల్లి లోని ఊరచెరువు ట్యాంకును,మఠంపల్లిలోని మామిళ్ల చెరువును బృందం పరిశీలించారు. ఆయా ప్రాంతాలలో వరదల వల్ల జరిగిన నష్టాన్ని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ నిపుణుల బృందానికి వివరించారు. బూరుగడ్డలోని నల్లచెరువు తెగిపోవడం వల్ల 1570 ఎకరాలలో పంట నష్టం సంభవించిందని,సుమారు 360 ఎకరాలు వరదల వల్ల కొట్టుకుపోయాయని అగ్రికల్చర్ ఏవో తెలియజేశారు. రోడ్లు,ఇరిగేషన్ ట్యాంక్‌లు, నీటమునిగిన గృహాల గురించి, పశువుల ప్రాణనష్టం గురించి,ఆస్తి నష్టం గురించి కలెక్టర్ తెలియజేశారు. జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చూసిన సభ్యులు ఇరిగేషన్,పంచాయతీరాజ్,ఆర్‌అండ్‌బి,అగ్రికల్చర్, హార్టికల్చర్ లలో నష్టం జరిగినట్లు బృందం అంచనా వేశారు. పూర్తి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. జరిగిన నష్టానికి ఎంత పరిహారం అవసరమో నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విపత్తు నిర్వహణ అంచనా నిపుణుల బృందం సభ్యులు పవన్ స్వరూప్, శివ చిదంబరం, అజయ్ చౌరస్య,కె. విజయ్‌కుమార్, ఇమామ్,ఆర్ అండ్‌బి ఈఈ సీతారామయ్య,ఆర్డీవో శ్రీనివాసులు,మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి,ఇరిగేషన్ డీఈ రామ కిషోర్,డిప్యూటీ తహశీల్దార్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బెల్టుషాపులను అరికట్టాలని ధర్నా




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** పట్టణాలు, పల్లెలు, తండాల్లోని బెల్టుషాపులను ఎక్సైజ్, పోలీస్ అధికారులు అరికట్టాలని పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రవి నాయక్, పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సక్కలు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట పివైఎల్, పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎక్సైజ్ ఎస్ఐకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నాలుగైదు బెల్టుషాపులను నిర్వహిస్తుండడంతో అనేక మంది మద్యానికి బానిసై ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. గంజాయి, కొకైన్, హెరాయిన్ వంటి మత్తుపదార్థాలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నాటుసారాయి, మద్యంను అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో తమ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు రామలింగమ్మ, కావ్యా, సైదమ్మ, మంగమ్మ, జయసుధ, సామ ఉపేంద్ర, వీరబోయిన లింగయ్య, ప్రవీణ్, అశోక్ రెడ్డి, పిడమర్తి భరత్ పాల్గొన్నారు.

## ఫుడ్‌పాయిజన్‌పై సమగ్ర విచారణ



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** రాష్ట్రంలోని గురుకులాలు, సంక్షేమ హాస్టలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల కాలంలో జరిగిన ఫుడ్ పాయిజన్‌పై ఘటనలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి బాధ్యుతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రొగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఫెరడేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 31 నుండి ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలను అమలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మంచినీటిని అందించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భవనాల్లో నిర్వహిస్తున్న సంక్షేమ హాస్టల్‌లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌ఎఫ్ నాయకులు రవి, శ్రావణ్, ప్రియదర్శిని, వెన్నెల, విఘ్నేష్, బన్ని, ప్రేమ్ కుమార్, అరుణ్, వరుణ్ పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రిని నియమించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో సమస్యలతో విద్యావ్యవస్థ చిన్నాభిన్నమవుతుందని రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ జాతీయ అధ్యక్షులు బత్తిని శంకర్ అన్నా రు. బుధవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆర్‌విఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడిగా మామిడి శోభన్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్గ్ కొల్లోజు శివకృష్ణలకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా స్కాలర్‌షిప్‌లు విడుదల చేకపోవడంతో విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడి నేటికి సంవత్సరం పూర్తి అయిన విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడంతో విద్యావ్యవస్థ కుటుపడిందన్నారు. ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో కొత్తపల్లి సాయి కుమార్, వీరబాబు, నవీన్, విజయ్, నాగయ్య, ఉపేందర్, వినోద్, మహేందర్, సతీష్, కమలాకర్, మహేష్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ అవార్డు

**ప్రజాపక్షం/మూసాపేట్ :** మహబూబ్‌నగర్ జిల్లాలో మంగళవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి జిల్లాస్థాయిలో కూలీలకు ఎక్కువ పనిదినాలు కల్పించినందుకు జానంపేట గ్రామ ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ గా పి.రామకృష్ణకు, పంచాయితీ కార్యదర్శి మాధవి, ఏపీవో పులేందర్ , టెక్ని అసిస్టెంట్ సుజితకు కలెక్టర్ విజయేందిర బోయ డిఆర్‌డిఓ పిడి నరసింహులు గార్ల చేతుల మీదుగా ఉత్తమ అవార్డు రావడం జరిగింది.



# విద్యా రంగానికే పెద్దపీట

### పిఏపల్లి మోడల్ హాస్టల్ విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్ జరగలేదు..

### చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన ఎంఎల్‌ఎ



**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండ నియోజకవర్గంలోని పిఏపల్లి మండల మోడల్ స్కూల్ విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన తెలుసుకున్న దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలు నాయక్ బుధవారం దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ బాలునాయక్ మాట్లాడుతూ పిఏపల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఎలాంటి ఫుడ్ పాయిజన్ కు గురికాలేదని, విద్యార్థులకు కడుపునొప్పి రావడంతో అస్వస్థతకు గురికాగా మంగళవారం రాత్రి దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారని అన్నారు. వైద్య అధికారులు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు.గత మూడు రోజులుగా సరైన ఆహారం తీసుకోకపోవడంతో విద్యార్థులు డిహైడ్రేషన్‌కు గురయ్యారని అన్నారు. అనంతరం గురుకులు హాస్టల్లో ని తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందిని అడిగి తెలుసుకొని పాఠశాలలోని మౌలిక సదుపాయాలు, చెత్త, మరుగుదొడ్ల నిర్వహణ, సీజనల్ జ్వరాల దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసి విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులను ఆదేశించారు. సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, పాపానాయక్, రాంసింగ్, హరికృష్ణ, పరమేశ్వర్, వెంకట్‌రెడ్డి, బాబురాం, సుభాష్, మకట్‌లాల్, ఆర్డీవో రమణారెడ్డి, డిఎంహెచ్‌వో, హాస్పటల్ సూపరిండెంట్ మంగ్త తదితరులు పాల్గొన్నారు.




## విజయోత్సవంలో భాగంగా వనదర్శిని

**ప్రజాపక్షం/యాదాద్రి :** యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో వన దర్శిని కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఆంజనేయ అభయారణ్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అడవులు పెంచడం ద్వారా కలిగే లాభాలను అటవీ శాఖ అధికారులు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కూడా మొక్కలను పెంచడం ద్వారా కలిగే లాభాలను చిన్నతనం నుండే నేర్చుకోవాలని భావితరాలకు శ్వాస వాయువును అందించేది అడవులు మాత్రమే అని తెలిపారు. కృషి ఉంటే పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థులు కూడా కృషి పట్టుదలతో ముందుకు పోయి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమం రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా పరిషత్ సిఈఓ శోభా రాణి, అడిషనల్ డిసిపి లక్ష్మీ నారాయణ, ఏసిపిలు రమేష్, రవికిరణ్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి పద్మజరాణి, డిపిఓ సునంద, జిల్లా అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు కొర్రీలు పెడితే సహించం

### సిసిఐ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం



**ప్రజాపక్షం/మునుగోడు :** పత్తి కొనుగోలు విషయంలో తేమ సాకుతో రైతులకు కొర్రీలు పెడితే సహించేది లేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిసిఐ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని కొంపెల్లి గ్రామంలో జై బిందు కాటన్ మిల్లును ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు తెమశాతం పేరుతో ఒకటి నుండి రెండు కింటాలు కోత కోస్తున్నారని దిగుమతికి రెండు నుంచి మూడు రోజులు సమయం పడుతుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు రైతులు కొనుగోలు కేంద్రానికి వచ్చిన పత్తిని నాలుగైదు రోజులు దిగుమతి చేసుకోకుండా ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని సిసిఐ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు వాతావరణ పరిస్థితులు మారిన నేపథ్యంలో మిల్లుకు వచ్చిన పత్తి ట్రాక్టర్లు వచ్చిన వెంటనే తేమ శాతాన్ని చెక్ చేయాలని వచ్చిన ట్రాక్టర్ ను వచ్చినట్లే దిగుమతి చేసుకుని రైతులను ఇబ్బంది పెట్టొద్దన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, నారాబోయిన రవి, వేదిరే విజయేందర్ రెడ్డి, ఒట్టి కోటి శేఖర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,జాల వెంకన్న యాదవ్, తాటికొండ సైదులు, మేకల మల్లయ్య,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి, పాల్వాయి జితేందర్ రెడ్డి,ఎండి అన్వర్,జంగిలి నాగరాజు,జాల మణి,బోయపర్తి ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# రైస్ మిల్లుల్లో టాస్క్‌ఫోర్స్ దాడులు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి మండల వ్యాప్తంగా ఉన్న అన్ని రైస్ మిల్లులో టాస్క్ ఫోర్స్ అధికారులు బుధవారం వరుస దాడులు నిర్వహించారు. సివిల్ సప్లై ఓఎస్డి అంజయ్య బృందం ఆధ్వర్యంలో రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సిఎంఆర్ బియ్యాన్ని ఇవ్వకుండా గండి కొట్టే విధంగా తప్పించుకుంటూ ఉన్న సదరు యజమానుల రైస్ మిల్లులపై తనిఖీ చేపట్టి పేరుకుపోయిన ధాన్యపు నిల్వలను వాటి భద్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై ఓఎస్‌డి అధికారి మాట్లాడుతూ ముఖ్యంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రభుత్వానికి సీఎంఆర్ కింద రూ17.67 కోట్లకు పైగా విలువ చేసే బియ్యం బాకీ ఉన్నాడని తెలిపారు. దురదృష్టవశాత్తు రైస్ మిల్లులో ఉన్న ధాన్యానికి భద్రత కల్పించే చర్యలు అధికారులు కానీ సంబంధిత వర్గాలు కానీ తీసుకోలేదని అన్నారు నిర్లక్ష్యం వహించిన బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. 2022/23 రబీ ధాన్యం కింద పంపిన నిధులకు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సిఎంఆర్ బియ్యాన్ని ఇవ్వకుండా బాకీ ఉన్నందున ఈ తనిఖీలు చేపట్టామని చెప్పారు.సదరు రైస్ మిల్లు యజమాని శ్రీనివాస్ కొంత మంది భాగస్వాములతో ఐదు ఎకరాల భూమిని లీజుకు తీసుకొని 2017నుండి రైస్ మిల్లును నడుపుతున్నాడని ప్రభుత్వం ఇచ్చిన ప్యాడిని



మిల్లింగ్ చేసి తిరిగి ప్రభుత్వానికి సీఎంఆర్ ఇవ్వడం లేదని తెలిపారు. కొంత ధాన్యం తడిసి మరికొంత ధాన్యం కాలిపోయి అస్తవ్యస్తంగా ధాన్యపు బస్తాలు ఉన్నాయని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా పై అధికారులకు నివేదిక సమర్పిస్తామని అన్నారు. సివిల్ సప్లై ఎమ్మార్వో కమాల్ పాషా, ఆర్ఐ, ఏఆర్ఐ డిటి బాలమణి ఎస్త్రు పుల్లయ్యత పాల్గొన్నారు.

# మఠంపల్లి ఎస్సై రామాంజనేయులు సస్పెండ్

### మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ ఉత్తర్వు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రామాంజనేయులు సస్పెండ్ అయ్యారు. పలు అవినీతి ఆరోపణల నేపథ్యంలో మఠంపల్లి ఎస్సైని తొలగిస్తున్నట్లు తెలంగాణ మల్టీ జోన్2 ఐజీ సత్యనారాయణ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాలలోకి వెళితే మట్టపల్లికి చెందిన ఒక వ్యక్తి అమెరికాలో స్థిరపడ్డారు. ఆ వ్యక్తికి చెందిన కారు మట్టపల్లిలో ఉండటంతో తన సొంత అవసరాల కోసం వినియోగించుకుని తిరిగి ఇస్తానని ఎస్సై రామాంజనేయులు కారును తీసుకోవడం జరిగింది. రోజులు గడుస్తున్నా కారును తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుండటంతో విసిగెత్తిని కారు యజమాని డీజీపీ తోపాటు జిల్లా ఎస్పీకి ఈమెయిల్ ద్వారా పిర్యాదు చేయడం జరిగింది. స్పందించిన అధికారులు ఎస్సైపై విచారణకు ఆదేశించారు. అధికారుల విచారణలో కారు ఘటనతో పాటు, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాలో పెద్ద ఎత్తున ముడుపులు తీసుకున్నట్లు తేలిసింది. గోవులతో ఆంధ్రప్రదేశ్‌కు వెళుతున్న కంటేనర్‌ను పట్టుకుని ముడుపులు అందకపోవడంతో కంటేనర్‌ను ఎండలోనే ఉంచడం వలన ఊపిరి ఆడక గోవులు కంటేనర్ లోనే మృతి చెందాయి. ఆ సమయంలోనే సస్పెండ్ అవుతారని అనుకున్నా అందులో నుండి ఎలాగో బయటపడ్డారు. అలాగే ఒక మహిళను మోసం చేసినట్లు సమాచారంతో పాటు, మఠంపల్లి మండలంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో సూర్యాపేట జిల్లా అనంతగిరి,నల్లగొండ జిల్లా చింతపల్లి పోలీస్‌స్టేషన్లో విధులు నిర్వహిస్తూ సస్పెండ్‌కు గురయ్యారు. అప్పుడు కూడా పలు అవినీతి ఆరోపణలతోనే రామాంజనేయులు సస్పెండ్ అయ్యారు. ఇప్పుడు మరోసారి అవినీతి ఆరోపణలు రావడంతోనే ఎస్సై రామాంజనేయులును విధుల నుండి తొలగిస్తున్నట్లు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

## యువ వికాసానికి గ్రూప్4 విద్యార్థులు



**ప్రజాపక్షం / గద్వాల :** జిల్లాలో టిజిపిఎస్సి గ్రూప్4 పరీక్షల్లో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు పెద్ద పల్లిలో జరిగే యువ వికాసానికి హజరవుతున్నారని జిల్లా అధనపు కలెక్టర్ నర్సింగ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా పెద్దపల్లిలో జరిగే యువవికాస కార్యక్రమంలో టిజిపిఎస్సీ గూప్ 4 ద్వార జిల్లాలో 98 మంది ఉద్యోగాలకు ఎన్నికైన అభ్యర్థులకు సి.ఎం.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తున్నారని ఆయన తెలిపారు. 3 బస్సులో వెళుతున్న అభ్యర్థులకు జెండా ఊపి ప్రారంభించారు. అభ్యర్థులకు ప్రయాణం సమయంలో మంచినీరు భోజనం సౌకార్యాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటవీర భద్రప్ప,ఎస్సీకార్పోరేషన్ ఈడి రమేష్‌బాబు పాల్గొన్నారు.

### గురుకుల, మోడల్ హాస్టళ్ల

# గత ఏజెన్సీ టెండర్లను తొలగించాలి...

### ఎంఎల్‌ఎ, ఆర్‌డిఒలకు వినతి పత్రం అందించిన ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు



**ప్రజాపక్షం/దేవరకొండ:** ఫుడ్ పాయిజన్ కారణంగా దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పిఏపల్లి మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థులను బుధవారం ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోని, భవిష్యత్తులో మళ్ళి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, ఖాళీగా ఉన్న కేర్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని, గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏజెన్సీలను రద్దు చేయాలని సివిల్ సప్లై నుండి హాస్టల్స్‌కి వస్తున్న బియ్యాన్ని దళారులు, మార్చి రిసైక్లింగ్ బియ్యాన్ని పంపడం ద్వారా ఫుడ్ పాయిజన్‌కి ప్రధాన కారణం అవుతుందని వీటిని వెంటనే అరికట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్, ఆర్డీవో రమణారెడ్డికి సమస్యలను వివరించి ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు వినతి పత్రం అందజేశారు.

# పలు సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు

**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి:** ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లాలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల నిమిత్తం రానున్నందున అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రాక ఏర్పాట్ల విషయమై ముందుగా ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో సూర్యాపేట జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్, రెవిన్యూ, పోలీస్,ఇరిగేషన్,తదితర అధికారులతో సమావేశం నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే ప్రదేశాలు, అక్కడ చేయవలసిన ఏర్పాట్లు ,పోలీస్ బందోబస్తు, తదితర అంశాలపై చర్చించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి,ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఈనెల 7న జిల్లాకు రానున్నారని తెలిపారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి బ్రాహ్మణ వెల్లెముల ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కింద బ్రాహ్మణ వెల్లెముల డెలివరీ చానల్స్ ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం దామరచర్ల మండలం వై టి పి ఎస్ యూనిట్ 2 ను ప్రారంభించనున్నారని, అలాగే మెడికల్ కళాశాల ప్రారంభం ,నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన, మున్సిపాలిటీ లో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు .సూర్యాపేట జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని ఇందుకుగాను నల్గొండ జిల్లా పోలీస్ సిబ్బందిని, అధికారులను ఆయా కార్యక్రమాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నూటికి నూరు శాతం బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో అదనపు జె సి.శ్రీనివాస్, అడిషనల్ ఎస్‌సి రాములు నాయక్, ఇరిగేషన్ సి ఈ అజయ్ కుమార్,ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు,నల్లగొండ ఆర్డీవో అశోక్ రెడ్డి,డిఎస్‌పి శివరాంరెడ్డి, రెవెన్యూ ,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# మహాప్రభో... మామొర ఆలకించండి

### ఇండ్లల్లోకి చేరుతున్న దుమ్ము,బూడిద,వరిపొట్టు

### శంకరసాయి రైస్ ఇండస్ట్రీస్ ముందు నిరసన

### పొల్యూషన్ బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** మా మొర ఆలకించండీ... మహాప్రభో... అంటూ బుధవారం మహిళలు శంకరసాయి రైస్ ఇండస్ట్రీస్ ముందు నిరసన వ్యక్తం చేశారు. వివరాలలోకి వెళితే హుజూర్‌నగర్ పట్టణంలోని మాధవరాయుని గూడెం స్టేజీవద్ద నున్న శంకరసాయి రైస్ ఇండస్ట్రీస్ నుండి వచ్చే దుమ్ము,బూడిద, వరిపొట్టు తమ ఇండ్లల్లోకి వచ్చి చేరుతుందని, వారి ఇండ్లల్లో పడిన బూడిదను రైస్‌మిల్లు యాజమాన్యానికి చూపించేందుకు బస్తాలలో తెచ్చారు. వారు అందుబాటులో లేకపోవడంతో ఆ బూడిదను మిల్లులోనే పోశారు. ఆ బూడిదను చూసిన వారు సైతం అవాకయ్యారు. తమ ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయంటూ రైస్‌మిల్ యజమానులతో మాట్లాడేందుకు రాగా రైస్‌మిల్లు యజమానులు ఎవరూ కూడా అందుబాటులో లేరు. వారికి ఫోన్ లు చేయగా అందుబాటులో లేమని, రేపు వస్తాం, మాపు వస్తాం అంటూ సమాదనమిచ్చారు. ధీనితో వారు రైస్ మిల్లు ముందు నరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ప్రజాపక్షంతో మాట్లాడుతూ శంకరసాయి రైస్ ఇండస్ట్రీస్ నుండి వచ్చే దుమ్ము, బూడిదతో తమ ఇల్లంతా గుల్లవుతుందని,ఉతికి ఆరేసిన బట్టలు పాడవడమేకాకు,తాము వండుకున్న వంట కూడా బూడిద పాలవుతుందని తెలిపారు. రైస్‌మిల్లు నుండి వచ్చే వ్యర్థాల వలన తమ అరోగ్యాలు కూడా దెబ్బతింటున్నాయని,దగ్గు,జలుబులతోపాటు పసిపిల్లలకు వాంతులు అవుతున్నాయని తెలిపారు. ఇదే విషయమై గతంలో రైస్‌మిల్లు యజమానులతో మాట్లాడటం జరిగిందని, ఆ సమయంలో మిల్లు యజమానులు మా మిల్లు ముందా, మీకాలనీ ముందా అంటూ అర్ధం పర్ధం లేని ప్రశ్నలు అడిగారని తెలిపారు. పొల్యూషన్‌బోర్డు వారు వెంటనే తమ మొర ఆలకించి శంకరసాయి రైస్ ఇండస్ట్రీస్‌పై తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

## మాదిగ సంఘాల పోరాట ఫలితమే వర్గీకరణ తీర్పు



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** మందకృష్ణ మాదిగ కొన్ని రాజకీయ పార్టీలకు తొత్తుగా మారడంతో ఎస్‌సి వర్గీకరణకు ఆలస్యమైందని మాదిగ సంఘాల మహాకూటమి రాష్ట్ర చైర్మన్ పోకల కిరణ్ మాదిగ ఆరోపించారు.బుధవారం పట్టణంలోని అంబేద్కర్ స్ఫూర్తి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మాదిగ సంఘాలు చేసిన పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు ఎస్‌సి వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిందని మంద కృష్ణ మాదిగ వల్ల వర్గీకరణ తీర్పు రాలేదని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు ఎస్‌సి వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని అసెంబ్లీలో చర్చించి వర్గీకరణకు మద్దతు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఐ పార్టీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నకరికంటి సంజీవరావు,బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగన్న గౌడ్, జిల్లా ఇంచార్జ్ గోసంగి శ్రీనివాస్, బూసిపాక వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ఆదిమల్ల శంకర్, జిల్లా అధ్యక్షులు ధర్మపుంర శ్రీనివాస్,జిల్లా ఇన్చార్జిలు పోలేపల్లి ఉదయ్ కుమార్, పోకల రవికుమార్, రాంప్రసాద్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనం నిర్మించాలి

ప్రజాపక్షం/నార్సింగి: అంబేద్కర్ భవనం నిర్మించాలని మణికొండలో బిఆర్ఎస్ నాయకులు బుధవారం సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం దూళిపాళ్ల మాట్లాడుతూ అంబేద్కర్ పేరున పుప్పాలగూడ పాత గ్రామ పంచాయతీ ఆఫీసు వద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయాలన్నారు. నరసింహ స్వామి గుడి ప్రక్కనుండి శ్మశాన వాటికకు వెళ్ళడానికి దారి పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నవీన్‌కుమార్, కుంబగళ్ళ ధనరాజ్, విఠల్, ప్రకాశ్, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, ఉపేంద్రనాద్‌రెడ్డి, నాయుడు, గణేష్, ఏర్పుల శ్రీకాంత్, సుమన్, శ్రీబాబు, నరసింహ, రమేష్, ప్రవీణ్, కిరణ్, ఆరీఫ్ పాల్గొన్నారు.

# మహానగరి

## శాంతిభద్రతల పరిరక్షణకు సహకారం

ప్రజాపక్షం/షాద్‌నగర్: శాంతిభద్రతల పరిక్షణ కోసం ప్రజలందరు సహకరించాలని షాద్‌నగర్ ఎసిపి రంగస్వామి కోరారు. బుధవారం షాద్‌నగర్ పరిసరా ప్రాంతాల్లో ఫాంహౌజ్‌లు, లాడ్జీలు, హోటళ్ళు, బెల్టు షాపులు, కిరాణా దుకాణాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎసిపి రంగస్వామి మాట్లాడుతూ ఇటీవల బ్యాంకులు, ఎటిఎంలు, శివారు కాలనీల్లో దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయని, అనుమానాస్పద స్థితిలో తిరుగుతున్న వారి పట్ల ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అసాంఘీక శక్తులు ఫామ్‌హౌజ్‌లు, లాడ్జీల్లో తలదాచుకునే అవకాశాలు ఉన్నాయని, వాటిని దృష్టిలో పెట్టుకొని తనిఖీలు చేస్తున్నామని వివరించారు.

## కాలనీలకు సరిహద్దులు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు



ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :వెంకటేశ్వర కాలనీ, జక్కిడి రామ్‌రెడ్డి కాలనీల మధ్య సరిహద్దులను బుధవారం హయత్ నగర్ మండల సర్వే అధికారులు కాలనీలకు బౌండరీ లైన్‌ను సరిచేశారు. వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు పి. కృష్ణ, సిపిఎం నాయకులు నరసింహ లు కలిసి జక్కిడి రాంరెడ్డి కాలనీ వాసులకు ఇల్లు నిర్మాణం చేస్తున్నవారికి బెదిరిస్తున్నారని జక్కిడి రాంరెడ్డి కాలనీ అధ్యక్షులు జక్కిడి సంజీవరెడ్డి అరోపించారు. 1985లో 132 సర్వే నెంబర్‌లో లేఔట్‌ను ఏర్పాటు చేసి జక్కిడి రాంరెడ్డి కాలనీ పేరుతో ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నామని చెప్పారు. తమ సరిహద్దులో ఉన్న వెంకటేశ్వర కాలనీ పేరుతో పట్టాలు పొంది ఇండ్ల నిర్మాణాలు చేపట్టారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన పట్టాలలో ప్రస్తుతం లబ్ధిదారులు ఎవరు లేనప్పటికీ అట్టి పట్టాలను కొనుగోలు చేసిన వారు మాత్రమే ఇండ్ల నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్నారని తెలిపారు. దీంతో ప్రభుత్వ సర్వే ప్రకారం పట్టా ల్యాండ్, ప్రభుత్వ ల్యాండ్‌కు సంబంధించిన వాటిని నక్ష ప్రకారం హద్దులు పెట్టారు. దీనిపై సర్వే చేసిన రెవిన్యూ అధికారులు నక్ష ప్రకారమే కాలనీ వాసులు ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ నర్సింహ, సర్వే అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడవచ్చు




ప్రజాపక్షం/సరూర్ నగర్: రక్తదానం చేయడంతో ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడవచ్చు అని షైన్ వెవ్ చారిటబుల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ముస్తఫా అన్నారు. బుధవారం చైతన్యపురిలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని పలువురు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానాన్ని చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ముస్తఫా మాట్లాడుతూ ఒక్క బ్లడ్ డోనర్ నుండి సేకరించిన రక్తం ద్వారా తెల్ల రక్త కణాలు, ఎర్ర రక్త కణాలు ఇద్దరు నుండి ముగ్గురికి అందించవచ్చు అని అన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యవంతులుగా తయారవుతారని తెలిపారు.రక్తదాన నిర్వహించుటకు సహకరించిన కంపెనీ మేనేజర్ లక్ష్మికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రక్తదానం చేసిన వారికి జ్ఞాపకనే అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి విజయ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి ఆర్థిక సహాయం అందజేసిన లయన్స్ క్లబ్



ప్రజాపక్షం/శేరిలింగంపల్లి: హఫీజపేట్ ప్రాంతానికి చెందిన కృష్ణ అనే వికలాంగునికి ఆరోగ్య చికిత్స కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ ఆర్థిక సహాయం అందజేశారు. చందానగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ రూపాయలు 10 వేల నగదును అందచేశారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకోడానికి సహాయ కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమలో క్లబ్ అధ్యక్షుడు బిమధుసూదన్ రెడ్డి, ప్రదానకార్యదర్శి సింగరెడ్డి శాంతి భూషణ్ రెడ్డి, బర్కా మల్లేష్ యాదవ్, మారం ప్రసాద్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి



ప్రజాపక్షం/అబ్దులాపూర్‌మెట్ : ప్రజల కనీస అవసరాలైనా మౌలిక సౌకర్యాల కల్పనకు కృషిచేస్తున్నామని మునిసిపల్ చైర్‌పర్సన్ పాదుగుల జయశ్రీ రాజు అన్నారు. బుధవారం పెద్ద అంబర్‌పేటలోని 7వ వార్డులో సిసి రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దండెం క్రిష్ణరెడ్డి. కమిషనర్ రవీందర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్ పసుల రాజేంద్రర్ పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్



ప్రజాపక్షం/ఎల్‌బి నగర్: కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది పాలనతో రాష్ట్ర ప్రజలను మోసగించారని రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామా రంగారెడ్డి, బిఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బుధవారం బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని సౌత్ ఈస్ట్ బేకరీ నుంచి వనస్థలిపురం రైతు బజార్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాది కాలంలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం వైఫల్యం చెందారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఆరు గ్యారంటీలు ఎటు పోయాయని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్‌బి నగర్ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు కొంతం నవకిషోర్ రెడ్డి, నూతి శ్రీనివాస్, విష్ణువర్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నగర శుభ్రతకు జిహెచ్‌ఎంసి చర్యలు

### మేయర్ గద్వాల్ విజయలక్ష్మి






ప్రజాపక్షం/హైదరాబాద్ : నగర శుభ్రతను మెరుగుపరిచే దిశగా పలు కీలక చర్యలు చేపటినట్టు జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం జూబ్లీహిల్స్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి పారిశుధ్య కార్మికులకు రిక్షాలు, వీల్ బారోల్, పుష్ కార్టలను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... నగర పరిశుభ్రత కోసం 1500 చెత్త రిక్షాలు (ట్రై సైకిళ్లు) కొనుగోలు చేసి, ప్రతి సర్కిల్‌కు 50 చొప్పున అందించామన్నారు. అదేవిధంగా 1500 వీల్ బారోల్,పుష్ కార్ట్ లు కొనుగోలు చేసి ప్రతి సర్కిల్ కు 50 వీల్ బారోల్,పుష్ కార్ట్ లను అందుబాటులో ఉంచామని తెలిపారు. కార్యక్రమంలో జూబ్లీహిల్స్ సర్కిల్ మెడికల్ ఆఫీసర్ భార్గవ్ నారాయణ, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగులు అన్నిరంగాల్లో సత్తా చాటాలి

దివ్యాంగులు సవ్యాంగులకు ధీటుగా అన్నిరంగాల్లో సత్తా చాటాలని జిహెచ్‌ఎంసి మేయర్ విజయలక్ష్మి సూచించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా బుధవారం ఖైరతాబాద్ జోన్ జూబ్లీహిల్స్ సిఎం టిఐ ట్రైనింగ్ సెంటర్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి దివ్యాంగులకు ఉపకరణాలు, ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. దివ్యాంగులు పట్టుదలతో అన్ని విధాల మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఏ విషయంలోను నిరుత్సాహ పడవద్దని, తమ వైకల్యాన్ని అధిగమించి అనుకున్నది సాధించాలని సూచించారు. ప్రభుత్వం దివ్యాంగులకు అన్ని విధాల సహకరిస్తుందని తెలిపారు. అనంతరం అక్కడే వైద్య శిబిరాన్ని సందర్శించి, పరీక్షలను, మందులను పరిశీలించారు. కార్యక్రమంలో యుసిడి అదనపు కమిషనర్ చంద్రకాంత్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, ఆర్పీలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, లబ్ధిదారులు, దివ్యాంగులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఒమర్ అలీపై ఎసిబికి ఫిర్యాదు

### ఆయన అక్రమాలపై చర్యలు తీసుకోండి

### రాష్ట్ర ప్రభుత్వానికి రాచాల విజ్ఞప్తి



ప్రజాపక్షం /ఖైరతాబాద్ : అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారి ఉద్యోగులను, అధికారులను వేధింపులకు గురిచేస్తున్న ఎక్సైజ్‌సూపరింటెండెంట్ సయ్యద్ ఒమర్ అలీపై విచారణ చేపట్టి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం బషీర్‌బాగ్ దేశోద్ధారకభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ నాంపల్లిలోని ఎక్సైజ్‌శాఖ డైరెక్టరేట్‌లో ఒమర్‌అలీ అక్రమాలపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేశామని తెలిపారు. 20 ఏండ్లుగా ఒకేచోట పనిచేస్తూ ఒమర్ అలీ తనకున్న అధికారాన్ని అడ్డం పెట్టుకొని అధికారులను, ఉద్యోగులను బ్లాక్ మెయిల్ చేసి వందల కోట్లు సంపాదించినట్టు ఆరోపణలు ఉన్నాయన్నారు. అడిగినంత డబ్బు ముట్టజెప్పనందుకు పదోన్నతులు పొందిన దాదాపు 50 మంది ఎస్‌ఐలను పాత స్థానాలకు పంపించిన ఘనుడు అని ఆయన అన్నారు. ఆయన అక్రమ ఆస్తులపై ఎసిబికి కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. సమావేశంలో బిసి పొలిటికల్ జెఎసి సలహాదారు బడేసాబ్, బిసి విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామ్మూర్తిగౌడ్, నేతలు గాలిగల్ల సాయిబాబా, రఘురాం గౌడ్, వెంకట్, వెంకన్న, మహేశ్ పాల్గొన్నారు.

## ఉచితంగా విద్య, వైద్యం

### తెలంగాణ యువశక్తి పార్టీ డిమాండ్




ప్రజాపక్షం/ఖైరతాబాద్ : ప్రజలకు అత్యంత అవసరమైన విద్య, వైద్యం ఉచితంగా అందజేయాలని తెలంగాణ యువశక్తి పార్టీ అధ్యక్షుడు బి.రామోహన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి టి.నరేందర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఆయన మాట్లాడుతూ ఎక్కడా చూసిన అవినీతి కూరుకుపోయిందని, సొమ్ము చెల్లిస్తేనే ఫైలు కదులుతుందని పేర్కొన్నారు. సమాజంలో ఇలాంటి నీచమైన సంస్కృతి చూసి వచ్చే భావితరాలు మరింత చెడిపోయే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తంచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనుల్లో 2లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. అవినీతి జాఢ్యాన్ని పారదోలేందుకు యువత రాజకీయాల్లో కి రావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ తరపున అన్ని నియోజకవర్గ స్థానాల్లో యువతకు సీట్లు ఇస్తామని చెప్పారు. సమావేశంలో పార్టీ ఉపాధ్యక్షులు వి.రాజమల్లయ్య, సంయుక్త కార్యదర్శి ఆంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి

### యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్



ప్రజాపక్షం/షాద్‌నగర్: గ్రామీణ ప్రాంతాల నుండి రాష్ట్ర స్థాయి వరకు యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయనున్నట్లు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్ ముదిరాజ్ వివరించారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో షాద్‌నగర్ యువకులు సత్తా చూపించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అందె మోహన్ ముదిరాజ్ రెండోసారి విజయం సాధించారు. 8695ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. షాద్‌నగర్ అసెంబ్లీ అధ్యక్షుడిగా పులిమామిడి రాజేష్‌గౌడ్ 4710ఓట్లతో విజయం సాధించగా పట్టణ అధ్యక్షుడిగా సాయివంశీ 747ఓట్లతో గెలిపొందారు. ఈ సందర్భంగా అందె మోహన్ ముదిరాజ్ మాట్లాడుతూ తనకు అధిక ఓట్లు వేసి గెలిపించిన యువతకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజలకు సౌకర్యవంతంగా పార్కుల అభివృద్ధి

### ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



ప్రజాపక్షం/చంపాపేట : ప్రజలకు ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని అందించే పార్కులను మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం లింగోజిగూడ డివిజన్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రియదర్శిని పార్కులో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కుకు వచ్చే సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు సదుపాయాలు కల్పించేందుకు అనేక ఆధునిక మార్పులు చేపడుతున్నామని అన్నారు. పార్కు ముఖద్వారం అందమైన నెమలి ఆకారంతో నిర్మాణం పనులు చేస్తున్నమని అన్నారు. ఓపెన్ జిమ్, వాలీబాల్ కోర్టు, చిన్న పాటి ఆట స్థలాలు, కొత్త బెంచీలు అత్యధునిక మరుగుదొడ్లు, కనువిందు చేసేలా పచ్చదనం పనులు, అదనంగా బోర్ కూడా వేయించడం జరుగుందని అన్నారు. వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సైతం క్రియాశీలకంగా పనిచేసి పార్కుల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. కార్యక్రమంలో లింగోజిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, రాకేశ్ ఠాకూర్, తోట రాజశేఖర్‌రెడ్డి, భాస్కర్ గంగపుత్ర, తిలక్‌రావు, జగన్నాథ్‌రెడ్డి, మధుసాగర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ క్రీడల్లో పాల్గొనేందుకు ఆన్‌లైన్‌లో నమోదు

### ఎంపిడిఒ అపర్ణ

ప్రజాపక్షం/షాబాద్ : సిఎం కప్ క్రీడా పోటీలో పాల్గొనేందుకు ఆసక్తి గల యువ క్రీడాకారులు తప్పని సరిగా ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసుకోవాలని ఎంపిడిఒ అపర్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిఎం కప్ క్రీడాపోటీలు ఫుట్‌బాల్, కబడ్డి, కోకో, వాలీబాల్, యోగా తదితర క్రీడా అంశాలను ఈనెల 7 నుండి ఫిబ్రవరి 8 వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గతల క్రీడాకారులు, యువతీ, యువకులు క్రీడలో పాల్గొనేందుకు వైబ్‌సైట్‌లో హెచ్‌టిటిపిఎస్:సిఎంకప్2024. తెలంగాణ.జిఒవి.ఇన్.ద్వారా ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. అన్‌లైన్ అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శికి సమాచారం ఇవ్వాలని ఎంపిడిఒ అపర్ణ సూచించారు.

## వాహనదారులకు ఇబ్బంది కలిగించే ఫుట్‌పాత్ వ్యాపారుల తొలగింపు

### ఎల్‌బినగర్ ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వర్లు

ప్రజాపక్షం/సరూర్ నగర్: విజయవాడ-హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారి ఎన్‌టిఆర్ నగర్ వ్యవసాయ మార్కెట్‌కు ఇరువైపుల ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న ఫుట్‌పాత్ వ్యాపారులను తొలగిస్తామని ఎల్‌బినగర్ ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం జాతీయ రహదారికి ఇరువైపుల ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉన్న ఆక్రమణల తొలగింపు ప్రక్రియ రెండోరోజు కొనసాగించినట్లు ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. పండ్ల వ్యాపారులు రోజు వారీ కూలీలను పెట్టి రోడ్డుకు ఇరువైపులా తోపుడు బండ్లు, ఆటోలలో పండ్లు, కూరగాయలు పెట్టి నిత్యం ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే, చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రైవ్‌లో ట్రాఫిక్ అదనపు సిఐ నాగరాజు, ఎస్ఐ. రవికుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీల్లో మొక్కలు ఎండిపోకుండా తగిన చర్యలు

### ఎంపిడిఒ నరేందర్‌రెడ్డి

ప్రజాపక్షం/యాచారం : గామ పంచాయతీల్లో మొక్కలు ఎండిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ నరేంధర్‌రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాలను బుధవారం ఎంపిడిఒ నరేంధర్‌రెడ్డి సందర్శించారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపధ్యంలో మండలంలోని అయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. త్వరలో పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తామన్నారు. అనంతరం తక్కళ్ళపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న నర్సరీని అయన పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి సహకారం

### ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : మహిళల ఆరికాభివృద్ధికి ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజాభవన్‌లో ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు సభకు ఎమ్మెల్యే హాజరై డ్వాక్రా గ్రూప్ మహిళలకు కోటి రూపాయాల చెక్కులతో పాటు సిఎం సహాయనిధి, కల్యాణ లక్ష్మి, షాధి ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్నివర్గాల అభివృద్ధి, సంక్షేమానికి కృషిచేస్తున్నానన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ నిధులను సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ అనంతరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి చందు, కమిషనర్ రవీంద్రసాగర్, వైస్‌చైర్మన్ బి.మంగ, పిఎసిఎస్ చైర్మన్ పాండు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సిఎం సహాయ నిధి నిరుపేదలకు వరం

యాచారం : ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరమని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నంలోని ప్రజాభవన్‌లో సిఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తెస్తే పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గుండ్లపల్లి మురళి, మూడెడ్ల వెంకట్‌రెడ్డి, నర్రె శ్రీశైలం, ముచ్చర్ల యాదగిరి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.






## విద్యారంగానికి అధిక నిధులు





### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రజాపక్షం/షాద్‌నగర్ : విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి కేశంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు, రతన్ ప్రింటర్స్ అధినేత పవన్‌కుమార్‌రెడ్డి రూ.51 వేలు ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం, మార్కెట్ కమిటి డైరెక్టర్ కరుణాకర్, నేతలు చెంది తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, అగ్గనూరీ బస్వం, రఘునాయక్, తిరుమలయ్య, శ్యాంసుందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

**నూతన భవన నిర్మాణానికి స్థల పరిశీలన...**ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భీష్వ కిష్టయ్య, మహ్మద్ ఇబ్రహీం, బస్వం, బాబర్‌ఖాన్, బాల్‌రాజ్ గౌడ్‌తోపాటు అధికారులు ఉన్నారు

### చౌలపల్లిలో తొలగిన విద్యుత్ సమస్య

**కేశంపేట:** కేశంపేట మండలం చౌలపల్లి గ్రామానికి 24 గంటల విద్యుత్ సరఫరా ఫీడర్ మంజూరై విద్యుత్ సమస్య తొలగిపోయింది. గ్రామానికి మంజూరైన విద్యుత్ ఫీడర్ మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే శంకర్ మాజీసర్పంచ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడ వీరేష్‌కు అందజేశారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి మాజీ సర్పంచ్ వీరేష్ తీసుకువెళ్లడంతో వెంటనే ఫీడర్‌ను మంజూరు చేయించారు. సమస్య తొలగిపోవడంతో ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏడాది వేడుకల్లో పాటలతో కళాయాత్ర

**ప్రజాపక్షం/మేడ్చల్ జిల్లా ప్రతినిధి :** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తైన సందర్భంగా జిల్లాలో కొనసాగునతున్న ప్రజా పాలనప్రజా విజయోత్సవాల్లో భాగంగా బుధవారం కళాయాత్ర జరిగింది. తెలంగాణా సాంస్కృతిక సారథి కళాకారుల బృందాలు జిల్లాలోని బాలానగర్ మండలం లోని జింకలవాడ, ఫతేనగర్, బేగంపేట్ జిహెచ్ఎంసి పరిసరాలు, ఘట్‌కేసర్ మండలంలోని నారపల్లి, చౌదరిగూడ, పోచారం ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలతో ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ ఉష, గ్రామ పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

# మహానగరి

## డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తా

### కార్పొరేటర్ గున్నాల సునీత

**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** డ్రైనేజి సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తానని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ అన్నారు. డివిజన్‌లోని రాధాకృష్ణ హౌజింగ్ కాలనీలో బుధవారం కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. కాలనీలో రహదార్లు వర్షాల కారణంగా పాడైపోయాయని,వెంటనే మరమ్మత్తు చేయాలని కాలనీ సొసైటీ అధ్యక్షుడు పోశెట్టి శంకర్రావు, సెక్రటరీ సుదర్శన్, జాయింట్ సెక్రటరీ సుజాత, ఎవి నరసింహారావు, రాజేంద్రప్రసాద్, కారం రాజులు కోరారు. అదే విధంగా కమ్యూనిటీ హాలులో సదుపాయాలు కలిగించాలన్నారు.



## బాల మల్లేష్ ఆశయాలు కొనసాగిస్తాం

### ఎఐటియుసి ఆధ్వర్యంలో అల్వాల్‌లో సంతాప సభ

**ప్రజాపక్షం/అల్వాల్ :** అల్వాల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ ఎఐటియుసి ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దివంగత నేత బాల మల్లేష్ సంతాపసభ ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.రవిచంద్రన్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ, కామ్రేడ్ బాల మల్లేష్ విద్యార్థి దశ నుండి యువజన పార్టీ నుండి అంచలంచెలుగా ఎదిగి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికై కార్మికుల ఉద్యమాలలో నిరంతరం పోరాటం నిర్వహిస్తూ పీడిత పేద ప్రజలకు అండగా ఉంటూ పేద ప్రజల గుండెల్లో నిలిచిన బాల మల్లేష్ లేడనే లోటు పార్టీకి తీరని లోటు అని కొనియాడారు. సంతాపసభలో అణగారిన వర్గాల హక్కుల పోరాట సమితి నాయకులు సిఎల్ యాదగిరి మాట్లాడుతూ, బాల మల్లేష్ విద్యార్థుల దశ నుండి రాష్ట్ర పార్టీ స్థాయికి ఎదగడం ఈ ప్రాంత ప్రజల గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి మేడ్చల్ జిల్లా సమితి నాయకుడు జి.మహేందర్, డిఎన్ శేఖర్, సయ్యద్ కౌసర్, జల్లి తిరుపతి, కె.శ్రీనివాస్, శ్రీనివాస్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నాణ్యతా ప్రమాణాలు ముఖ్యం : కార్పొరేటర్



**ప్రజాపక్షం/అల్వాల్ :** అల్వాల్ డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరీక్షిస్తున్న స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, డివిజన్‌లో జరుగుతున్న సిసి రోడ్డు పనులకు నాణ్యత ప్రమాణాలు పాటించాలని నాణ్యతలో రాజీపడే ప్రసక్తే లేదని అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఇ అభిషేక్, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, స్థానికులు నరేందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. తుర్కపల్లి గ్రామానికి అభివృద్ధి పనులను మంజూరు చేసిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము.

## నారాయణ కళాశాల యాజమాన్యంపై చర్యలు

### ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అన్వర్ ఫిర్యాదు

**ప్రజాపక్షం/ఘట్‌కేసర్ :** విద్యార్థి ఆత్మహత్యకు కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యంపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఎఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్ అన్నారు. బుధవారం నారాయణ కళాశాల చైర్మన్‌పై కేసు నమోదుచేసి వెంటనే అతనిని అరెస్టు చేయాలని పోచారం ఐటి కారిడార్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ పోచారం మున్సిపాలిటీ పరిధిలో అన్నోజిగూడ నారాయణ జూనియర్ కళాశాలలో రెండురోజుల క్రితం తనుష్ నాయక్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడడం జరిగిందని మార్కులకోసం కళాశాల యాజమాన్యం చేస్తున్న ఒత్తిడి వల్లే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడని అన్నారు. వెంటనే నారాయణ కళాశాల యాజమాన్యంపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కళాశాల చైర్మన్ నారాయణను అరెస్టు చేయాలని లేనిపక్షంలో విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఎఐఎస్ఎఫ్ అన్వర్ డిమాండ్ చేశారు. ఎఐఎస్ఎఫ్ ఘట్‌కేసర్ మండల అధ్యక్షుడు బి అజయ్, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** మల్కాజిగిరి డివిజన్‌లోని శ్రీకృష్ణానగర్ ప్రాంతంలో రూ.8.3 లక్షల వ్యయంతో చేపట్టి న అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ బుధవారం ప్రారంభించారు. ఇప్పటికే గత రెండేళ్లు గా స్థానికులు ఎదురు చూస్తున్నార ని, నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ విభాగ మేనేజర్ నవీన్, సూపర్‌వైజర్ నాగార్జునలతో పాటు లక్ష్మి నారాయణ, రాము యాదవ్ మధు, సంజీవ్, దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నా రు.



## శబరిమలైకి కాంగ్రెస్ నేత

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి అయ్యప్ప స్వామి మాలధారణ వేసుకుని మండల దీక్షను ముగించుకుని శబరి మలైకు తరలివెళ్లారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో కొలను శ్రీనివాస్ రెడ్డి గణపతి హోమం నిర్వహించారు. అనంతరం సన్నిదానం స్వాములతో కలిసి శబరి యాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హన్మంత రెడ్డి, ఎన్ఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు కొలను రాజశేఖర్ రెడ్డిలు విచ్చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలధారణ చేసి మండల పూజను ముగించుకుని శబరి మలైకు బయలుదేరిన ప్రతి ఒక్కరు క్షేమంగా నివాసాలకు చేరుకోవాలని వేడుకున్నారు.



## సిఎం కప్ -2024 క్రీడా రాష్ట్ర పోటీలు

### గ్రామ, మండల, జిల్లా స్థాయి పోటీ అభ్యర్థుల ఎంపిక : మేడ్చల్‌జిల్లా కలెక్టర్ గౌతం

**ప్రజాపక్షం/మేడ్చల్ జిల్లా ప్రతినిధి:** క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సిఎం కప్–2024 పేరిట పలు క్రీడా పోటీలను రాష్ట్ర స్థాయిలో నిర్వహించనుందని, దీనికోసం ముందుగా జిల్లా నుండి పోటీ అభ్యర్థులుగా ఎంపిక చేసేందుకు గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ గౌతం పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు www.cmcup2024. telangana. gov.in ద్వారా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ముందుగా ఈ నెల 7,8 తేదీల్లో గ్రామ స్థాయిలో, 10 నుండి 12 వరకు మండల/మున్సిపల్ స్థాయిలో కబడ్డి, ఖోఖో, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్, వాలీబాల్, యోగా పోటీలు నిర్వహించి విజేతలకు మెరిట్ సర్టిఫికేషన్లతో పాటు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు పార్టిఫికేషన్ అనుమతి పత్రాలు ఇస్తారు. వీరందరికి ఈ నెల 16 నుండి 21 వరకు అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, కుస్తీ, కబడ్డీ, ఖోఖో, బ్యాండ్మింటన్, హ్యాండ్‌బాల్, స్విమ్మింగ్, యోగా, చెస్, బేస్‌బాల్, నెట్‌బాల్, కిక్‌బాక్సింగ్, క్విల్లింగ్, పుషు, జూడో, బిలియార్డ్స్, స్నూకర్ విభాగాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు మెరిట్ సర్టిఫికెట్‌లు ఇవ్వటంతో పాటు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత పత్రాలిస్తారన్నారు. జిల్లా స్థాయి విజేతలకు రాష్ట్ర స్థాయిలో ఈ నెల 27 నుండి జనవరి 2వ తేదీ వరకు క్రీడా పోటీల్లో పాల్గొంటారని జిల్లా యువజన మరియు క్రీడల శాఖాధికారి గోపాలరావు తెలిపారు.



రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.లక్ష, రెండవ బహుమతిగా రూ.75వేలు, మూడవ బహుమతిగా రూ.50వేలు ఇస్తారని, వ్యక్తిగత క్రీండాంశంలో మొదటి బహుమతిగా రూ.20 వేలు, రెండవ బహుమతిగా రూ.15 వేలు, మూడవ బహుమతిగా రూ.10 వేలు ఇస్తారని కలెక్టర్ గౌతం తెలిపారు. క్రీడల్లో పాల్గొనేందుకు తమ వయస్సు ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, పదో తరగతి మెమో, ఫొటో తీసుకొని రావల్సి ఉంటుందన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత

### నిజాంపేట్ కార్పొరేషన్ కమిషనర్ షబ్బీర్ అలీ

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సాబీర్ అలీ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి ఒకటవ డివిజన్ ఎపిఆర్ ప్రణీత్ ప్రణవ్ ఆంటిలియా కాలనీలో వికలాంగులు, వృద్ధులు, మహిళల సౌకర్యార్థం నూతనంగా ఎలక్ట్రిక్ వాహనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేషన్ కమిషనర్ సాబీర్ అలీ, కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావులు విచ్చేసి వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కాలనీలో ఇలాంటి ఎలక్ట్రిక్ వాహనాలను వాడుకోవాలని, వికలాంగులకు, వృద్ధులకు ఎంతగానో సహకారం అందించినట్లని చెప్పారు. వీటివల్ల పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు మహేశ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, సభ్యులు సునీల్ రెడ్డి, విజ్ఞాన్ రెడ్డి, భార్గవిరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## గ్రామీణ నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యం

**ప్రజాపక్షం/ శామీర్ పేట:** గ్రామీణ నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే లక్ష్యమని టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్ అన్నారు. షామీర్ పేట మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో ఆరు పడకల ప్రభుత్వ ఆసుపత్రిని గ్రామ మాజీ సర్పంచ్, మేడ్చల్ కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు జీడిపల్లి కవిత వేణుగోపాల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్రజేశ్ యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరికి ఉచిత వైద్యం, విద్యను అందించడమే రేవంత్ రెడ్డి ప్రధాన ధ్యేయమని తెలిపారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్య, వైద్యం పడకేసిందని, మేడ్చల్ మల్కాజ్ గిరి ఎంపిగా గెలిచి పాఠశాలలు, కళాశాలలు, వైద్య శాలలు నిర్మించుకుని రెండు రంగాలను గుప్పిట్లో పెట్టుకుని దోచుకోవడమే తప్ప పేదలకు చేసిందేమీ లేదని మాజీమంత్రి మల్లారెడ్డిపై ధ్వజమెత్తారు. అనంతరం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తన సొంత గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయడానికి తీవ్రంగా కృషి చేశానన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహ యాదవ్, పిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఉద్దెమర్రి నరసింహారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు కమటం కృష్ణారెడ్డి, డిఎంహెచ్ఓ రఘునాథ స్వామి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మహాపడిపూజలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ దంపతులు

**ప్రజాపక్షం/తాండూరు:** తాండూరు పట్టణంలో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రభుత్వ చీఫ్‌విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి దంపతులు ఆధ్వర్వాన నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ వైభవంగా నిర్వహించారు. బుధవారం ఆలయంలో నిర్వహించిన పడిపూజలో ప్రభుత్వ చీప్ విఫ్ పట్నం దంపతులు మాజీ జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డి, కుమారుడు రినీష్‌రెడ్డిల ఆధ్వర్యాన నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పట్నం రినేష్‌రెడ్డి పడి ముట్టించిన అనంతరం అన్న ప్రసాదాలు భక్తులకు స్వయంగా వడ్డించారు. మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కరణం పురుషోత్తమరావు, మున్సిపల్ చైపర్సన్ స్వప్న పరిమళ్, సునీతా మహేందర్‌రెడ్డి కూతురు మనిషారెడ్డి, అల్లుడు హిమదీప్‌రెడ్డి, కౌన్సిలర్‌లు శోభరాణి, ప్రవీణ్‌గౌడ్, మనపురం రాము, బోయరవిరాజ్, డిసిసిబి వైస్ చైర్మన్ రవిందర్‌గౌడ్, మాజీ జడ్పీటిసి రాకేష్ మహారాజ్, సిద్రాల శ్రీనివాస్ పిఎసిఎస్ వైస్ చైర్మన్‌లు తదితరులు పెద్దఎత్తున్న పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### తాండూరు ఎంఎల్ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి

**ప్రజాపక్షం/తాండూరు:** ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తాండూరు ఎంఎల్ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. తాండూరు పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాంగణంలో నూతన అన్నదాన సత్రం భవన నిర్మాణానికి బుదవారం ఎంఎల్ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ దేవాలయంలో భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. అదే విధంగా నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులు దేవాలయ అభివృద్ధి కోసం దృష్టి సారించాలని సూచించారు. అనంతరం నూతన కమిటి సభ్యులు ఎంఎల్ఎ మనోహర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బంటారం లావణ్య, వీరశైవ సమాజం పెద్దలు పటేల్ శ్రీశైలం, వాలి శాంతుకుమార్, లింగదలి రవికుమార్, గంగా శ్రవాణ్, పరమేశ్వర్, నూతన కమిటి సభ్యులు జాక సంగమేశ్వర్, జోల్లు రోహిణి, శెట్టి సురేష్, గాండ్ల వీరణ్ణ, కల్లురు బస్వరాజ్, కోటం సిద్ధలింగ, ఎం. ప్రశాంత్‌కుమార్, వీరశైవ యువదం సభ్యులు తదితరులు పాల్గోన్నారు.




## పెద్దపల్లి యువవికాస సభకు గ్రూప్-4 ఎంపికైన అభ్యర్థులు

**ప్రజాపక్షం/మేడ్చల్ జిల్లా ప్రతినిధి :** టిజిపిఎస్‌సి గ్రూప్4లో ఉత్తీర్ణులై ఎంపికైన అభ్యర్థులు తమ విధులను బాధ్యతాయుతంగా అంకిత భావంతో నిర్వహిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మేడ్చల్ జిల్లా డిఆర్‌డిఓ సాంబశివరావు సూచించారు. జిల్లా నుండి ఎంపికైన 511 మంది అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా పెద్దపల్లిలో సిఎం రేవంత్ రెడ్డి యువవికాసం కార్యక్రమానికి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణం నుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో బయలుదేరారు. వీరిని జిల్లా యంత్రాంగం ఒక సమన్వయ అధికారితో పాటు ప్రతి ఒక్క బస్సులో పటిష్టమైన బందోబస్తు, ఒక లైజన్ అధికారిని ఏర్పాటుచేసి పంపించింది. వీరందరికి మార్గ మధ్యంలో కొత్తపల్లి వద్ద మధ్యాహ్నం, రాత్రి జిల్లా యంత్రాంగం ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేసిందని డిఆర్డీఓ తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడిగా రెడ్డి శ్రీనివాస్ ఏకగ్రీవం

**ప్రజాపక్షం / కొడంగల్ :** కొడంగల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రెడ్డి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. రెడ్డి శ్రీనివాస్ ఉద్యమ నేతగా, ఓయు జేఏసి నేతగా కొనసాగుతు విద్యార్థుల సమస్యలపై నిత్యం పోరాడుతు, ఇటు నియోజకవర్గ ప్రజల సమస్యలపై తన గోంతుకను వినిపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సన్నిహితంగా ఉంటు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు నేను ఉన్నానని దౌర్యం చేబుతు అండగా నిలిచిన వ్యక్తి రెడ్డిశ్రీనివాస్ అని వాఖ్యానించారు. నియోజకవర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉంటు రేవంత్‌రెడ్డి గెలుపుకు కృషి చేసి అభివృద్ధిలో బాగస్వామ్యం అవుతు ప్రతిపక్ష పార్టీలకు నిద్రలేకుండా విరోచిత పోరాటాలు చేయదంతో తనకు ఎవ్వరు సాటి లేరని తెలిపారు. ఈ క్రమంలోనే మరోమారు యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో రెడ్డిశ్రీనివాస్‌కు 1942 ఓట్లు పోలవ్వగ, బుడ్డ కృష్ణంరాజు 88 ఓట్లు, నవీన్‌కుమార్ 65 ఓట్లు, హస్నాబాద్ శివ 4 ఓట్లు నమోదు అయ్యాయి. దీంతో అధ్యక్షుడిగా రెడ్డి శ్రీనివాస్, ఉపాధ్యాక్షులుగా బుడ్డ కృష్ణంరాజు, నవీన్‌కుమార్, జనరల్ సెక్రటరిగా హస్నాబాద్ శివలను ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు పార్టీ నాయకులు తెలిపారు.



## మానవత్వం చాటుకున్న అమ్మనాన్న ఫౌండేషన్

**ప్రజాపక్షం / కొడంగల్ :** దిక్కుమొక్కు లేని ఓ అనాథ శవానికి అంత్యక్రియలు చేసి మానవాత్వాన్ని చాటుకుని ఔరా అనిపించుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే కొడంగల్ పట్టణంలో కాళ్లు లేకుండా స్ట్రేచర్‌పై రోడ్లపై తిరుగుతున్న ఓ ఆనాథ వృద్దుడిని మున్సిఫ్ కోర్టు ముందు గల శివ హోటల్ బ్రదర్స్ వెంకటేష్ చేరదీసి హోటల్‌లో షెల్టర్ కల్పించారు. వృద్ధుడికి అన్ని తానై కూడు, గూడు, గుడ్డ కల్పించి వృద్ధాప్య ఆసరా పింఛన్ కల్పించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేశారు. కాని ఫలితం లేక పోవడంతో ఏమి చేయలేకపోయారు. తన ఆరోగ్యం క్షిణించి పోగ ఎవ్వరికి చెప్పకుండా హోటల్ నుంచి బయటికి వచ్చిన వృద్దుడు తహశీల్దార్ కార్యాలయం ముందు రోడ్డుపై ఉండ గా రాత్రి సమయంలో మురుగుకాల్వలో పడిపోయాడు. ఉదయం అమ్మనాన్న ఫౌండేషన్ సభ్యులు ప్రవీణ్ విషయాన్ని గమనించి అతడిని చేరదీసి ఆసుప్రతికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. గత రెండు రోజులుగా వృద్ధుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ఆరా తీస్తున్న క్రమంలో మంగళవారం రాత్రి మృతి చెందాడు. బుధవారం ఉదయం పోలీసులకు సమాచారం అందించి స్థానికులు మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సహకారం తో వృద్ధుడికి అంత్యక్రియలు చేశారు. ఇన్నాళ్లు దిక్కు మొక్కు లేని వృద్ధుడికి సేవలు అందించిన వారందరిని అభినందించారు.



## తప్పులు లేకుండా డేటా ఎంట్రీ : కలెక్టర్ ప్రతీక్‌జైన్

**ప్రజాపక్షం / కొడంగల్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీని తప్పులు లేకుండా ఆన్‌లైన్ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో డేటా ఎంట్రీ కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కొడంగల్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే డేటాను ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా ఎంట్రీ చేయాలని ఏదైన సమస్య ఉంటే వెంటనే పై అధికారుల సూచనలు పాటించాలన్నారు. అనంతరం అతి త్వరలో అందుబాటులోకి రానున్న హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఒకటి రెండు రోజులలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం కానున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పనులను పరిశీలించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 27 వేల మంది విద్యార్థులకు పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటుచేసి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు తెలుస్తుంది. విద్యార్థులతో పాటు 5 రూపాయలకే భోజన సౌకర్యం కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ దగ్గర ఉండి ఏర్పాట్లు చేస్తున్నారు. వీరితో పాటు తహశీల్దార్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషినర్ బలరాంనాయక్, ఎంపిడిఓ ఉషశ్రీలతో పాటు సంబంధిత శాఖ అధికారులున్నారు.



**డేటా కేంద్రం పరిశీలన**

**తాండూరు:** బుధవారం తాండూరు నియోజవర్గం మున్సిపల్ కార్యాలయంలో చేపడుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో భాగంగా చేపడుతున్న డేటా ఎంట్రిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ డేటా ఎంట్రీని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్యుమారేటర్‌కు ఇచ్చిన పూర్తి సమాచారాన్ని డేటా ఎంట్రీ ఆపరేటర్‌లు తప్పులు జరుగకుండా పూర్తి స్థాలో డేటా ఎంట్రిని చేయాలని సూచించారు. ప్రభుత్వం చేపడుత్ను సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి అయిందని, డేటా ఎంట్రీ వేగవంతంగా జరుగుతుందన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో డేటా ఎంట్రీని చేపట్టినట్లు, మున్సిపాలిటిలలో డేటా ఎంట్రీని చేసెందుకు కంప్యూటర్లను అందించడం జరిందని తెలిపారు. కలెక్టర్ వెంట సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, మున్సిపల్ కమీషనర్ విక్రమ్‌సింహారెడ్డి,తాండూరు తహసిల్దార్ తదితరులు ఉన్నారు.



**ప్రజాపాలన విజయోత్సవాల్లో పాల్గొన్న తాండూరు ఎంఎల్ఎ, జిల్లా కలెక్టర్**

**పెద్దేముల్:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలలో తాండూరు ఎంఎల్ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గోన్నారు. బుధవారం పెద్దేముల్ మండల పరిధి గొట్లపల్లి, హన్మపూర్, గిర్మాపూర్, ఇందూర్, ఆత్కూర్, ఎర్రగడ్డతాండ, సిద్ధమడుగు తాండ, బండమీదిపల్లి, తట్టేపల్లి గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాలలో పాల్గోన్న ఎంఎల్ఎ పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అంతకు ముందు గొట్లపల్లి సమీపంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలను ఎంఎల్ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అకస్మీకంగా తనిఖి చేశారు. పాఠశాలలో అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతను గూర్చి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాడల్ స్కూల్‌లో కిషన్ షెడ్ అసంపూర్తిగా ఉన్న విషయాన్ని ఎంఎల్ఎ మనోహర్ రెడి, జిల్లా కలెక్టర్ దృష్టికి మధ్యహ్నా భోజన నిర్వహికులు తీసుకవచ్చారు.ఈ ఇందుకు స్పందించిన ఎంఎల్ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌లు మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న భవనం త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ళ బాల్‌రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి,ఎ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లొంక నర్సిములు, మండల పార్టీ అధ్యక్షులు గోపాల్, జిల్లా మహిళ అధ్యక్షురాలు శోభరాణి,పంచాయతిరాజ్ డిఈలు,తహసిల్దార్, ఎంపిడిఓ తిదతరులు పాల్గోన్నారు.



# క్రీడ

### అండర్ 19 ఆసియా కప్

# వైభవ్ ఊచకోత

## సెమీస్‌కు భారత్



యుఏఇ వేదికగా జరుగుతోన్న అండర్ 19 ఆసియా కప్ 2024లో యువ భారత్ అదిరే ప్రదర్శన చేసింది. తాజాగా జరిగిన మ్యాచ్‌లో యూఏఈపై విజయం సాధించి, వరుసగా రెండో గెలుపుతో సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. అయితే ఈ విజయంలో 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కీలకంగా వ్యవహరించాడు. అతడి అద్భుత ప్రదర్శనతో భారత్ 10 వికెట్ల తేడాతో యూఏఈపై గెలిచింది. అయితే ఈ టోర్నీలోని మొదటి రెండు మ్యాచుల్లో ఆశించిన మేర రాణించలేకపోయాడు సూర్యవంశీ. కానీ ఇప్పుడు మూడో మ్యాచ్‌లో మాత్రం తన బ్యాట్‌ను ఝుళిపించాడు. ఐపీఎల్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ టీమ్ తనను రూ.1.1 కోట్లు పెట్టి ఎందుకు కొనుగోలు చేసిందో చెప్పడానికి, తాజాగా తన బ్యాట్‌తోనే సమాధానం ఇచ్చాడు. ఈ పోరులో మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న యూఏఈ అంతగా ప్రదర్శన చేయలేకపోయింది. భారత బౌలర్ల దెబ్బకు యూఏఈ బ్యాటర్లు వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. 44 ఓవర్లలో 137 పరుగులకు యూఏఈ జట్టు ఆల్ ఔట్ అయింది. రయాన్ ఖాన్ 35 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. భారత బౌలర్లలో యుధాజిత్ గుహ మూడు వికెట్లు పడగొట్టాడు. చేతన్ శర్మ, హార్దిక్ రాజ్ తలో రెండు, కేపీ కార్తికేయ, ఆయుశ్ మాత్రే తలో ఒక్క వికెట్ తీశారు. అనంతరం స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత ఓపెనర్లు మంచి ప్రదర్శన చేశారు. 13 ఏళ్ల సూర్యవంశీ అద్భుతంగా రాణించాడు. సిక్స్‌లు, ఫోర్లతో అదరగొట్టాడు. 32 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్క్‌ను టచ్ చేశాడు. మొత్తంగా 46 బంతుల్లో 76 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇందులో 6 సిక్స్‌లు, 3 ఫోర్లు ఉన్నాయి. మరో ఓపెనర్ ఆయుశ్ కూడా అర్ధ శతకంతో రాణించాడు. దీంతో భారత్ 16.1 ఓవర్లలోనే వికెట్లేమీ కోల్పోకుండా లక్ష్యాన్ని ఛేదించింది. కాగా, ఈ టోర్నీలో ఆడిన తొలి రెండు మ్యాచుల్లో వైభవ్ పేలవ ప్రదర్శన చేశాడు. పాకిస్థాన్‌పై 9 బంతుల్లో 1 పరుగు, జపాన్‌పై 23 బంతుల్లో 23 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. ప్రస్తుతం గ్రూప్‌ఏ పాయింట్స్ పట్టికలో భారత్ అగ్రస్థానంలో ఉంది. సెమీఫైనల్2లో భారత్ శ్రీలంకతో తలపడే ఛాన్స్ ఉంది.

## 76 ఏళ్ల ఆల్‌టైమ్ రికార్డ్‌పై

# కన్నేసిన కోహ్లీ!



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరో రికార్డ్‌కు చేరువయ్యాడు. ఆస్ట్రేలియా గడ్డపై మరో శతకం సాధిస్తే వేరే దేశంలో అత్యధిక సెంచరీలు చేసిన దిగ్గజ బ్యాటర్ డాన్ బ్రాడ్‌మన్ రికార్డ్‌ను సమం చేస్తాడు. ఆసీస్‌కు చెందిన డాన్ బ్రాడ్‌మన్ ఇంగ్లండ గడ్డపై 11 శతకాలు నమోదు చేశాడు. ప్రస్తుతం విరాట్ కోహ్లీ ఆసీస్ గడ్డపై 10 శతకాలతో కొనసాగుతున్నాడు. తర్వాతి స్థానాల్లో జేబీ హాబ్స్ (9 సెంచరీలు ఆస్ట్రేలియాపై), సచిన్ (9 సెంచరీలు శ్రీలంక) ఉన్నారు. కోహ్లీ మరో రెండు సెంచరీలు నమోదు చేస్తే డాన్ బ్రాడ్‌మన్ రికార్డ్‌ను అధిగమిస్తాడు. ప్రస్తుతం జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో విరాట్ కోహ్లీ ఇప్పటికే ఓ శతకం బాది సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో కోహ్లీ సెంచరీ నమోదు చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 295 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. శుక్రవారం నుంచి అడిలైడ్ వేదికగా జరిగే పింక్ బాల్ టెస్ట్‌లో ఆతిథ్య ఆసీస్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో కోహ్లీ శతకం సాధిస్తే బ్రాడ్‌మన్ రికార్డ్ సమం చేస్తాడు. ఇక అడిలైడ్‌లో కోహ్లీకి మెరుగైన రికార్డ్ ఉంది. ఇక్కడ ఇప్పటి వరకు మూడు ఫార్మాట్లలో కలిపి 15 ఇన్నింగ్స్‌లు ఆడిన విరాట్ కోహ్లీ 957 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలతో పాటు 4 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టెస్ట్‌ల్లో ఇక్కడ ఇప్పటి వరకు 8 ఇన్నింగ్స్‌లు ఆడిన కోహ్లీ మూడు శతకాలు, హాఫ్ సెంచరీతో 509 పరుగులు చేశాడు. ఇక కోహ్లీ మరో సెంచరీ సాధిస్తే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అత్యధిక సెంచరీలు సాధించిన ప్లేయర్‌గా కోహ్లీ రికార్డు సాధిస్తాడు. ప్రస్తుతం ఈ రికార్డును సచిన్ టెండూల్కర్‌తో కలిసి కోహ్లీ సంయుక్తంగా పంచుకున్నాడు. 65 ఇన్నింగ్స్‌ల్లో సచిన్, 44 ఇన్నింగ్స్‌లో కోహ్లీ తొమ్మిది సెంచరీలు చేశారు. సచిన్, కోహ్లీ తర్వాతి స్థానాల్లో రికీ పాంటింగ్ (8 సెంచరీలు 51 ఇన్నింగ్స్‌లు), స్టీవ్ స్మిత్ (8 సెంచరీలు 37 ఇన్నింగ్స్‌లు), మైకెల్ క్లార్క్ (7 సెంచరీలు 40 ఇన్నింగ్స్‌లు) ఉన్నారు. కాగా, రెండో టెస్టులో కోహ్లీ మరో 23 పరుగులు సాధిస్తే.. డే/నైట్ టెస్టుల్లో 300 పరుగుల మార్క్‌ను అందుకున్న తొలి భారత ప్లేయర్‌గా కోహ్లీ ఘనత సాధిస్తాడు. 102 పరుగులు సాధిస్తే అడిలైడ్ వేదికలో టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన పర్యాటక జట్టు బ్యాటర్‌గా లారా రికార్డును కోహ్లీ అధిగమిస్తాడు. అడిలైడ్‌లో లారా 611 పరుగులు చేయగా కోహ్లీ 509 పరుగులు చేశాడు. డిసెంబర్ 6 నుంచి అడిలైడ్ వేదికగా రెండో టెస్టు ప్రారంభం కానుంది. పింక్ బాల్‌తో జరగనున్న ఈ డే/నైట్ టెస్టు భారత కాలమాన ప్రకారం ఉదయం 9.30 గంటలకు మొదలవుతుంది.

# రీల్

## డాకు మహారాజ్ షూటింగ్ కంప్లీట్

నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా ప్రగ్యా జైస్వాల్ హీరోయిన్ గా దర్శకుడు కొల్లి బాబీ తెరకెక్కించిన భారీ చిత్రం డాకు మహారాజ్ కోసం అందరికీ తెలిసిందే. మరి బాలయ్య కెరీర్ లో 109వ చిత్రంగా చేస్తున్న ఈ సినిమాపై నెక్స్ట్ లెవెల్ హైప్ నెలకొంది. మరి సినిమా ఇన్ని రోజులు నాన్ స్టాప్ గా షూటింగ్ చేసుకొని ఫైనల్ గా మొత్తం షూట్ ని పూర్తి చేసేసుకున్నట్టుగా తెలుస్తుంది.ఇక దీని తర్వాత మరో సాలిడ్ అప్డేట్ సినిమాపై వినిపిస్తుంది. దీనితో ఈ చిత్రం ప్రమోషన్స్ ని కూడా వెంటనే స్టార్ట్ చేసేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. దీనితో రిలీజ్ వరకు డాకు మహారాజ్ అప్డేట్స్ అండ్ ప్రమోషన్స్ కూడా ఫుల్ స్వింగ్ లో ఉంటాయని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అం దిస్తుండగా ఈ సినిమా ఫస్ట్ సింగిల్ కూడా త్వరలోనే రానుంది. ఇక ఈ చిత్రానికి సి తార ఎంటర్టైన్మెంట్స్ అలాగే ఫా ర్చ్యూన్ ఫోర్ సినిమాస్ వారు ని ర్మాణం వహిం చగా వచ్చే ఏడాది జనవరి 12న సి నిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది.





## మెగాస్టార్ తాండవం..

# వరుస సినిమాలు

మన టాలీవుడ్ లెజెండరీ హీరోస్ లో మెగాస్టార్ చిరంజీవి కూడా ఒకరు. మరి తన నుంచి తన రేంజ్ సినిమాలు పడాలి అని అభిమానులు ఎప్పుడు నుంచో కోరుకుంటున్నారు. తన రీఎంట్రీ తర్వాత నుంచి ఆ లోటు ఇప్పటికీ ఉంది. మధ్యలో వాల్తేరు వీరయ్య పడి తన స్టామినా చూపించి భారీ లాభాలు అందించింది కానీ అది కూడా మెగా ఫ్యాన్స్ కి ఇంకా సరిపోలేదు. పైగా తన లైనప్ పై కూడా ఒక క్లారిటీ లేని తరుణంలో మెగా ఫ్యాన్స్ అందరికీ బాస్ ఒక ఊహించని బ్లాస్ట్ ని అందించారు అని చెప్పాలి. మరి తన లైనప్ లో యంగ్ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, నాని నిర్మాతగా భారీ సినిమా అఫీషియల్ గా అనౌన్స్ చేసి ఓ రేంజ్ కిక్ ఇచ్చారు. ఇక దీనికే ఇలా అంటే నెక్స్ట్ సినిమాలు కూడా ఊహించని దర్శకులతో ఉన్నాయి. వాటిలో అయితే బ్లాక్ బస్టర్ హిట్స్ దర్శకుడు అనీల్ రావిపూడితో ఓ సాలిడ్ ఎంటర్టైనర్ ఉంటే ఇది కాకుండా సిసలైన ప్రాజెక్ట్ మెగాస్టార్ వీరాభిమాని పాన్ ఇండియా సెన్సేషన్ సందీప్ రెడ్డి వంగతో సినిమా ఖరారు అయ్యినట్టుగా తెలుస్తోంది. దీనితో మెగా ఫ్యాన్స్ కి మాత్రం చిరు లైనప్ ఇపుడు ఫుల్ మీల్స్ పెట్టినట్లు అయ్యిందని చెప్పాలి. ఇది ఇదే తమకి తమ బాస్ నుంచి కావాల్సింది అంటూ తన లైనప్ పట్ల ఇపుడు మెగా ఫ్యాన్స్ ఓ రేంజ్ లో ఎగ్జైట్ అవుతున్నారు.

## పుష్ప–2 బిగ్గెస్ట్ రికార్డ్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మిక మందన్నా హీరోయిన్ గా దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రం పుష్ప 2 ది రూల్ కోసం అందరికీ తెలిసిందే. మరి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పాన్ ఇండియా ఆడియెన్స్ ఈ సినిమా కోసమే ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆల్రెడీ జస్ట్ ప్రీ సేల్స్ తోనే 100 కోట్ల వసూళ్లు కొల్లగొట్టేసిన పుష్ప 2 బన్నీ ఖాతాలో బిగ్గెస్ట్ రికార్డు సెట్ చేసింది. ఇక ఇది కాకుండా మేకర్స్ పుష్ప 2 సహా అల్లు అర్జున్ పేరుతో రేర్ ఫీట్ ని సెట్ చేశారు. ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్(ట్విట్టర్) లో పలు చిత్రాలకి ఎమోజి రూపాన్ని అందిస్తుంటారని తెలిసిందే. ఇది చాలా తక్కువ సినిమాలకి మాత్రమే చేయడం జరుగుతుంది. మన తెలుగులో అయితే రీసెంట్ గా సలార్ కి చేశారు. కానీ ఇపుడు పుష్ప 2 ఈ రేర్ ఫీట్ ని అందుకొని సాలిడ్ ప్రమోషన్స్ నడుమ ఇపుడు థియేటర్స్ లోకి వస్తుంది. మరి ఫ్యాన్స్ ఎదురు చూ స్తున్న ఈ బిగ్గెస్ట్ ప్రా జెక్ట్ ఎలా ఉండబోతుందో చూడాల్సిందే.

## పాలకవర్గాలు యత్నం

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ స్థాయిలో చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. కార్మికుల పోరాటాలు అణచివేసేందుకు పాలక వర్గాలు ఎప్పుడు ప్రయత్నిస్తునే ఉంటాయన్నారు.యువత పోరాటాలవైపు రాకుండా వారి దృష్టిని మళ్లించేందుకు పాలకవర్గాలు ప్రయత్నిస్తున్నాయని ఆయన దుయ్యబట్టారు. "అంతర్జాతీయ కార్మికోద్యమ చరిత్ర నేటి పరిస్థితులు" అనే అంశంపై ఎఐటియుసి, సిఐటియు, ఎఐయుటియుసి సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం రాష్ట్ర స్థాయి సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.యూసుఫ్, సిఐటియు నేత చుక్క రామయ్యలు సభాధ్యక్షత వహించగా జార్జియోస్ మావ్రికోస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.పాలక వర్గాల కుట్రల పట్ల కార్మిక వర్గం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్మిక వర్గాలను బలోపేతం, సమస్యల పరిష్కారానికి, కార్మికుల హక్కుల సాధనకు ఐక్య పోరాటాలు ఎంతైన అవసరమని తెలిపారు. గతంలో పెత్తందారి వ్యవస్థలపై జరిగిన కార్మికుల వర్గాల పోరాటాల పట్ల యువత తెలుసుకోవాలని తద్వారా పెట్టుబడిదారి విధానాలు వాటి వల్ల జరిగే ప్రమాదాలు తెలుస్తాయని వివరించారు. ప్రపంచంలోని తాజా పరిస్థితులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పెట్టుబడిదారి విధానాలు ఆయన వివరించారు. డబ్ల్యుఎఫ్‌టియు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ స్వదేశ్ దేవ్‌రాయ్‌లు సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ..1945 నుండి డబ్ల్యుఎఫ్‌టియు పోరాటాలు చేస్తునే ఉంది. దీంతో పాటు ఆయా దేశాల కార్మిక సంఘాల తలపెట్టిన పోరాటాలకు సంఘీబావంలో సైతం పాల్గొన్నాది. తాజాగా భారతదేశంలో ఢిల్లీ, చెన్నై, హైదరాబాద్ నగరాల్లో సదస్సులు నిర్వహించాము. బెంగుళూరు, కోల్‌కతలలో సదస్సులు జరపాల్సి ఉందన్నారు. ఈ సదస్సులు కార్మికుల ఐక్యతకు దోహదపడుతుందన్నారు.సదస్సులో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యం.డి.యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్, ఎఐటియుసి సీనియర్ నాయకుడు వివిఎస్ బోస్, ఉపాధ్యక్షులు పి.ప్రేంపావని, ఎఐటియుసి జాతీయ నాయకురాలు బి.వి.విజయలక్ష్మి, బ్యాంక్ అధికారుల సంఘం జాతీయ నాయకుడు రాంబాబు, స్వాగతం పలుకుతూ సాదరంగా ఆహ్వానించారు. సదస్సుకు హాజరైన ముఖ్యఅతిథులు జార్జియోస్ మావ్రికోస్,స్వదేశ్ దేవ్‌రాయ్‌లను మర్యాదపూర్వకంగా శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చాలు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు పాలడగు భాస్కర్‌లతో పాటు ఎఐయుటియుసి నేతలు పాల్గొన్నారు.



## ప్రోబా–3 ప్రయోగం నేటికి వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

కొత్తగా నిర్దేశించిన 25 గంటల కౌంట్‌డౌన్ ఎంతో సజావుగా సక్రమంగా కొనసాగుతోందని ఇస్రో వర్గాలు చెప్పాయి. ఒకే అంతరిక్ష నౌకలో ఉండే రండు ఉపగ్రహాలు ఈ ప్రోబా–3 లో ఉన్నాయి. సూర్యుడిచుట్టూ ఎంతో ఖచ్చితత్వంతో నిర్దేశిత లక్ష్యం కోసం కాలానికి అనుగుణంగా ఈ రెండు ఉపగ్రహాలు కలిసి పనిచేస్తాయి. అదేవిధంగా ఈ నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు అంతరిక్ష నౌక ప్రోబాను మోసుకెళ్ళే వాహకనౌక పిఎస్‌ఎల్‌వి–సి 59 పొడవు 44.5 మీటర్లు. ఈ తరం వాహకనౌక 61వ సారి అంతరిక్షంలోకి దూసుకుపోయి ప్రోబాను నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు ప్రయోగవేదికపై సిద్ధంగా ఎదురుచూస్తున్నది. భారీ ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు సాధారణంగా ఉపయోగించే పిఎస్‌ఎల్‌వి–ఎక్స్‌ఎల్ రకం వాహకనౌన ప్రయోగం 26వ సారి.

ప్రయోగానికి కొద్ది నిమిషాల ముందుగా ఇస్రో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రోబా–3లో రెండు ఉపగ్రహాలు ఉంటాయి. వీటిల్లో 310 కేజీలు బరువుగల కరోనాగ్రాఫ్ ఉపగ్రహం ఒకటికాగా, 240 కేజీలు బరువుగల ఆక్యుల్టర్ ఉపగ్రహం మరొకటి. ఈ రెండింటినీ కలిపి ప్రోబా–3 గా పిలుస్తున్నారు. ఈ రెండు అంతరిక్ష నౌకలు కలిగే గాలిలో ఎగురుతాయి. రెండూ ఒకటిగానే సంచరిస్తాయి. సూర్యుడి వెలుపలి వాతావరణపొర కరోనాను అధ్యయనం చేసేందుకు ఈ రెండూ దోహదం చేస్తాయి. యూరోపియన్ అంతరిక్ష సంస్థ (ఇఎస్ఎ) సమాచారం ప్రకారం, సూర్యుడి వెలుపలి పొర కరోనా నిజమైన సూర్యుడికంటే చాలా వేడిగా ఉంటుంది. ఇది శాస్త్రీయ పరిశోధనల ప్రపంచంలో అత్యంత కీలకమైన అంశంగా చర్చనీయాంశంగా ఉంది. ఇస్రో సూర్యుణ్ణి అధ్యయనం చేసేందుకు మొదటిసారి ఆదిత్య–ఎల్ 1ను 2023 సెప్టెంబరులో ప్రయోగించింది. ఆ తర్వాత సూర్యుడిలోపలి భాగాలలోకి తొంగి చూసేందుకు, అధ్యయనం చేసేందుకు వీలుగా ఈ కొత్త ప్రోబా–3 ప్రయోగాన్ని ఎంచుకుంది. జనరల్ సపోర్ట్ టెక్నాలజీ ప్రోగ్రామ్ ద్వారా ప్రోబా–3 టెక్నాలజీ మిషన్‌ను ఇస్రో ఎంచుకుంది. ఇందులో ఉండే కరోనా, ఆక్యుల్టర్ రెండు ఉపగ్రహాలు వర్తులాకారంలో ఉండే సౌర అంచును ఆరు గంటలపాటు సన్నిహితంగా పరిశీలిస్తుంది. ఈ రెండు ఉపగ్రహాల్లో ఒక్కొక్కటీ భూమిచుట్టూ తిరిగి రావడానికి సుమారు 19 గంటలు సమయం తీసుకుంటాయి.

## జలమండలి కార్మికుల సమస్యలు పరిష్కరించండి

### ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు ఐఎన్‌టియుసి వినతి



ప్రజాపక్షం/హైదరాబాద్ : గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జలమండలి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐఎన్‌టియుసి నాయకులు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు. ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు జి. సంజీవ రెడ్డి నేతృత్వంలో హైదరాబాద్ వాటర్ వర్క్స్, సీవరేజ్ కంగారు యూనియన్ అధ్యక్షులు,ఐఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్ర శేఖర్, యూనియన్ ప్రధాన కార్యదర్శి సి. హెచ్. సురేష్ బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ బి. భూమ య్య, వర్కింగ్ ప్రెసిడెంట్, కె. రామ రాజు తదితరులు హైదరాబాద్ లో బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ను కలిసి వినతి పత్రం అందజేశారు. వేత నాల పెంపు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, హెల్త్ కార్డు లు, ఎటిఓల పదోన్నతులు ప్రధాన సమస్యలను ఈ సందర్భంగా జి. సంజీవ రెడ్డి, మొగుళ్ళ రాజి రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు.ఐఎన్‌టియుసి నిర్వహించిన అనేక పోరాటాల ఫలితంగా గతం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పెర్మనెంట్ చేసిందని గుర్తు చేశారు. త్వరలో జరగబోయే జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టియుసి అనుబంధ హైదరాబాద్ వాటర్ వర్క్స్ వరేజ్ కంగారు యూనియన్ పోటీ చేస్తుందని, ఐ.ఎన్.టి.యు.సి విజయ బావుటా ఎగరవేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జలమండలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. డిప్యూటీ సిఎం బట్టి వి క్రమార్క స్పందిస్తూ జలమండలి కార్మికుల సమస్యలను వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరలో సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఐఎన్‌టియుసి నాయకులు తెలిపారు.

## తల వంచక తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

అని, ఈ బాధ్యతను విస్మరించి పాలనా సాగిస్తున్నారని అన్నారు. కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, నాలుగు కోడులుగా విభజించి కార్మికుల సంక్షేమాన్ని యాజమాన్యాలకు, పారిశ్రామిక వేత్తలకు తాకట్టు పెడుతోందని విమర్శించారు. ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు కేంద్రంలోని మోడీ సర్కార్ ఊడిగం చేయడం మినహా ఈ దేశ ప్రజలకు, కార్మిక వర్గానికి చేసింది శూన్యమని అన్నారు. చట్టాల, హక్కుల అమలు కోసం కార్మికులు తిరగబడాలని, కార్మిక వర్గం తిరగబడితే పాలకులు మేడలు వంచక తప్పదన్నారు. కార్మికులు సమిష్టి ఉద్యమాలు పోరాటాలతో తమ హక్కులను కాపాడుకోవాలని, నూతన హక్కులు సాధించుకోవాలని, కార్మికులు చైతన్యవంతులు కావాలన్నారు. 28ఆగస్టు 2024న వేలుముద్ర ద్వారా లేబర్ కార్డు ఇంప్లేషన్ తొలగించాలని, పాత పద్ధతిలో నిర్మాణ కార్మికులకు కార్డులు ఇవాలని, తెలంగాణ స్టేట్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(ఏఐటియూసి)కు సంక్షేమ బోర్డులో ప్రాతినిధ్యం కల్పించాలని, ఒక శాతం ఉన్న సెసన 2శాతానికి పెంచాలని, 2019 వరకు ఆఫ్ లైన్‌లో ఉండటం వల్ల చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటన్నిటినీ క్లియర్ చేయాలని, కార్మికుల సహాయం కోసం పెట్టుకున్న క్లైమ్‌లు పరిష్కరించకుండా నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని, వీటన్నిటిని తరగతిని పరిష్కరించి సహాయం అందించాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబానికి 10లక్షల ఎక్సేషియా ప్రకటించాలని, 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు వృద్ధాప్యం పెన్షన్ 3000 ఇవ్వాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గాన్నారపు రమేష్, ప్రధాన కార్యదర్శి మరగొని ప్రవీణ్‌కుమార్, ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు, ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు, బికేఎంయూ జిల్లా అధ్యక్షులు విశంశెట్టి పూర్ణచందర్ రావు, యూనియన్ జిల్లా అధ్యక్షులు వేల్పుల మల్లికార్జున్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.




**కిన్నెరసానిని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి**

కిన్నెర పర్యాటక ప్రాంత అభివృద్ధికి వేగవంతం చేసి కిన్నెరసానిని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ మండల పరిధి కిన్నెరసానిలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రెసిడెన్షియల్ క్వార్టర్‌ను బుధవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దిన దినాభివృద్ధి చెందుతున్న కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ కిన్నెరసానికి పర్యాటక రంగంగా పేరుందన్నారు. పాల్వంచ ఏజెన్సీలో గిరిజనులతో పాటు ఇతర వర్గాల పేదలు పోడునే జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్నారని అన్నారు. పేదల జీవన ప్రమాణాలను దృష్టిలో పెట్టుకుని, అటవీ అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.

## మహా సిఎంగా ఫడ్నవీస్

(మొదటి పేజీ తరువాయి)

నాయకులు దేవేంద్ర ఫడ్నవీస్(బిజెపి), ఏక్‌నాథ్ షిండే (శివసేన), అజిత్ పవార్ (ఎన్‌సిపి) మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో రాజ్‌భవన్‌కు వెళ్ళారు. గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతి కోరుతూ మద్దతిస్తున్న ఎంఎల్‌ఏల జాబితాను అందజేశారు. అనంతరం ఫడ్నవీస్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తాము ముగ్గురం కలిసి ప్రభుత్వాన్ని నడిపిస్తామన్నారు. ముఖ్యమంత్రి అనేది సాంకేతిక ఏర్పాటు మాత్రమేనని, మేము ముగ్గురం కలిసి ఐక్యంగా పని చేస్తామని చెప్పారు. తానూ, ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు గురువారం ప్రమాణ స్వీకరాం చేస్తామని, తమతో పాటు ఎంత మంది మంత్రులు ప్రమాణం చేయాలనే అంశంపై నిర్ణయం జరగలేదని ఫడ్నవీస్ అన్నారు. కాగా, గురువారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తారా? అని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను మీడియా ప్రశ్నించగా, సాయంత్రం వరకు వేచి చూడండి అని అన్నారు. వెంటనే అజిత్ పవార్ జోక్యం చేసుకొని ఆయన చేస్తారో లేదో కానీ, తాను మాత్రం గురువారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేస్తానని నవ్వుతూ అన్నారు. వెంటనే ఏక్‌నాథ్ ప్రతిస్పందిస్తూ ఆయనకు సాయంత్రం, ఉదయం ప్రమాణ స్వీకారాలు చేయడం అలవాటేనని గతంలో తెల్లవారు జామున ఫడ్నవీస్‌తో కలిసి ఉపముఖ్యమంత్రిగా అజిత్‌పవార్ ప్రమాణం చేసిన ఘటనను గుర్తు చేసారు. దీంతో కొద్ది సేపు నవ్వులు చిందాయి. మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాలు నవంబర్ 23కు వెలవడగా, ముఖ్యమంత్రి పదవిపై ఏక్‌నాథ్ పట్టువీడకపోవడంతో పది రోజుల పాటు హైడ్రామా నడిచింది. చివరకు బిజెపి అధిష్టానం జోక్యంతో ఆయన తగ్గారు. కనీసం హోం మంత్రి పదవి ఇస్తే ఉప ముఖ్యమంత్రి పదవి చేపడతానని షరతు విధించడం, దానికి బిజె పి అంగీకరించిందని, అందుకే ఆయన డిప్యూటీ సిఎంగా ప్రమాణానికి అంగీకరించినట్లు ప్రచారం జరుగుతుంది.

**ప్రజల ఆశలు అందుకోవడం సవాలే : ఫడ్నవీస్**

ప్రజల ఆకాంక్షలను పరిపూర్తి చేయడమే నూతన ప్రభుత్వం ముందు ఉన్న నిజమైన సవాలు అని బిజెఎల్‌పి నేతగా ఎన్నికైన అనంతరం దేవేంద్ర ఫడ్నవీస్ వ్యాఖ్యానించారు. తమ బాధ్యత మరింత పెరిగిందని, తాము మరింత కష్టపడి పని చేయాలని, ప్రజల ఆకాంక్షలను పూర్తి చేయడమే తమ ముందు ఉన్న సవాలు అని అన్నారు. కూటమి భాగస్వాములతో కలిసి పని చేయడం ద్వారా దానిని సాధిస్తామని చెప్పారు. ముంబాయిలో బుధవారం ఉదయం జరిగిన కోర్ కమిటీ సమావేశంలో బిజెఎల్‌పి నేతగా దేవేంద్ర ఫడ్నవీస్ పేరు ఖరారైంది. అనంతరం విధాన్ భవన్‌లో బిజెపి ఎంఎల్‌ఏల సమావేశం జరిగింది. దీనికి బిజెపి కేంద్ర పరి శీలకులుగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ హాజరయ్యారు. సమావేశంలో బిజెఎల్‌పి నేతగా ఫడ్నవీస్ పేరును బిజెపి నేత చంద్రకాంత్ పాటిల ప్రతిపాదించగా, ఎంఎల్‌ఏలు ఏకగ్రీవంగా ఆమోదించారు. తనపై విశ్వాసం ఉంచిన ఎంఎల్‌ఏలకు, ప్రధాని నరేంద్ర మోదీకి ఫడ్నవీస్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశం అనంతరం బిజెఎల్‌పి నేతగా దేవేంద్ర ఫడ్నవీస్ ఎన్నికైనట్లు విజయ్ రూపానీ మీడియాకు వెల్లడించారు. 54 సంవత్సరాల దేవేంద్ర ఫడ్నవీస్ మూడవసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## కేసు కొట్టేయండి

### హరీష్ రావు

హైదరాబాద్: స్థానిక పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన కేసును కొట్టేయాలం టూ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే టి.హరీశ్‌రా వు బుధవారం హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ దురుద్దేశంతో, కక్షసాధింపుతో రియల్ ఎస్టేట్ వ్యాపారి జి.చక్రధర్‌గౌడ్ చేసిన ఫిర్యాదుపై పో లీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడా న్ని ఆయన సవాలు చేశారు. ప్రాథమి క విచారణ, పరిశీలన చేయకుండానే పోలీసులు కేసు నమోదు చేశారన్నా రు. రాధకిషన్‌రావు ద్వారా ఫోన్ ట్యాపింగ్ చేయించారనే ఫిర్యాదుకు అర్థం లేదన్నారు.తన కీర్తిప్రతిష్ఠలను దెబ్బతీసేందుకే ఫిర్యాదు చేశారని అన్నారు. చట్టప్రక్రియను అమలు చేయదం లేదన్నారు. ఫిర్యాదు చేసిన గౌడ్ తనపై ఎలక్షన్ పిటిషన్‌వేశారని, ఫోన్ ట్యా పింగ్ పిటిషన్ వేసి వెనక్కి తీసుకున్నారని, కేసుపై కేసు పెట్టి ఇబ్బంది పెట్టి అరెస్టు అయితే ప్రతిష్ఠ దెబ్బతినేలా చేయడమే లక్ష్యంగా ఫిర్యాదు చేశారన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com